గరికపాటి పద్యపాత్రలు

గరికపాటి ఏకపాత్రలు

రచన

గరికపాటి

నవరత్న బుక్ సెంటర్
ఏలూరు రోడ్ * విజయవాడ-2

ప్రథమ ముద్రణ : ఏప్రిల్ 79

వెల: 11-00

ముద్రణ :

గ్రామ స్వరాజ్య, విజయవాడ-2

చాకలి తిమ్మడు

[బుర్రమీసాలు - గిరజాల జుట్టుమీద తలగుడ్డ - మెడలో కంటె - చేతుల బనీను - ఎగదోసిన పంచకట్టు - భుజమ్మీద వేళ్లాడుతున్న చిన్న మూట - తిమ్మడు అలంకరణలు - వెక్కి వెక్కి ఏడుస్తూ... అయోధ్యానగరంలో రామచంద్రుని అంతఃపురద్వారం ముందాకా వచ్చాడు ... ముక్కు చీదేశాడు]

తిమ్మడు :- తల్లిలాటి సీతమ్మోరు - ప్రజల్ని కన్న బిడ్డలకన్నా ప్రేమగా చూసే మహా పతివ్రత... సీతమ్మోరు - ఎల్లిపోయారు ... అన్యాయం పుత్త అన్యాయం - నువ్వో దయ్యా నన్నాపడానికి? [ముక్కుచీదేస్తూ కొంచం లోపలకు వెళ్ళాడు] పావం...నిండు చూలాలు - ఇయ్యాల్లో రేపో

పండంటి బిడ్డనికనే కన్నతల్లి సీతమ్మను... కారడవు కంపి... సంపిచటం ... పాపం గదటయ్యా? మహాపాపం! అహె! వుండవయ్యా సెబుతాను చాకలి తిప్పణ్ణి... ఎరుగరా యెట్రి? గొప్పోరి మురికిని కడిగేవాణ్ణి! గురుతు పట్టలా? అహె. యాడకంటా వేంది నోకరూ? రామయ్య తండ్రి కాడికే- ఎందు కంటా...నా? ఒరిసీతల్లి సిగతరగా! తెలుసుకుంటే... కడుపు తరుక్కుపోతావుంది గదాంట - అన్నానయ్యా! అన్నానం. అంటే ఆమె యిన అమ్మగోరిని అడివికిపంపెయ్యటమే నాంట రాజనీతి? మంచీ సెబ్బర సూడకుండా ... పాపం పున్నెం యిశారించకుండా నంపెయ్యడమే నాంట. రాజాలు చేసేపని? అందుకే ... పోతున్నా ... రామయ్య తండ్రి కాడికి. అడిగేత్తానో- కొరిగేత్తానో...ఇంటావుగా...[కొంత దూరం వెళ్ళి, భవనమంతా పరికించి చూశాడు]

తల్లిముండ మొయ్యా! నోకరూ? రాజభవనాలు ఆకాశం మటుకు పెరిగాయిగాని. బుద్ధులు ఎదగలేదయ్యా! అసలీ గోడల్లో కూకున్న ప్రతి యిటిక బిళ్ళకూ. సీతమ్మోరి బతుకు తెలుసునయ్యా! ఆతల్లి కన్నీటికతలు ఎరిగిన యిటికలు... కన్నీళ్ళు కున్నయ్ నోకరూ! ఊకోండర్రా! పూకోండి - అద్దదేవాలో వచ్చినచావు, పూకోమంటే-పూకోరు: గోడలూ యేడిసి- గోవరాలు యేడిసి - పశువులూ యేడిసి - వచ్చి

జాతులూ యేడిసి- నన్నూ యేడిపిత్తున్నారుగందా! వొళ్ళాటం లేదు. కడుపు సెరువైపోతంది. వూరుకోండరా! ఏడుస్తూ ముక్కు చీదేశాడు. గుడ్డతో తుడుచుకున్నాడు] అరరరే... మీరూ యేడుత్తున్నారా? సెట్టుసీమలూ - వూలూ పుట్రా మాతల్లి కోసం బెంగెట్టుకుంటే మా రాజుకి మటుకు సీమకుట్టినంత బాధ లేకపోయెనే- ఇద్దూరంగాపోతే- యింత దారుణానికి వూనుకున్న ఆ పెద్ద మడిసికి జాలిమటుకుంటదా యేటి? [ముందుకు వెళ్ళాడు]

అయ్య బాబోయ్! రామయ్యతండ్రి కూకున్నాడు. తల పట్టుకుని... వొళ్ళో సేతులూ ముడేసుకుని కూకున్నాడు- దండాలు బాబయ్యా! [చేతులు జోడించాడు. యెదుటపడి నాపేరు తిమ్మడు బాబయ్యా! నేనేం ఎర్రిరావుణిగాను. ఏలుకోటానికి అన్న తిమ్మణ్ని బాబయ్యా! తప్పయిపోయింది. (దంపలేసుకున్నాడు) ఓ మాట అడిగిపోదామని వచ్చాను. అసలా మహాతల్లి చేసిన తప్పేంటో...యిని పోదామని వచ్చాను బాబయ్యా! తమరు శాంతమూరుతులు- అవతార పురుషులు - తండ్రిమాట పాటించటానికి, పద్దాలుగేళ్ళు అరణ్ని వాసంలో ఉండారుగందా! తొందరపడ్డారండి బాబూ! ఆమాట అనమాకండి. కడుపు మండిపోతుంది- ఎందుకంటా

ఏంది రామయ్యతండ్రీ? తాళిగట్టారుగందా! తలంబ్రాలు పోశారుగందా! అత్తోరింటో తిని కూకోవలసిన సీతమ్మోరు మాతో బాటు. పద్దాలుగేళ్ళు అడవుల్లో గడపాల్సిన కర్మేంది బాబూ? అనువంటి మంచిమడిసిని అనుమానించటానికి మన సెట్టాఒప్పింది బాబూ? అవమానం మొయ్యలేకనేగంద. అగ్గిలో దూకిం ది. మొగుణ్ణు కుదుటపళ్ళేదా బాబూ? నిప్పువంటి సీతమ్మోరి మీన నీలాపనిందలు మోపితే కట్టాలు తప్పవు. బాబయ్యా!

ఏం జేత్తారు? పేణం తీత్తారు. అంతేగా మావని? ఆడేగా తవరికి తెలిసినదని? అసలే పిచ్చి జనమంతా రావుడు దేవుడంటున్నారుగాని. బాబూ అనువంటి మంచిబుద్ధులు తవరికి మచ్చుకైనా లేవేంది బాబూ? సల్లకొచ్చి ముంత దాచేయటవ్వారం... ఈ తిమ్మడికి గిట్టదు. రామయ్యతండ్రి! మంచిగానీ... సెడుగానీ... మొఖాన పగలగొట్టటమే నాకు తెలుసు- యీధవనాయాళ్ళంతా రామరాజ్యం అంటన్నారు గానీ కాదు బాబూ యిది. రావణరాజ్యం కానే గాదు. [ఎవరో కొట్టినట్లు, బాధగా చెంపచేత్తో బట్టుకుని "అబ్బా!" అని కేకబెట్టాడు.

కొట్టారా బాబయ్యా! నిజం మాట్లాడినందుకు నిట్టూరం

నా సెంపమీద అంటుకుంటదని నాకు ముందే తెలుసు. రామయ్యతండ్రీ! కొట్టండి. ఇదిగో రెండో సెంప సూత్తారేం? ఏదో గొప్పోరనీ... బీదాబిక్కి జనాన్ని తండ్రిలా సూత్తారనీ... ఇంతకాలం మీ తప్పులన్నీ యీ గుప్పెట్లో కప్పెట్టి వుంచానుగా బాబూ! యెందుకు సెయ్యలేదంట? ఒకటా? రెండా? మూడా? లెక్కెయ్యటానికి! అవును రాజయ్య తండ్రీ! జాతి తక్కువే - అందుకని... మన రాజ్జంలో ఎప్పుడూ నిజం మాట్టాడగూడదాంట? అసలు నిజం మాట్టాడకపోతే మడిసి బతుకెందుకు బాబయ్యా! తగలెయ్యటానికా పోతే! [చంకన వున్న మూట కింద పెట్టాడు. మరోసారి తలగుడ్డ సరిగా చుట్టి. మీసాలు సవరించుకున్నాడు] ఇయ్యాల ప్రత్తేకంగా మీ యెవ్వారం తేల్చటానికే పనిగట్టుకుని వచ్చాను బాబయ్యా!

మనలో మనమాట సీతమ్మోరు చేసిన తప్పేంటి బాబూ? రావణాసురుడెత్తుకెళ్ళాడనీ రాసి రంపానపెడితే... అగ్గిలోదూకి ప్రెతిత్తనం రుజువు చేసుకుందే మహాతల్లి- మల్లా అనుమానం యెందుకొచ్చింది బాబూ అవింగోరివాన" అకరరే... ఆడదంటే ఎంత అలుసై పోయింది? ఎంతపలచనై పోయ్యాంది? మొగుడై పోయ్యారు గనక తవరు బెట్టిన అరళ్ళనీ సద్దదిగానీ... ఇంకో తల్లయితే మాన్నాప్పగూడా

కాపరం సెయ్యదుబాబూ యినువంటే మొగాళ్ళతో అమ్మ తవరిన్ని కట్టుకున్నాక జానకమ్మ ఏం సుఖపడ్డది సెప్పండి? తప్పులు సెయ్యటం సాజమే రావయ్య తండ్రి! దాన్ని దిద్దుకుని. తోణుకూ బెణుకూ లేకుండా కాపరం సెట్టుకెత్తానే మడిసి బాబూ! ఆ మడిసిలోనే మహాత్తుంటది, బాబూ! ఆ మడిసే ఎదుగుతాడు బాబూ! ఆకాశంలో ఎలుగుతాడు.

భరతయ్యగోరికి...పట్టం గడతన్నారని తెలిసి - కన్నీళ్ళెట్టుకోలేదా తవరు? పద్దాలుగేళ్ళు రాజ్జం తమ్ముయ్య సేతిలో వుంటే...మల్లా మీ సేతికి తొత్తవో రాదోనని... బెంగటెట్టుకోలేదా? కన్నోరిమీన అలిగి - అరిణ్యం ఎల్లాదుగానీ.. కన్నయ్యమాట కాపాట్టానికెల్లారంట? మాటలురాటం లేదుగాబాబూ! సవతల్లి కొడుకు...రాజై పోతన్నాడని - యీసుతో ... అసూయతో మరిసిపోటానికి ... మత్తుపానీయాలు తాగితాగి ... మంచితనం మరిచి పోయ్యారుగా బాబూ! నీను లేపోతే...ముద్దెత్తారా? ఆవులూ - అడవి పందులూ - జింకలూ - లేడిపిల్లలూ - బతికాయా బాబూ మీ బాణాల తాకిడికి? వద్దన్నా...కద్దన్నా యినిపించుకోకుండ...పాపం...సీతమ్మోరికి తినిపించలేదా కాలినముక్కలు? మాట్టాడరేంబాబూ? ఇయ్యన్నీ అబద్ధాలేనా?

కట్టుకున్న నేరానికి...నారసీర లే కట్టుకుని...నానా అగచాట్లుపడింది - చిత్రకూటపర్వతం కాడికి ... పాదుకలకోసం భరతయ్యొత్తే...ఏమన్నారు ? పాదుకలకోసం ... ఇక్కడిదాకా వచ్చావా తమ్ముడూ! అక్కడే అడిగితే...పాదుకలతోబాటు - పాణసఖి...సీతను గూడ యిచ్చి వుందునే. అన్లేదా రామయ్యతండ్రి! [మళ్ళీ చావచేత్తో పట్టుకొన్నాడు అశ్రుపూరిత నయనాలతో]

రామయ్యతండ్రి! తమరు నన్ను సెంపమీదనే కొట్టగలిగారు...కాని...ఆయేల...సీతమ్మ... మీగుండెలమీన కొట్టిందిగా బాబూ ఒక్కమాటతో? అదీగుర్తులేదా మీకు? తమరు మగయేశంలోవున్న ఆడమనిసి" అని...ఆతల్లి కోపగించుకోలేదా!" చివ్వాడు మాటలు వినేసెద్ద అలవాటు తమరికి సిన్నప్పట్నుంచీ వుండనే వుంది...సెట్టుసాటున దాగి...వాలిని సంపారు. ఇశ్వామిత్తురుడు యాగ్గం కాపాట్టాకి ఎంతమందినో హత్తెచేశారు - ఇంకెంత మందినో మట్టుబెట్టారుగా...మాట్టాడితే..."దుష్టశిచ్చణ- శిష్టరచ్చణ" అంటారు- ఆ రెంటికోసం పెణాలుతియ్యాలా రామయ్యతండ్రి! మాత్తులేదాంట? [నెత్తిమీద అరచేత్తో బాదుకున్నాడు] నా తెలివి మండిపోను...తమరికాడ మాత్ గసక వుంటే...

సీతమ్మ జాడకోసం...హనుమంతుణ్ని ఎందుకు పంపుతారు ? ఆవేఁగోరు ఎల్లినదాకె తెలవకపాయే - తెచ్చుకునేదాకి లేకపాయే...తవఁరి మాత్తు యింకేంది బాబా ?

ఆదికాదుబాబూ ! నావుద్దేశం అదికాదు...అవమా నించటానికే అయితే...పేణాలెందుకు తీత్తాను రావఁయ్య బాబూ ! కావాలంటే తీసుకోండి — కాని...బాబూ ! మా తల్లి సీతమ్మను మల్లా యింటికి తీసుకురండయ్యా! జానకమ్మ కంటినీరుకు... ఈగడ్డ తగిత్తే కరిగి ... వొయ్యాకైపొద్ది బాబూ ! రొండుగా చీలిపోద్ది - ఆయమ్మ కడుపుమంట తగిలితే...పట్టణమంతా అంటుకుంటది రామఁయ్యతండ్రి!

"ఏవఁన్నారు ? ఆతల్లి తప్పుచేసిందా ? యీజాతికి దేవమ్మా నిప్పుగందా బాబూ ! నిండు చూలాలు మీదన నీలాపనిందలు మోపటం...నిజంగా పాపం బాబూ ! అదే మన రాజ్యానికి శాపం...అన్నాను బాబూ! అన్నాను- అంత మాత్రాన ఇటోంటి నెట్టెయ్యటమేనా? నాయాన్యాయాలు సూడక్కర్లేదా ? మంచో - సెడ్డో యినక్కర్లేదా ? అడవి గండాని...అలుసుగా వదుంది గండావి ... నేరంమోపు

తారా? నన్ను సీల్చేయ్యండి- కాల్చేయ్యండి. లేపోతే... వూళ్ళోనించి దూరంగా తరిమెయ్యండి. కాని...కాని...అయ్య మ్మను సంపకండి బాబూ! సంపిత్తే పుణ్యమనరకం తప్పదు రావయ్యతండ్రి! తప్పనే తప్పదు-

సెబుతాను రావయ్య బాబూ! ఎందుకన్నానో యివరంగా సెబుతాను. ఆయేల...వూరంతా పండగ మా ఆడదానికీ నాకూ మటుకు తగాదా. తవరికీ తెలుసుగా బాబూ!! మాలచ్చిమి- దాన్ని ఎంత ప్రేమగో కట్టుకున్నానో ఎరికేగా బాబూ నగరానికి? ఒకరిమీాన ఒకరికి మనసు కుదిరింది. మోజు పెరిగింది. సరేనంటే సరే అనుకున్నాం. కాని...దానయ్య అదే బాబూ. మాలచ్చిమి.. అయ్యా. మూడేలు ముల్లెకూపందే... పిల్లనియ్యనని పట్టుబడితే తల తాకట్టుబెట్టి తాళిగట్టి ఆలినే చేసుకున్నాను. రావయ్య తండ్రి! మాలచ్చిమి ఏమనేదో తెలుసా బాబూ "ఓరీ తిమ్మయ్య మావా! నువ్వేడకీ ఎల్లమాకరా! ఎత్తే సెం కూడా వదిలి వుండబుద్దెయ్యదు- యిద్దరట్టను ముద్దెత్త బుద్ది కాదు. ఎల్లమాకరా!! అని యేడిసేది బాబయ్యా మాలచ్చిమి! అనువంటి మాలచ్చిమికి మొగుడు మారింది. పక్కింటి పోలిగాడితో సరాసకాలకు దిగింది. ఆయేలరేత్తిరి. మాల

పరోమడిసి దొరకలేదా బాబూ! సేనాపతులూ- రాజ భటులూ కసాయోళ్ళు మన నగరంలో కరువయ్యారాని?

నిప్పులేందే పొగ రాదంటారు. నీరు పల్లమెరుగు-నిజం దేవుడెరుగు, అంటారు. తవంతు దేవుళ్ళు- రావయ్యతండ్రీ! నిజం తెలవదనమాకండి- లచ్చువయ్యనే సంకటానికి కంప టంలో మీా అనుమానం ఏంది బాబూ! మాట్టాడలేరు. తలపైకెత్తలేరు- గుండె నిబ్బరం చేసుకోలేరు- సెగా సెగం సివికి, సితిలామండే గుండెమంటను ఆరువుకోలేరు. నా అను మానమే మీా అంగీకారం- అంతేనా రావయ్యతండ్రీ! అంతేగా! అంతేనా బాబూ అంతే__

నిప్పు ముట్టుకుంటే సెయ్యి కాలుద్ది- తప్పు సుట్టుకుంటే యివరం తేలుద్ది- ఇప్పుడదే జరిగింది. జరిగింది గనక అదే అయితే... మరి మాతల్లి సీతమ్మగూడ... మాలచ్చిమిలాగే (చెంపలు వేసుకున్నాడు) తప్పు రావయ్యతండ్రీ! బేటి కన గూడదు అంటే నలుగురూ యింటారు- యింటే... నడి బజార్లో నొవ్వుకుంటారు. నొవ్వితే దేవుడవ్వాల్సిన రాముడు... రాయిలాగే అయిపోతాడు- అయినా... తొందరపడ్డారు. ఆ[illegible]సం లచ్చుకయ్య బయలుదేరినప్పుడే అనుకున్నాను

బాబూ! ఏదో కిటుకుందని- లోగుట్టు పెరుమాళ్ళకే ఎరక రావఁయ్య తండ్రి—

అసలు మీనాన్నగోరు... ముగ్గురుతో సరిపెట్టుకుంటే ముచ్చటగానే వుండేది - కాని మూడొందల యాబయిమందిని కట్టుకున్నాడు - అట్టుడికినట్టు వుడికిపోయ్యింది అయోధ్య నగరం - ఇకతవఁరు? ఎంతవుంది తేరు? సీతమ్మగారు ... గడపదాటలేదు గనక... సరిపోయింది ... అదే నగరంలో పొక్కితే - అదే వాడవాడలా రొక్కితే ... పరువేంగాను? రాచరికవు మరేదలేంగాను? సెప్పండి బాబూ! సెప్పండి -

అదేరామయ్య తండ్రి! అదే మనరాజ్యంలో తిరిగి ముడిసి గుండెలో రగిలేమంట - అదే కడుపు మంట - పసువు బట్టలై నా మాయమైపోయే - పెళ్ళిముచ్చటన్నా తీరకపాయే- లచ్చువఁయ్య సీటుకున్న పయనమయ్యాడే రాటానికి - ఓ మాట పెళ్ళాన్ని అడిగాడంట! సెప్పదా బాబూ! ఎంత యిదిలే పోలే...యెంటబడి వత్తాను? అంతదూరం రొండు కులే రావఁయ్యతండ్రీ? తవఁరు సీతమ్మోరిని సంపి రమ్మని పంపారుగందా? మరిసంపలేదేం!

అయ్యో నా సావిరంగా! అదీ తెలవదా రామయ్య గోరూ! మరి ఏంతెలుసు బాబూ తవఁరికి? కన్నతండ్రి

మాట... తవరన్నా కాపాడుతున్నారుగానీ... మరి ... అన్న సెప్పినమాట...యిన్నాడా లచ్చువయ్యా? వదిన్నిడిసిపెట్టి వచ్చేశాడు – పిచ్చిమారాజులు గాపుట్టినట్టున్నారు – అసలు ఎవుడే మాటసెబితే... ఆమాటినటం – అట్టసెప్పినట్టు సెయ్యటం వీరికి అలవాటు బాబూ!

ఇంకోమాట అడిగి యెల్తాను రావయ్యతండ్రి! ఆయాల తవరు గుర్రాన్ని వదిలితే ... దాన్ని కట్టేసింది ఎవురని? బుడతలు – ఆతల్లి కొడుకులు – లచ్చువయ్య యిద్దానికల్లి – ఇద్దరికీ తగలకండా బాణాలేత్తంటే... బుడతలు లచ్చువయ్య సేవన్నారు బాబూ? గుడ్డోడన్నారు – పిల్లకన్నులోడు అన్నారు – వయిసుముసిరి – మసకొచ్చిందని ఎగతాళి చేశారు – ఇంతింతబుడతలు పడగొడితే – గమ్మున నేలకొరిగాడుగాని... ఆళ్ళ వంటిమీద ... యీగవాలకండా చూశాడుగా బాబూ లచ్చువయ్యా! ఇదంతా ఏవంటారు? కన్నప్రేమ కాదంటారా? కడుపులో నుంచి పొంగుతున్న మమకారం కాదంటారా? ఇదంతా యిది కాదంటారా?

ఇదంతా...యిదే కాదంటారా?

అవును బాబయ్యా! ఏది ఏమైనా చేటికంటానికి... ఈ తిమ్మడెవుడు? జాతితక్కువోడు – నీతిమాలినోడు – నిజం

మాట్లాడే యధవ - అంతేగా రామయ్యతండ్రి! గొప్పోరి బతుకులు యెంత అడ్డదిడ్డంగా వున్నా - దేవుళ్ళయిపోతారు బాబూ సిటికెలో - కాని... మేవుఁ? అన్నింటికీ కరువుపడే వోళ్ళం... మంచితనంతో బతుకుల్ని యీడుసుకపొయ్యే వోళ్ళం - లోకం దృష్టిలో రాళ్ళలాగనే మిగిలిపోతాం బాబూ! దేవుళ్ళపేరుమీన సెలామణి అయ్యే మీలాంటి వోరికాళ్ళకింద నలిగిపోతానే వుంటాం - కాని... రావఁయ్య తండ్రీ! ఇప్పుడు గాపోయినా - ఎప్పుడైనా... ఈనిజం బేటి పడితే - దేవుళ్ళూ - రాళ్ళూ ఒక్కటేకే అని ... ముందు తరాలవారు గుర్తుబడితే - మన పేరులు సెరిగిపోతయ్ బాబూ! మన కతలు మారిపోతయ్ - మనగురుతులు మాసి పోతయ్ - [క్రిందకు వంగి మూట ముల్లీ చంకన తగిలించు కున్నాడు-]

నేనంటం లేదు రావఁయ్యతండ్రి! లోకం అంటుంది - సీతమ్మోరు బేటికెల్లగానే - మనింటో ఎలుగు ఆరిపోయింది. మొగుడూ పెళ్ళాల మద్దెన... యెన్నోరతగాదాలు వత్తాయ్ బాబూ! వాటిని గుప్పెట్లో బెట్టుకుని... గుండెల్లో దాసుకో పోతే... ఎలితైపోతాం. కుడితిలో బడ్డ ఎలకలా కొట్టుకులాడ తాం - అంతే బాబూ! కట్టాల్లోనూ- సుఖాల్లోనూ తోడూ

నీడగా వుంటానని...బాస చేసి...బాసికం కట్టిన...మొగుడు ఆడదాన్ని నీశకంగా సూత్తే...ఆడు తరతరాలకూ మడిసి కానే కాడని...ఈ లోకం అంటాది రామయ్యతండ్రీ! అప్పుడు ... నెత్తీ నోరూ బాదుకున్నా...పోయిన పెళ్ళాంగానీ- పోగొట్టుకున్న పరువుగానీ... తిరిగి రానేరావు బాబూ! వత్తా!

[అంటూ రెండుచేతులు కలిపి...నమస్కరించి ... చరచరా బయటికి వెళ్ళి పోయాడు.]

—: సమాప్తం :—

విచిత్ర యముడు

[ప్రాంతం ఏదైనా కావచ్చు- సూటూ- బూటూ- హేటూ- నల్లని కళ్ళద్దాలు- చేతిలో హేండ్ స్టిక్- విచిత్ర యముడు ఆభరణాలు- అప్పుడప్పుడూ హేటుతీసి వుంగరాల జుట్టు పైకి ఎగురవేసే అలవాటుమాత్రం వుంది. అతని ముఖంలో ఆనందచ్ఛాయలు కన్పిస్తున్నాయ్- ప్రకృతి సౌందర్యాలు చూస్తుంటే...ఆపారవశ్యంలో ఒక్కచోట ఆగిపోయాడు]

[3]

రులు బట్టి- పరుగులు దీయుచున్నారు. [ఇంకా కొంతదూరం నడిచాడు- తీగె కాలికి తగిలినట్లు ఆగిపోయాడు]

ఆహా! నదీనదముల సమూహము! సమైక్యతలేని గ్రామసీమల నేకముచేయు ప్రవాహము- అగాధములు పొంగినవా? సముద్రములు పుప్పొంగినవా? ఏమో...జల చరములు- అంతా జలమయము! ప్రళయము (ఒక్క నిముషం పరీక్షించాడు) అయ్యారే! ఇక్కడ ప్రకృతి ప్రకోపించినది. పల్లెలనూ- ప్రజలనూ. పశుగణములనూ... నీటముంచినది! సందియము లేదు. ఈఘోరవిపత్తుకు హేతువేమైయుండునో... ఈ గుట్టలనెక్కి తరంగములపై- మృదంగముల ధ్వనుల కారణమవలోకించదగాక... (అంటూ- ఎత్తుగావున్న ప్రదేశము మీద కాలుమోపి- కంగారుపడి... "అయ్యారే" అని పెద్దగా అరిచి పక్కకు తొలిగాడు] అయ్యారే- ఇది శవములగుట్టయని... ఎరుంగకయ... కాలుబెట్టి కంగారుపడిపోయితిని... నా అసమర్థతను- అజ్ఞతను తిలకించిన పాటివారలు నవ్వకుందురా?

ఆఁ...నవ్విన నవ్వనిమ్ము... పరిహసించిన పరిహసించనిమ్ము- ప్రాణములన్న పరమాత్మునికైననూ స్వంతభయములేకుండునా? రవ్వంత గగుర్పాటు కలుగకుండునా?

ఆహా! బిడ్డలకు దూరమైన తల్లులు- తల్లుల గానని పిల్లలు అక్కలను పోగొట్టుకున్న తమ్ముళ్ళు- చెల్లెళ్ళు-సతులకు దూరమైన పతులు- పసుపుకుంకాలు కరువైన సతులు పసుపు బట్టలే మాయని నూతనదంపతులు. ముద్దు ముచ్చటతీరని కొత్త పెళ్ళికొడుకులు- అక్కరతే తీరని నవయవ్వన ప్రాయులూ- ఎందరో ఇంకెందరో. మరెందరో- మరణించినారు అయ్యారే ఈ జలప్రళయ విలయతాండవంలో పల్లెలకు పల్లెలే విధ్వంసమైనవి- శోకతప్తమూ- శోచనీయిము-

దహన సంస్కారముకైననూ నోచుకొనని యా మృతకళేబరమ్ముల... భూమాతసైతము గర్భమున దాచుకొన సాహసించలేదు... ఎంతటి లజ్జాకారము! ఎంతటి అప్రతిష్టాకరము! [అక్కడనుండి పెద్దపెద్ద అంగలు వేసుకుంటూ మరో చోటికి చేరాడు. కళ్ళకు చేయి అడ్డం బెట్టుకుని ... నిశితంగా చూశాడు.] ఓయా! నీవు ఎవ్వడవు? ఏకతంబున ఒంటరివై చెట్టుకొమ్మల వ్రేలాడు చుంటివి! మారుపలుకని... యాతని మౌన వ్రతాకథనము చూడ... మరణించినవాడిలా గోచరించుచున్నాడు! ఓయా! మాటాడవేమి? ఆహా! ఈ మందభాగ్యుండేదరినుండి... యా దరికి కొట్టుకవచ్చినాడో గదా!

[మరికొంత దూరం నడిచాడు] ఏమిటా ఆశ్చర్యము! నట్టనడి సముద్రాన...కొట్టుకువచ్చిన ఒక్కటే...సదనము - ఆసదనము పైభాగాన...వడిని త్రిపాద...రక్త సిక్తమైన ఒక్కడే మనిషి...ఈ శవాలగుట్టలకు పట్టముగట్టుకొన కొలువుదీరెనా ఏమి? అయిననూ...పోయి పలుకరించెదగాక ... [తటపటాయిస్తూ - భయకంపితుడై నడిచాడు.]

ఓయా! నీవు సజీవించి యుంటివా? లేక జీవములకై వేచి యుంటివా? అయ్యారే...ఈతడు కదలాడుచునే యున్నాడు...కథనమెంత శోకతప్తమైయుండునో! ఓయా పలుకవేమి? ఏమనుచుంటివి? భార్యాబిడ్డలను కాపాడుకొనే యత్నము విఫలమై...వారు పోగా...మిగిలియున్న జీవచ్ఛవానివా నీవు? సహాయము చేయువారలుగా నీ - సానుభూతి చూపు వారలుగానీ...ఎవ్వరూ రానేలేదా? అహో... ఎంతటి విడ్డూరము! ఎంతటి విచిత్రము! నన్నే ఎరుంగవా? ఓరీ పాంథుడా! యమపురమ్మునకు ఏకైక రాజుండను - యముండను నామధేయుండను. తెలిసినదా? ఏమిటా వెకిలి నవ్వులు? ఏమిటా పరిహాసలాస్యములు? ఓరీ దురహంకారీ!

సువర్ణమణిమయ మకుటములు శీకుండినంత మాత్రమున - వజ్రవైడూర్యాది భూషణములు ధరించనంత మాత్రమున - దక్షిణ హస్తంబున గదాదండము లోపించినంత మాత్రమున మహిష వాహనుండను కానంత మాత్రమున - నిరాడంబరుండనై - నిరాధారుండనైన యీ యముండు - యముండు గాకుండునా? అగ్గి నిప్పయిననూ - నిప్పు అగ్గయిననూ... భగ్గుమనక పోదురా ధూర్తుడా! [నవ్వుకుంటూ ... మరో నాలుగడుగులు వేశాడు]

ఓహో! మారువేషధారినై ... భూలోకమున కేతెంచిన కారణ మెరిగించమనుచుంటివా? అట్లయిన సావధాన చిత్తుండవై - ఆలకింపుము - సిరులతో - గిరులతో - అమృత ఝరులతో భూలోకము స్వర్గతుల్యమై శోభాయమానమై విలసిల్లుచున్నదని యమదూతలు చెప్పగా విన్నవాడనై - కన్నుల పండుగ చేసుకొన... మహిష వాహనుండనై - గదాదండ ధారుండనై - సర్వాలంకార భూషితుండనై - యమలోకము విడిచి - భూలోకము పయనమైతిని, కొంతదూరము చేరిన పిదప... విశ్రమించవలెనన్న యూరట కలిగి - మహిషమును

మర్రిపూడలకు కట్టివేసి - మణిమయ మకుట భూషణాదులను మూటగట్టి...తలక్రింద దిండుగా బెట్టుకుని ప్రయాణ బడలిక చేత కనులు మూసితిని ... అంతియే ... మెలకువ వచ్చిన తోడనే - లేచి చూసితినిగదా! మహిషము మాయమైనది - వస్త్ర శస్త్రములదృశ్యములైనవి. ముష్కరులెవరో తస్కరింపకుండిన యెడల...ఏమైయుండును? వాయువు నోటకరచుకుని...ఆకాశమున కేగునా యేమి? ముల్లోకంబులు సైతము- మదీయ ప్రజ్ఞా ప్రాభవాలకూ...యమపాశబంధాలకూ...బానిసలై - బందీలై...పాదచరణములే శరణ్యములని ... పడియుందురుగదా! అంతటి ఘనుండైన యీ యముండు...నేడు ...వస్త్రహీనుడై - అస్త్రహీనుడై - దీనుడై - దిక్కులు లెక్కపెట్టు సమయమ్మున ... ఎవ్వడో మహానీయుడు ... కాదు కాదు...మానవుండు...మదీయ అవమాన భారంబు గ్రహించి - అభిమానము చూపినాడు - మానము కాపాడినాడు- ఇప్పటికైననూ తేటతెల్లమయినదా... మదీయ ప్రజ్ఞా ప్రాభవ మెట్టిదో! [అంటూ మీసము మెలిపెట్టబోయి - చేతికందక...నాలుక కొరుక్కున్నాడు - జుట్టు ఎగురవేస.]

ఏమనుచుంటివి ? దివిసీమయా యిది ? దివ్యలోకమునూ మించు సౌందర్యము లిట మన్నయిపోయినవా ? గ్రామాలకు గ్రామాలు తుడిచి పెట్టుకపోయినవా ? నిజము ! నిజము !

ఉప్పెన ఉవ్వెత్తున లేచి ... ఉగ్రభావంతో కరాళ నృత్యము చేసినది - ప్రకృతి మాత పసిడి పంటలనూ కడుపు పంటలనూ - మిత్తవు మ్రింగినది ! సముద్రగర్భము చీలి... తునాతునకలై - అగ్నిగోళములు ప్రకంపించి పగిలినవి - రగిలినవి. ఆహా ! కనీ వినీ యెరుంగని ఉప్పెన - మిత్తన జలప్రళయము - ఇచ్చట తాండవించినవి. గాండ్రించినవి - గర్భములో దాచుకున్నవి గ్రామసీమలను - అంతియే ... అయిననూ ... ఉత్తముండగు...యీయముండకు తెలీకుండ ... అనుమతి బడయకుండ ... అసువులు మ్రింగు హక్కు ఎవడిచ్చాడీ వుప్పెనకూ, మిత్తవకు, పొంగిన వుప్పెనకూ... పొగరెక్కిన మిత్తవకూ... ఆయువు మూడిన గాని..యిట్టి అవాంతరము కలిగించి యుండవు — గిలిగిల లాడిననూ విలవిల లాడిననూ ...ఎంతటి మహారాజు ప్రాణములైననూ యిట్టే తీసికొను హక్కు భుక్తములున్న యీ యముండు ... ప్రకోపించిన వీటి ప్రాణములు తీయకుండ జీవించియుండుటే ..

దుర్లభము ! దుస్సహము ! [మరోచోటికి భారంగా నడిచాడు]

ఓయీ! వీరంలెవ్వరు? శవగణముల విభజనచేయువీర లెవ్వరు ? ఓహో ! ఖననముచేయ ప్రభుత్వము పంపగా వచ్చిన భటులా వీరు? అయ్యారే...ఎంతటి సాహసవంతులు ! ఎంతటి నవీన సంకల్పములు. ఆ మృతకళేబరముల వేరుచేయు చుంటిరేల ? అహో ! ఏమీ వైపరీత్యము ! ఏమీ వింత విడ్డూరము భారతదేశచరిత్ర- సంస్కృతి- యింత దిగ జారినదా ? ఇంతటి దౌర్భాగ్యము పేరుకపోయినదా. యీ బంగరుగడ్డలో ? అగ్రవర్ణములనీ... అంత్య వర్ణములనీ— ఎవరు తెల్చినారు? గొప్పవారికి గోరీలు- పేదవారికి సమాధులు కట్టుకున్న పైవారు బటిలీకేయుదురా? అయ్యారే... దుర్దినములు సంభవించకుండిన ... యిట్టి విపరీతబుద్ధులు పుట్టనే పుట్టవు- ఎంతటి నిరంకుశత్వం! ఎంతటి నియంతృత్వం! ఎంతటి నీచమైన ఆధిపత్యం!

మట్టిలో జనియించిన వీరంతా... మట్టిలో కలిసి పోవుటేగద... యుగధర్మము! అంటరానితనము అదృశ్యము కావలెననిగదా... మీబోసినవ్వుల తాత... పంచ పైకెగగట్టి స్వాతంత్ర్యము తెచ్చినది ? వెలి- అంటరానితనము సంఘ బహిష్కారము- క్షమించరానినేరములని గదా ప్రభుత్వం

ఉత్తర్వులు? ఏమనుచుంటిరి? (ప్రకటనానవాడు- హాస్యం ధ్వనించేలా] అవియన్నియూ వృత్త ప్రగల్భములేనా? వృత్త పరిచ్ఛిన్న ప్రవచనములేనా? ఆహా! కాలమెంత వక్రించినది!

కులమూ- కులమూ- కులమూ అని కఠిన శిలాశాసనములు సృష్టించిన ప్రభువు లెంత దుర్నీతిపరులో ఇప్పటికైననూ బోధపడిందా? ఓరీ అమానుషులారా! ముందు తరాలవారికైనా యింత న్యాయం పంచిపెట్టే బాధ్యత మీకు లేదా? భావితరాల పౌరులకైనా గుక్కెడు చైతన్యం గుప్పెడు సానుభూతి- గొంతులోపోసి- మానవతాజ్యోతులు వెలిగించే దక్షత మీకు లేదా? కులమతాల కుటిలనీతిని - కూకటి వ్రేళ్ళతో పెకలించగలిగే శక్తి-సామర్థ్యం భరతఖండంలో ఒక్కడికి లేదా? శక్తి శౌర్యాలు- ఆవేశావేశాలు అదృశ్యములా? మానవజాతి సమస్తమూ నిర్వీర్యమైపోయిందా?

ఆహా! మీరలెవ్వరు? మంత్రిపుంగవులా? అట్లయిన కన్నీటి లోతు లెరుగని మీకు... ఈ కడలిలోతు లేమి తెలియును? మేఘముల ముసుగులు తొలగించుకుని తొంగిచూడనే మీకు ఇక్కడ ప్రాణములు విడిచిన మానవతా గుండెల లోతు లేమి తెలియును? చెప్పితినిగదా! యముండను నామధే

యుండను. యమపురమ్మునకు...ఏక్సైక రాజుండనని- అవును శవఖననము గావించుటకునూ- కులముల ప్రస్తావన తెచ్చిన కూపస్త మండూకములంటే నాకు కడుపుమంట- ఈగుండెల మంటలు మిమ్ములను అంటకముందే- జ్ఞాననేత్రములు విప్పండి అంటరానితనమునకు సమాధులు కట్టండి.

అయ్యారే! ఏమిటీ ఈ అసందర్భ ప్రలాపములు? మానవ మేధస్సునే గాఢ తమస్సులో ముంచివేసిన ఈ కుటిల నీతిని తరిమివేసెదను. కొంచము ఆలోచించుకొనుడు- అట్లయిన అరుంధతిని పెళ్ళాడిన వశిష్టుడు ఏ కులము వారు! అతనికి జన్మించిన శక్తిమహర్షి- ఆశక్తిమహర్షి కొమరుడు పరాశరుడు... ఆ పరాశరునికి బుట్టిన వ్యాసుడు... ఏకులము వారు? ఏజాతి వారు? భారతాన్ని- భారత సంస్కృతినీ సాహిత్యాన్ని సముజ్వలంగా వ్రాసిన... ఆ వేదవ్యాసునికి జన్మించిన పాండురాజు- ధృతరాష్ట్రుడు... ఏ కులమునకు చెందినవారు? అంతయేల? ద్యూతక్రీడాలాలసుడై- తమ్ములనూ... ఇల్లాలినూ పందెములో వడ్డి- ఓడిపోయి- పదునాలుగు వత్సరములు వనవాసము- ఒక్కయేడు అజ్ఞాతము గడిపి- యుద్ధోన్ముఖులై పదునెనిమిది అక్షౌహిణుల సైన్యమును సర్వనాశనముగావించిన, పాండునందనుడు... [వికటంగా- వికృతంగా నవ్వాడు] కాదు కాదు. మానందనుండగు ధర్మరాజు...ఏ కులమువాడు?" పోరాడు- పురోగమించు. గెలిస్తే భూలోక

రాజ్యం చస్తే స్వర్గం— అని యుద్ధరంగంలో సింహనాదం చేసి ఆవిర్భవించిన వీరగీత భగవద్గీత— అట్టి మహాతత్వం ప్రమాణాల మతంగాగల భరతసమాజం. కులమతాల పూబిలో కూరుకు పోవడం ... సిగ్గుచేటు— లజ్జాకరము! అవమానము— అపహా స్యము— అప్రస్తుతము—

ఎందుల కా? భళారే! నవతకు చెదలు పట్టలేదా? నైజము నైచ్యము కాలేదా? జాతీయత ఛిన్నాభిన్నం కాలేదా? వర్ణవ్యవస్థ ముదిరి కఠిన కులాలుగా చీలలేదా? అవును... నాలోకము యమలోకము— అక్కడ సమతవుంది: మమతవుంది— నవతవుంది! మానవతవుంది— అందులో యింకనూ. నిత్యనూతనమై— సత్యవిధానమై... వెలుగొందు చున్నది' వెలలేనికీర్తి ప్రతిష్ఠలకతీతమై యున్నది.

నాలోకమున కులములు లేవు - కుటిల నీతులు లేవు. మతములు లేవు - మాధ్యములు లేవు - కుబేరులు లేరు - కుచేలురు లేరు— గరీబులుగానీ ... గనీబులుగానీ ... ఏక పంక్తిలో నిలవవలసినదే — తత్వాల చిట్టాముందు తలలు వంచవలసిందే నవ్వండి ... ఇంకా పెద్దగా నవ్వండి దిక్కులు పిక్కటిల్లేలా నవ్వుకోండి - ఉప్పెన వచ్చిన కతం బున పూరడింతమని... చూసితినిగానీ . లేకున్న నాకేమక్కర వచ్చె... యిక్కడకు వచ్చితిని? కుడిపానాసముపాద పక్క—

పారి చేయిమోపి — యమపాశములు విసిరినచో — వలలో చిక్కిన మత్స్యముల చందమ్మున — మీరలు బంధీలు కాకుందురా? నాలోకము రాకుందురా? అహో! ఉపేక్షించిన కొలదీ...మరీ ఉన్మత్తులై ...పేలుచున్నారే పరిహాసవచనమ్ములతో మదీయ ప్రాణములను గాయములు చేయుచున్నారే! వికటాట్టహాసములతో డెందమ్మును కుందుచున్నారే అయ్యారే...ఎంతటి అవాంఛనీయము! ఎంతటి అకృత్యము!

ఇంతటి ఘోరవిపత్తునకు కించిత్తు భయము నొందక... దర్పములు పలుకు మీనాలుకలను సర్పములచేత కరిపించకుండిన ఉత్తముండగు యముండు వ్యర్థుడే...అసమర్థుడే — [చరచరా కొంతదూరం నడిచాడు.] అహో! కుడిచి కూర్చుండగాలేక భూలోక సందర్శనాభిలాషినై ... ఏల రావలె? వచ్చితిని పో...ఒక్క నిమిషంబు విశ్రాంతి కుత్క్రమించి — మహిమంబునూ — మదీయ వస్త్రశస్త్రములను — ఏల విడనాడవలె? విడనాడితిని పో...ఘనుండైన యముండు...దీనుండై నిరాడంబరుండై — నిరాధారుండై — భూలోకమునకు ఏల చేరవలె? చేరితినిపో — ఉప్పెనవాతబడిన దివిసీమకేల నరుగవలె? అరిగితినిపో...ఇచ్చట ఘోరపరాజయము నొందుట — కుందుట...సిగ్గుచేటు — సిగ్గుచేటు — సిగ్గుచేటు

చిత్రము వేయివ్రక్కలై — ముక్కలై పౌరుషహీనుండైన యీ యముండు జీవించి యుంటే దుర్లభము!

ఓయీ ! మానవులారా ! మదీయ ప్రజ్ఞాప్రాభవాలకే... అప్రతిష్ఠకలిగించిన మీ అహంకారములు నేటితో అంతము కావలె ? ఎందులకో ఎరుంగరా ? అయ్యారే ! ఎంతటి వయోవంచకులు ! ఎంతటి నిర్భీతిపరులు ! చదువులేదు - సంస్కృతి లేదు...సమత లేదు...సాహిత్యపస లేదు- కనీసము సానుభూతి చూపుటకైననూ...సరిజాలని చిన్నిహృదయములు మీవి- ఇంకనూ మీరు...అధికారపు పీటలమీద కూర్చుంటే అగద్దెల నుండి...విమానపు గద్ధలనుండి క్రిందికి దిగకపోతే.,. దించడానికీ...గద్దించడానికీ ప్రజలు సిద్ధమవుచున్నారు... సంసిద్ధులవుతున్నారు - మీ దౌష్ట్యములు విరిచి - మీ దురంతాలను...దిగంతాలకు తరిమివేసే తరుణమాసన్నమైనది ! పదవుల చదరంగములో ప్రజలను పావులనుగాచేసి ... యింతకాలం ఆడుకున్న మీకు నేటితో ఆయువు తీరినది...

నేనిప్పుడే యమపురంబున కరిగి ఒక్కతాటిపై నడువ నిచ్చగింపని మిమ్ములను పట్టి బంధించుటకు యమదూతలను పంపెదను - అప్పుడు...అసువులు అరచేత బట్టుకుని ... నా పాదముల చెంత ప్రణమిల్లెదరు - పాపపుణ్యములు... కుల గోత్రములు లెక్కలు కక్కించు సమయమ్మున...ఏడ్చినా - ఏమార్చినా ... నవ్వినా...పచ్చకాగితములు రువ్వినా ... కాపాడగల మహానీయుడు ఒక్కడూ లేక ... కానరాక ... విలవిలా ఏడ్చెదరు - కాగుతున్న నూనెలో వేపుతున్నప్పుడు

తలుక్కుమన్నదిగదా! పరిమళ ప్రసూనంబులు ప్రణమిల్లవలెనను పరవశంతో - ముచ్చటలాడుకొనుచున్నవి. నేనెంతటి అదృష్టవంతుడను. ఎదుటి అదృష్టవంతుడను! [అనుకుంటూ ముందుకు నడిచాడు. పెదవులపై చిరునవ్వులు ఒలకపోశాడు.]

కలలు పండవలసిన— అకన్నుల్లో కన్నీళ్ళా? వెన్నెల నిండవలసిన యీ అశోకవనంబు- కలతలతో కాలిపోవడమా? [వికవికానవ్వాడుగాని... ఆ నవ్వులో గాంభీరత లేదు- అపహాస్యధ్వనులు తప్ప] ఇంద్రజాలకుడు- మంత్రగాడు- మాయలమారి- మోసగాడు- వేషగాడు- కపటి- కసాయివాడు- దుష్టుడు- ధూర్తుడు- దుర్నీతిపరుడు- [మళ్ళీ గలగలా నవ్వేశాడు] భళా! భళా జానకీ! ఎంతటి నీచమైన బిరుదములు ప్రసాదించు చుంటివి! ఎంతటి ఘనసత్కారము గావించుచుంటివి! దుర్దినములు గాకున్న నీకిట్టి దుర్బుద్ధి పుట్టునా? చాలించు నీ వ్యర్థప్రలాపములు- చాలించు మిక నిరంతర- నిరర్థక విలాపములు—

నవరత్నఖచిత సింహాసనాధీశుండైన యీ రావణుండు- సువర్ణమణిమయ మకుట తట- ఘట- గణీఘృణ మానధనుండైన యీ రావణుండు - అధిక బలసంపన్నులు- అత్యంత ప్రియమైన భ్రాతృసమానులు— మైరావణ- కుంభకర్ణాది ఉద్దండులకు— పెద్దవాడైన యీ రావణుండు- ఇంద్రా

దులను సైతము క్రిందూమీదూ చేసి- మునిపుంగవులను ముప్పతిప్పలుబెట్టి- గరళకంఠుని పాదపీఠంబైన కైలాసపర్వతమునే భుజస్కంధములపై మోపి- మోసి- ఆత్మలింగమునే హస్తగతముచేసుకున్న - యీ దశకంఠుడైన రావణుండు నేటికి నీనోటి దూషణములు భూషణములుగా ధరించవలసి వచ్చినందులకు- ఖిన్నుడై - దుఃఖసంపన్నుడై - గుండెతడియారి... విలపించుచున్నాడు జానకీ! విలవిల్లాడు చున్నాడు- (ఆర్భాటంగా నవ్వడానికి ప్రయత్నించాడు. కాని...ఏదో జీర గొంతును మూసివేసింది- రెండడుగులు వెనక్కి వేశాడు]

సీతా! నీపల్కులు అప్రస్తుతములు. నీచేతలు అసందర్భములు- నీ ఆలోచనలు అవాంఛనీయములు- నిన్ను కాకవలెనన్న తలంపు నాకు కలిగిన...నిన్ను కాపాడువాడెవ్వడు? నీతో క్రీడించగల వాంఛ నాలో జనించిన- నిన్ను కాచువాడెవ్వడు? ముట్టవలెననీ...ముచ్చట తీర్చుకోవలెననీ-ఇచ్ఛయే నాకువచ్చిన- నిన్ను లంకాపురంబున అంతఃపురంబులో పట్టు జలతారులు పొదిగిన పసిడి మంచములమీద పరుండబెట్టక ఇచ్చట తరుచ్ఛాయల నీడలు నీకు నివాసము చేయుచునా? సుమదళాల సహవాసము చేయింతునా? [మళ్ళీ మీసమ్మీద చేయివేసి...ముందుకు నాలుగడుగులు వేశాడు- మెళ్ళో పులి గోరు...కళ్ళకద్దుకున్నాడు- ఏదో గుర్తొచ్చింది- గబాలున... వెనక్కి తిరిగాడు]

అంతయేల జానకీ! నాడు... నీ స్వయంవరం ప్రకటించిననాడు- అందరి మహారాజుల ముందర ధనుర్భంగముగావించి- ముత్యాల తలంబ్రాలు కుమ్మరించి- ఆలినిచేసుకుని... లంకాపుర వైభవాలకు నిన్నూ మహారాణిని చేసియుందును కదా! ఆ కారణమున నేనక్కడికి రానేలేదు- ధనుర్భంగము గావించలేని అసమర్థుండనే అనుకొమ్ము- నిన్ను భూగర్దతో సహా పెకలించి- అరచేత బెట్టుకుని- ఆకాశమార్గమున

అవలీలగా యెచ్చుటకు చేరిన అదృష్టవంతుడనుగానా? అధిక బలసంపన్నుడనుగానా? [వికటంగా నవ్వి... మరోసారి మీసం మెలితిప్పాడు - గర్వం వుట్టిపడేలా] ఇంకనూ... మదీయబలదర్పములూ - సకలవిద్యా చతురతలూ... తేట తెల్లముకాలేదా జానకీ?

అబద్ధము! అయ్యది నూటికి నూరుపాళ్ళు అబద్ధము. బలవంతుడైన హనుమంతుడు... లంకాదహనము గావించె నన్నమాట... ముమ్మాటికీ అబద్ధము- చెట్టుకొమ్మలమీద... గుట్టమిట్టలమీద - కుప్పిగంతులు వేయగలడేమో గాని... లంకాపురంబు ప్రవేశించగలడా ఆంజనేయుండు? ప్రవేశించిన... మాతమ్ములు - రాక్షస బృందములు ఆకోతినిబట్టి - తుదముట్టించి - ఒక ఆట పట్టించి యుందురే! కోతులకూ - నాతులకూ - చప్పనాతులకూ ... భీతిచెందువాడు కాడీ రావణాసురుడు- [ఆకాశం బద్దలయ్యేంత పెద్దగా నవ్వాడు]

అతడు రామభక్తుడే అగుగాక! రామనామసారమే అతని జీవనాధారము అగుగాక - వాయుపుత్రుండైననూ - వాలాయుధాధరుండైననూ అగుగాక - ఆతని భక్తి ప్రపత్తులూ - యుక్తి చమత్కృతులూ - మాశక్తి సామర్థ్యముల ముందు...సాగిల పడవలసి దే - గిలగిలలాడవలసినదే సీతా! అహో! అదియా నీసందేహము? అదియా నీసంతాపము! సద్గుణ సంపన్నుడైన రావణుండు అన్యమనస్కుండు కానిచో నిన్నేల గొనివచ్చుననియా నీమూఢ అభిప్రాయము? (తమాషాగా నవ్వాడు ఆనవ్వు అందంగా - హాయిందాగా వినిపించిందీసారి] నీకు కాబోయే మగండు...ఎంతటి ధీరుండో - కార్యశూరుండో... మాతమున్న కోరికయే గాని... మరొండు కారణము కాదు...కానేరదు. కాగూడదు జానకీ! శ్రీ రాముడే సీతామనోరథుడై, అయోధ్యానగర ప్రజాంతరంగాలు... ఆనందతరంగాలు చేయునని, ఆశపడితినే గాని ... విచార ఛాయలు - విషాద నీడలు నిండించి...విఫలుడవు కాడని ... కలలో గూడ వూహించలేదు జానకీ! వూహించనే లేదు-

అతడు కార్యదక్షత కలవాడే కావచ్చు - నీరాముడు నీలమేఘశ్యాముడే కావచ్చు...దేవుడే కావచ్చు - కాని ... చరిత్ర ప్రసిద్ధికీ...పవిత్ర ప్రతిష్ఠకూ - అర్హతలు లేనివాడు- అవసరాలు తీర్చలేనివాడు - దాగిపోవువాడనీ - దరిజేర్చు దైవమనీ.. దేవుడనీ,..నమ్మి...అయోధ్యానగర వాసులు -

మోసపోయారు - బలానికీ ... అమృతజలానికీ ... మొఖం వాడిపోయారు - (చరచరా మరో చెట్టు క్రిందికి చేరి...చేయి అనింది - తీవ్రగా ఆమెవంక...తల ప్రక్కకు త్రిప్పి - నిలబడ్డాడు.]

నిన్ను పుట్టింటికే తీసుకువచ్చితిని - [పెదాలమీద నవ్వాడు...శ్వాసపీల్చాడు - భారంగా వెనక్కి నడిచాడు] అవును సీతా! పుట్టింటికే తీసుకవచ్చితిని - ఆశ్చర్యముగా నున్నదిగదూ? నమ్మ బుద్ధి కావడం లేదుగదూ? జనకుండే జనకుడని...మనసును కప్పిన మత్తు మచుతనుండి ... విముక్తురాలివి...కాలేక పోతున్నావుకదూ? జనకుడు ప్రకటించిన స్వయంవరం నాడు...నేనక్కడికి వచ్చినది... నా అల్లుణ్ని చూసుకుందామనేగాని...జనకుడికి అల్లుణ్ని కావడానికి కాదు సీతా! కానే కాదు.- కట్టుబట్టలతో కారడవుల పాల్జేసిన ఆ రాముడు - కట్టుకున్న నేరానికి ... నిన్నేం కనికరించాడు? ఒకపూట...ఒక్కనాడు...మురిపించాడా? జీవితాన్ని మరిపించాడా? శక్తిహీనుడు — పౌరుషహీనుడైన శ్రీరాముడు.. నీకేం చేశాడు? నిన్నేం ఆదరించాడు?

అవమానించడం కాదు జానకీ! హద్దులకు వచ్చి - అద్దులుదాటి ... అడ్డమైన పనులు చేయడానికి నేను రాముణ్ని కాను - రా...వ...ణు...ణ్ని - [మీసంపట్టి ... కళ్ళురిమి... దువ్వాడు] వేట...ఆతని క్రీడ. మత్తుపానీయ

ములూ అతని ఆశ - మాంసభక్ష్యాదులు అతని యిష్టభోజన ములు - కాదందువా సీతా? ఈమాటలు నిజముకాదందువా? నగ్న సత్యములు అబద్ధములందువా అనలేవు... మహారాజైన వాడు - మగవాడు ... చేయవలసినపని కాదు సీతా! అగ్నిసాక్షిగా పవిత్ర మాంగల్యాన్ని మూడు ముళ్ళు వేసి - ఏడడుగులు నడిచి - అర్ధాంగిని చేసుకున్నాడుగదా! తిరిగి అనాథను చేస్తాడా? అంతరంగమునే కోస్తాడా! సిగ్గుచేటు...సిగ్గుచేటు.

పర్ణశాల మిరాకు పసిడిమేడ అయ్యింది- కట్టుపీతాంబరాలు అదృశ్యములై - నారచట్టలే మానాభి మానములను కప్పినవి-పర్ణశాలయందు పడతిని ఒంటరిగా విడిచి-యావ్వనుండైన తమ్ముణ్ని అంగరక్షకుడుగా నియమించడం పురుషత్వమేనా సీతా? మానవత్వమేనా? ఆ యిద్దరి అన్నదమ్ముల అనుమానాలు- నీచుట్టూ ఏడుగీతలై... నిన్ను బందీని చేస్తే ...ఇంకా క్షమిస్తున్నావా?

అందుకే సీతా! అందుకే — శూర్పణఖను పంపాను- ఆమె నా చెల్లెలు- నీకు మేనత్త- స్వయాన మేనత్త. సుఖం పెంచిపెట్టమని అడిగిన నేరానికి- ముక్కూ చెవులూ కోశారు పరాభవం చేశారు- అయినా నేను క్షమించాను. ఎన్నో మారులు క్షమించాను. పాపి పసుస లేనివాడూ కాడీరావ

ణుడు- అరుణోదయము గాకమునుపే- నిత్యకృత్యములాచ
రించి...కోటి లింగాలకు పూజా పుష్పాలు అందజేసే నిష్ఠా
గరిష్ఠుడు రావణుడు - నిశ్చలమనస్కుడు నిర్మలప్రేమికుడు
జానకీ! కాముకుడు కాడు- కాలేడు-

నీ మాంగల్యాన్ని- సౌశీల్యాన్ని రక్షించడానికి నిన్ని
చ్చటికి తెచ్చితిని, అన్యమనస్కురాలవై- అవనిందలపాలవు
తావనే భీతిచేత...ప్రీతిచేత... నిన్ని అశోకవనంబునకు-
తెచ్చితిని-హాలాహలము మ్రింగిన ఆశూలాధరుడే...ఈ రావణ
భక్తిశ్రద్ధలకు ముగ్ధుడై స్తబ్ధుడై- పాదచరణముల చెంత ప్రణ
మిల్లవలసినదే గాని... రావణుండెప్పుడూ... దైన్యవిలోలుం
డు కాలేడు- కాడు- అసురగణాధిపతికి...అధముల సాయమా?
అగర్భ శ్రీమంతుడైన లంకాపుర సార్వభౌమునకు- మారీ
చునితో సహవాసమా? ఈదశకంఠునకు యింకనూ- దర్పద
మూపరించలేదు. (మళ్ళీ మెడలో వ్రేలాడుతున్న పులిగోయను
తీసి... కళ్ళకద్దుకున్నాడు- ఏదో జ్ఞాపకం వచ్చింది- ముం
దుకు నడిచాడు)

నీ జన్మవృత్తాంతమే విచిత్రము- పురిటినొప్పులు పడ
కుండనే పుట్టిన... నీ పుట్టుక విడ్డూరము సీతా! అస్కాలి
తంగా జన్మించినదానవు నీవు - ఎన్నడూ అన్యమనస్కుడు
గాని...యీ రావణుడు... నయగారాలు ఒలికించే శృం

గారకన్య సౌందర్యానికి ముగ్ధుడై... మోహితుడై - కాముక ప్రవృత్తితో - కావులించుకున్నాడు జానకీ! ఆమె నీకు జన్మనిచ్చిన మాతృమూర్తి- రూపమిచ్చిన ధన్యురాలు- జరగకలసినది- జరగకముందే... అస్ఖలితముగా నీవు అవనిపై బడితివి- ఆ మహాసాధ్వి అవనతయినది- కొంచము కలవరపాటుతో- కలతపడి అంతఃపుర ప్రముఖులనూ... వేదవిద్యాప్రవీణులనూ... రాజపురోహితులనూ- హితులనూ- స్నేహితులనూ పిలిపించి- సభాప్రాంగణమున... నీ జాతకఫలము కనుగొంటిని - కన్నుల నీరునింపుకొంటిని జానకీ! ఎందులకా? అస్ఖలితంగా జనించిన ఈబిడ్డ- మనగడ్డను మట్టిచేయునని- పండితులుచ్చరించిరి. ఈ పాపలంకనుదగ్ధము చేయునని- నాలో దుగ్ధరగిలించిరి- దుఃఖము కలిగించిరి. అప్పుడే సీతా! నిన్ను మందసముకబెట్టి- జనకుని పొలిమేరలలో పారవేయించితిని.

లేదు సీతా! జరిగినదే యిది ... పొత్తిగుడ్డలతోనే......పొలిమేరలు దాటించవలసినకర్మ దశకంఠునికి పట్టినది. యుక్త వయస్కురాలయిన పిదప - లంకకు చేటు వచ్చునని- వేదపండితులశాస్త్రీయ శాసనములు ప్రింటించిన కిమ్మట... నిన్ను దూరముచేసుకొంటిని- ధర్మము నాలుగు

పాదాల నడుమ జనకుడు నిన్ను పెంచినాడు- పెద్దచేసినాడు- సంతులేనికొరత తీరిన కతమున నిన్ను కనులకద్దుకుని- కంటికి రెప్పలా సాకినాడు- ఈమాటలు నీకు రుచింపకున్న... రేపటి చరిత్రలు ఘోషింపకుండునా ? సువర్ణాక్షరములతో లిఖించబడే ఈ రావణ జీవిత పవిత్రకథనము ప్రస్ఫుటము కాకుండునా ? మమతలతో గుండెలు తరింపుకున్నవాడు. మనసులో మంచితనం నింపుకున్నవాడు...మన చరిత్రవినీ- కన్నీరుపొంగి పిడికెడు సానుభూతి- విసిరివేయకపోడు సీతా! నిప్పులాటి యీ నిజాన్ని నిర్దుష్టంగా చెప్పకపోడు___

అప్పుడీ దశకంఠుడే కన్నతండ్రియని- కంటతడి పెట్టినప్పుడు- గుండె తడియారినప్పుడు- తుడవడానికై నా రావణుండు బ్రతికియుండడు- అందుకే ఒక్కసారి... తృప్తిగా ఆకన్నీళ్ళుతుడవనీ- ! ఆ కన్నీటిధారలతో నా చేతులు తడవనీ! సీతా! సీతా! సీత...అంత కఠినంగా దూషించకు- అంత కృతజ్ఞత లేకుండా... నన్ను ద్వేషించకు శపించకు___

అహో! రాముడూ- రాముడూ- రాముడు- ఏడీ రాముడు ? ఎక్కడున్నాడా శ్రీరాముడు? దైవసంపన్నుడూ- దైవసమానుడూ అయితే... నీజాడ తెలియడానికి తెలుసుకొనడానికి... హనుమంతుణ్ని పంపినాడేమి ? మహాత్ములన్ని

ఏ తాయెత్తులో వుంచినాడు? శక్తిసామర్థ్యములన్నీ ఏగంగలో ముంచినాడు? ఆతడొట్టి పిరికివాడు- భయస్తుడు- సమరానికి వరిజాలని అసమర్థుడు-(మళ్ళీ గలగలా నవ్వాడు) వెర్రివాడు ...ఆరాముడు- శ్రీరాముడు—

నా వంశక్షయము గావించుటే... అతని లక్ష్యమని... ప్రగల్భములు పల్కుచున్న ఆ రాముడు... ఎంతటి నీచప్రవృత్తిగలవాడో - నేనెఱుంగుదును- చెప్పమందువా జానకీ! నీ రాముడొనర్చిన తప్పిదములు ఒక్కొక్కటే విప్పమండువా? తాటకిని దునుమాడలేదా? పరశురాముడంతటివాణ్ని తెగటార్చలేదా? శూర్పణఖను చిత్రవధచేసి పరాభవాగ్ని రగిలించలేదా? తలెత్తకుండా చేయలేదా? ఇంకేమి చేయవలెను? మానవుడు- అభిమానధనుడు- మహత్తు కలిగినవాడు- ఘనుడు మేలమాడిన మేనత్తను ముక్కుచెవులూ కోస్తే సమర్థించుచుంటివా జానకీ! ఛీ! ఛీ! అతని నామస్మరణం చేయుచుంటివా—

అవును- భిక్ష అడుగుటకే వచ్చితిని- అష్టైశ్వర్యములతో అధికబల సంపన్నులతో వైభవోపేతమైన లంకాపురమ్మునకు ఏకైక చక్రవర్తి... యీ రావణ సార్వభౌముడు భిక్ష అర్థించుటకే వచ్చినాడు - నీ ముంగిటకు- ముష్టికొరకు

కాదు సీతా! ముసిముసి నవ్వులకోసం- భిక్ష అడిగితిని- పొత్తులతోనే సాగనంపిన నిన్ను పుట్టింటికి తీసుకువెళ్ళి- చీని చీనాంబరాలతో- అత్తవారింటి కంపుదమని వెర్రి ఆశతో చేయి జాపితిని- పట్టు పీతాంబరములు ధరించవలసిన నీవు... నారవస్త్రంబులతో తరుచ్ఛాయల నీడన- తలదాచుకొంటివిగదా పట్టుపరుపులమీద పవళించవలసిన నీవు - దండచేతులను దిండుచేసుకుని- పాదధూళిలో పరుంటివిగదా! అట్టి నిన్ను చూచుటకు - నాకు ధవళవస్త్రంబులు కావలయునా? అస్త్రశస్త్రంబులు అవసరములా? మణిమయ మకుటంబులు అవధార్యములా?

అందులకే... నిరాడంబరుండనై—నిష్కపటినై నిశ్చల మనస్కుండనై— బాపడనై పసిపాపడనై - వచ్చితి- తెచ్చితిని- నీకిప్పుడు బోధపడదులే జానకీ! నీకిప్పుడు గోచరము కాదు- రేపు రామరావణ సంగ్రామము జరిగి నీభర్త పరాజితుడై వళ్ళంతా గాయములతో నిస్సహాయుడై - నీయెదుట బడినప్పుడు- నీకు తెలియును- [పెద్దగా... నవ్వాడు- దర్పమూ- ఆర్భాటమూ... బయటపడ్డాయ్ ఆనవ్వులో]

ఈ దశకంఠుని తెగటార్చుటకు ... ఆ దశరథతన

యుడేపాటివాడు సీతా? ఈ రావణబ్రహ్మను కయ్యమున ఓడించడానికి - ఆరాముడెంతటివాడు? మదీయశక్తియుక్తుల స్రవంతిలో జిలగబెండులా కొట్టుకుపోగలడు - నీ రామునికి- అటులనా? అదియా నీధైర్యము? కూతురి పసుపు కుంకుమలు నిలబెట్టదననియా నీ గర్వము? అల్లునిపై యింగవాల నివ్వననియా నీనీల్గుడు? భళా! సీతా నీవెంత తెలివైనదానవు -ఎంత చురుకైనదానివి!

కన్నవారు... పెంచుకున్నవారు- ఏ గంగలో కలిసిపోయినా- నీకు బెంగలేదుగదూ? పురుడుపోసినవారు- బూడిదలో కలిసినా... పుస్తెకట్టినవాడు- పన్నీరులో మునిగియుండవలెను? అహో! ఎంతటి ఘటికురాలివి సీతా! ఎంతటి ఘటనాఘటన సమర్థురాలివి! అందులకే "స్త్రీ బుద్ధిః ప్రళయాంకం అన్నారు పెద్దలు-జానకీ! లంకాపుర వినాశనానికే" నీవు జన్మించితివేమోగానీ... లక్షణంగా జీవించుటకు నీ మగండగు శ్రీరామచంద్రునికి- కడుంగడు సమర్థుడు మాత్రము కాడు జానకీ! కానేకాడు- [ఆమె అన్నమాటలకు వికటంగా నవ్వకుండా వుండలేకపోయాడు]

రెప్పపాటులో రాముణ్ని బందీకృతుడిని చేయగలను సీతా! త్రుటిలో నిముగండను... సభామందిర మధ్యంబున

నిలబెట్టగలను - చూసెదవు గాక - [అంటూ తలోంచుకుని.. చరచరా కొంతదూరం నడిచి — ఎందుకో తటాలున ఆగి పోయాడు ఎవరో యెదురొచ్చినట్లు.]

భళా! భళా రామచంద్రా! రానేవచ్చితివా? ఇదకే బోయిన తీగ కాలికే తలినది. రమ్ము రమ్ము — నేటితో నీ ఆయువు చెల్లినది. ఈ నాటితో బత్తెవు గింజలు నిండినవి - రమ్ము- [పెద్దగా నవ్వాడు...వికట్టాట్టహాసం చేసి] పిచ్చి రాముడా! ఎంతటి వెర్రిదేవుడవు! దేవ - గంధర్వ - యక్ష - కిన్నెర- కింపురుషాది మునిగణములంతా...భళా రావణా! యని ... వేనోళ్ళ కీర్తింపుచుండ నీవా నన్ను గెల్చువాడవు? నీవా నాముందు నిల్చువాడవు?

భర్తలేని సమయమున్నాన పరపురుషుడు పర్ణశాలకు రావడం నీకు అపచారముగా నున్నదా? అవమానముగా నున్నదా? అట్లయిన ... ప్రతినిముషమూ పర్ణశాలయందే పడియున్న పడతికి ... పరపురుషుని ఏలకాపలా బెట్టితివి? కాదందువేమి? అతడు నీకు తమ్ముడే అగుగాక - సీతకు పరాయివాడు కాడా? ఈ దైనవాడు - ఇంటిదగ్గరే వుండ వలసినవాడు - క్రొత్తగా పెళ్ళయినవాడు - పసుపు బట్టలే

మాయని వాడు - భార్యను వదిలేసి- సుఖసౌఖ్యాలకు ఆమెను యెడబాటుచేసి ... సీతో అరణ్యవాసమునకు రావలసిన అగత్యమేమున్నది రామచంద్రా ? విడ్డూరముగాకున్న - విధివైపరీత్యముగాకున్న దీనిని బుధులు శంకించకుందురా ? పర్ణశాలా ప్రాంగణంలో ఖరాది శాలాడుకోవలసిన ఆటూ మగలమధ్య ఆతడెందులకు ? సీకీవేట లెందులకు ?

అందులకే రామ చంద్రా! ఈ అవనీ పుత్రికను తెచ్చితిని - అశోకవనమ్మున బెట్టితిని - అష్టయిశ్వర్యములతో తుల తూగవలసిన యీ భూజాని... కాయకరబులు తిని - కటికి వుపవాసములు చేయుట సహించలేక; పుట్టింటికే తెచ్చితిని - అసమర్థుడైన శ్రీరాముడు...లంకాధీశుండైన దశకంఠునికి అల్లుడని చెప్పకొనుటకు వెగటుగా వుండికదా ! యింతకాలము ఆరహస్యము దాచినది !

తండ్రీ కూతుళ్ళ మధ్య అక్రమసంబంధం అంటగట్టే సీనాలుక వేయిచీలికలుగాకపోదు రామచంద్రా ! ఈ నిజం నిరూపణ అయిన నాడు - సీ ప్రేలాపనలూ - ఆరోపణలూ- అదృశ్యములయిననాడు... రావణుడెంత విశాల హృదయుడు

గలవాడో - ఎంతటి ఉదారస్వభావుడో... నీకూ లోకము నకూ ప్రస్ఫుటము కాగలదు -

అల్లుడా! ఇవి నీనోటినుండి రావలసినమాటలు- కావు వ్యర్థ ప్రలాపంబులతో ... నిస్వార్థపరుడు ... నిష్టాగరిష్టుడైన రావణబ్రహ్మను రెచ్చగొడితే...కత్తి కడితే ... నిలువునా దహించుకుపోగలవు - ఓహో! అవతార పురుషుడవా నీవు? అయోధ్యా నగర ప్రజలకు దేవుడవా? అట్లయిన... నీమతి భ్రమణము తొలిగింపకున్న - ఈ దశకంఠుకిక మనలేడు అల్లుడూ! గాఢాంధకారము కమ్ముకున్న నీగుండెల లోతుల్లో వెన్నెల వెలుగులు ప్రసరింపజేయకుండిన ... నీవు ఉన్మత్తుడవై ...నిజముగా చితిమంటలలో దగ్ధము కాకపోవు - ఆలోచించుకొనుము - దేవుడవో - రాముడవో నాకెరుక లేదు గానీ...ఈ సమయమ్మున నాకు అల్లుడవైతివి - నా కూతురి నుదుట తిలకమైతివి - దానిని తుడిచివేయుట - చెరిపివేయుట నాకిష్టము లేదు - ఆలోచించు కొనుము -

ఆహా! ఈతని మనోవైఖరి చూడ - యుద్ధమనివార్యమని సంకల్పసిద్ధుడైనట్లు గోచరించున్నదే - ఎంతటి చపలచిత్తుడు! కానిమ్ము...క్షాత్రకుల సంభవుడైన రామ

చంద్రుని నుక్కడించి ... విజయధ్వంశా ప్రయోగించదగాక - [ఆలోచనా పరంపరలతో అటూ యిటూ తిరిగాడు] ఏమిరా నా వైరి! రాముడు...శోకలాలనుడు కావచ్చు - సాధు మాంసాదులకు ఖానిస కావచ్చు - కాని...భూజానికి సాధుడు గదా! భూతల సాధుడైన రావణ వట్టికి... శాశ్వతట్టిన మగంబుగదా! నాకు అల్లుంబుగదా! ఎటుల సంహారింతును? ఎటుల వరిష్కరింతును? [చేతిలో పురోహితుయి పిడికిలితో గుద్ది...తీవ్ర సంక్షోభం కొందాడు.]

ఎంతటి ధర్మసంకటము ప్రాప్తించినది! ఎంతటి ధర్మ సందియము సంభవించినది! ఏమిచేయుదును? ఊరకుంద మన్న...యీతడు నన్ను పుడికించుచున్నాడే - తెగటార్చద మన్న...కన్నకూతురు మెడలోని వసువు తాడు తెంచిన కసాయివాడి నగుదునే - ఇప్పుడేమి చేయవలె? ఓయీ అల్లుడా! నిన్ను చంపుటకంటె...ముందుగా నాలో జ్వాలా జ్వలితమైన కోపోద్రేకములను...చంపుకొనుట మంచిది. అందులకే నిన్ను విడిచిపెట్టుచున్నాను - పోయిరమ్ము - [అంటూ గబగబా వెనక్కితిరిగి వెళ్తుంటాడు- ఏవో నవ్వులు విని...ఆగిపోయాడు.]

[7]

నవ్వరా! నవ్వు ... ఇంకా పెద్దగా నవ్వు - ఆకాశం బ్రద్దలయ్యేలా...భూదేవి దగ్ధమయ్యేలా నవ్వు - వింటున్నావుగా సీతా! నీ మగని మాటలు? వింటున్నావుగా ... నీ పిచ్చి రాముని వున్మత్త ప్రలాపంబులు - మృత్యువాసన్నమైన నీ భర్తను కాపాడటానికి ... ముక్కోటిదేవతలకూ శక్తిలేదు జానకీ! ముహూర్తము నిర్ణయించి - మృత్యుగర్భంబులో దాచెదగాక - [అంటూ నాలుగడుగులు వీరోచితంగా నడిచాడు.]

ముందుకుపోతే నుయ్యి ... వెనక గొయ్యిలావుండే జీవితము- ఏమిచేయుదును? ఆడది కన్నీరుపెట్టిన - అచ్చిరాదందురే - సీత పుట్టినప్పుడు - నేలమీదపడి కెవ్వున అరిచినప్పుడే ... లంకకు ముప్పువాటిల్లినది - ఈమె యింకనూ - ఏడిస్తే ... ఆ కన్నీటిసెగలకూ - పొగలకూ ... యింకేమి జరుగునో - సీతా విలపించకు - ధనకనక - వస్త్రవాహనాదులతో నిన్ను అత్తవారింటి కంపుదును - కన్నమురులు తీరని నిన్ను కడగండ్లపాలుచేసి...నాలో నేను- దహించుకు పోవుచున్నాను సీతా! కానీ ... కాని... నీరాముడు...నీలమేఘశ్యాముడు...అయోధ్యానగర దేవుడు... ప్రేలుతున్నాడు - మాటలు తూలుతున్నాడు- చెప్పుసీతా! నీవు చెప్పు! సత్యం-

నీవు చెప్పు - శీలవతివి ... పుణ్యవతివి... నిజం నీవే చెప్పు - కళ్ళుమూసుకుపోయిన ఆ రాముణ్ని - ఒక్కసారి కళ్ళు తెరిచి తడిసిన గుండెల్లో - పొంగి - పొరలి - పారే మమతాను రాగాలను చూడమని - నీవైనా చెప్పు జానకీ!

ఆహా! బుధులు చెప్పిన వాక్యములు వ్యర్థములు కావుగదా! సీత పుట్టినది లంకకు చేటువచ్చుననిరి - నిక్కవమే కాబోలు - చావు అనివార్యమే కాబోలు. మృత్యువాసన్నమైనది కాబోలు- ఈ సర్వసౌభాగ్యాల కలితుండైన... సార్వభౌముడు - రావణుడు ... నేటితో కాలగర్భప్రవాహంబులో కలిసిపోవును కాబోలు -

సీతా! ఎంతపనిచేసితివి! కన్నతండ్రిమీద కాలు దువ్వుతున్న భర్తను - ఒక్కమాట అనలేకపోవుచుంటివి! మూడును మారణహోమం గావిస్తానని- శపథంతో-చపలుడై ముందుకొచ్చే మగణ్ని - వారించలేకపోవుచుంటివే - ఎంత నిర్దయ! ఎంత నిరంకుశత్వం! నేను తలచుకున్న - నీ మగడు - నిముషంలో నేలగలిసిపోవునే - నేను గదాదండము ఝళిపించిన - శ్రీరాముడు గడగడలాడి... వారధి దాటి పారిపోవునే- నీ పసుపుకుంకుమలు వదిలంగా నూరేళ్ళు పచ్చగా వుండవలయునని తలంచిన నన్ను మృత్యువు కప్పగించ నిచ్చవడే-

నీకు సుఖంలేదు సీతా! శాంతిలేదు... నిన్ను నీవే నిలువునా దహింపచేసుకునే తరుణమాసన్నమైనది - క్షమాపణలేని నీ పాపములు- నిన్ను అవనిలో కలవకమానవు- అనుభవించు- రామచంద్రా! సన్నద్ధుడవుకమ్ము రమ్ము- రామరావణ సంగ్రామంబున విజయులెవ్వరో—లోకము తీర్పు చెప్పనీ-రమ్ము- కాచుకొమ్ము— [అంటూ మెళ్ళో పులిగోరు...తీసి ఒక్కసారి కళ్ళకద్దుకుని... ఒక్కదూకున వెళ్ళిపోయాడు- గలగల ధ్వనులతో తెర మెల్లిగా జారిపడింది]

—: సమాప్తం :—

గాజుల గాలిబు

[ఆదిపల్లెటూరు - నాలుగు రోడ్లు కలిసేచోటు :—
గాజుల గాలిబు చేరాడు - పిలిగడ్డం - కుచ్చుటోపి - గళ్ళ
లుంగీ — కళ్ళలాల్చీ - కళ్ళకు తెల్లనికళ్ళద్దాలు - చేతిలో
చిన్న సంచీ - తమాషా నడక - గాజుల గాలిబు ఆభరణ
ములు]

గాలిబు: గాజులోయ్ - గాజుల్ ! ఆడపడుచు
గాజుల్ ! ఆడబిడ్డ గాజుల్ ! చిట్టితల్లి గాజుల్ ! పిల్లరకొట్లు
ఒట్టెమ్మ గాజుల్, సవితితల్లి గాజుల్ - సౌభాగ్యవతి గాజుల్
ఆడపన్న గాజుల్ - పుణ్యవతి గాజుల్, దేవత గాజుల్ మూర్తి
దేవత గాజుల్ - సంసారం గాజుల్ - సంతానం గాజుల్ -
సంకురాత్రి గాజుల్ - కల్పవగాజుల్ కల్యాణి గాజుల్ - సిరిసిరి
మువ్వ గాజుల్ శివరంజని గాజులోయ్ - గాజుల్ - కొంత
దూరం నడిచాడు- ఎవరో పిల్చినట్లు ... కళ్ళద్దాలు పైకె
నెట్టి ... చూశాడు] గాజులోయ్ ... గాజుల్ - జయశ్రీ
గాజుల్- జయమాలిని గాజుల్ - వాణిశ్రీ గాజుల్ - వవ

జాక్షి గాజుల్ ... గాజులోయ్ గాజుల్ - (మళ్ళీ నాలుగడు గులు వేసి - వెనక్కి తిరిగాడు]

తొడిగించుకుంటారు హమా? గుత్తంగా తొడ్గకపోతే గొంతు పట్కోరు హమా నాక్కి? కొత్త కొత్త గాజుల్ - తాజా తాజా గాజుల్ వుండాయి హమా? పెళ్ళికూతురు హేమ్లా హాందీ! శోభనం రాత్రి) గాజుల్ కూడా - మేరా సంచీలో వుండాయి - కావాలిక్యా? అదీ హేమ్లా భాత్ హాండీ! హొక్కి సారి—నాక్కి గుత్తంగా తొడ్గిపోతే... బల్మలో యింకోడినేం తొడిగించుకుంటారుక్యా? నైనై... నాకీ అబద్ధం చెప్తానుహా డీ మిాక్కి? ఆ కనకయ్యగారి భార్య లేదూ హాండీ... కాంతమ్మ గారు... ఆమెండ్డి తెల్సోండి - సిన్నప్పట్నుంచి నాక్కి తొడ్గు తుండాది - ఇంతపిల్ల అప్పు నాక్కి యింతవుండిక్యాం - ఈను వచ్చేతల్కి... నాక్కి మిాసం వచ్చివుంటాది - ఆమెక్కీ శాదీ అయ్యేతల్కి... నాక్కి వాక్కి పిల్లపుట్టి పోయింది - అసల్కి పెళ్ళినాడు... ముందుగా నాక్కి తొడగలేదుహమా గాజుల్ - మాచేతి మట్కి తొడ్గిందాకా నాకా విడ్చిపెట్టిన్యాహూ? నైనై... బైరోరా బేతా అని నాక్కి కొండబట్టి... పర్మటింటో కూకోబెట్టిన్యార్ - (ఎవరో రావడం గమనించి - చికిలించాడు]

కాంతామ్మగారూ! హేమ్లావమా ... చీపురు పుల్లలా ఐపోయిన్యారు? తుంకుముక్కలాగ వుండలేదువమా మిాక్కి? హేమ్లా... ఆపరేషన్... కైకూహాండీ? బిడ్డల్ పుట్టకుండా - చేయించుకున్నార్? అరే అల్లా... అల్లా... గొడ్డు బోతు నా కొడుకులంతా... బిడ్డల్ కోసం - గడ్డవల్లుల్ పెట్టి ఏవ్వతుంటే - మిాక్కి హేమిటి ఖర్మ్ పట్టింది హాండీ! ఆపరేషన్

చేయించుకోటానికి? కొండలాటి మనిసి...పిండంలాగ అయి
పోయినాడ్ర్- కర్మగాపోతే హేమిటిచెప్పండి? ఇంతమట్టు-
బోణీ తగల్లే హాండీ-పొద్దున్నే...యాద్యావాళ్ళొచ్చు- ఎద్రూ
వచ్చినాడు- పైగాబోణి గాలేదు...(అంటూ ఇంకోచోటికి
వెళ్ళాడు] గాజులోయ్...గాజుల్—

సాయిబూ! హేమిటీ అమ్మా? మరేద గిరేదలేకండా-
అమ్మా నాన్నా పెట్టున్న పేరు... లేదూ హాండీ గ్నామ
ద్నుల్ హాండీ! పేరు తెల్వకపోతే..."ఇద్దో బాబూ! అబ్బాయ్-
గాజులబ్బి- తెస్పోతే— గాజుల్ మనిసీ" అని పిల్వాలేవూ?
మొఖం సూడు... మొఖం... దున్నపోతు మొకం- ఎప్పూ
చేస్కుంటాడు హామా నీకి? శాపతం చేస్తావ్? ముదినాళ్ళ
మీద నడుస్తావు ది సూడు... ఎద్దుమూర్ఖుమడ్సి - [మరో
చోటికి వెళ్ళాడు] ఆదీపిల్లా- మీకి అందంగావు దిత్నారూ?
అచ్చాగా పిల్సి త్నరు? మన్సు కదిరింది- హాక్డా నిల్సివుంది
సూడండి- పర్వతంలాంటి మడ్సి-సాయిబూ హంటాదేమిటి
హాండీ? నీకి పిల్వాలేదూ- మరేదగా-

రేటుదేముందిహాండీ? మాట కల్వాలిగాని... ముందు
కూకోండి- సైజు సూసుకుందాం - అరే...ఎందుకు-లేవు
హాండీ- మొన్నగదూ వచ్చా - మీా తల్లికితొడ్గి పోయిందీ?
అమ్మ మర్చే లేదూ ఇన్నా? పొలం ఎల్లినావుగా? మర్నానుంచి
లేరు గ్నా? అట్టా సెప్పండి- అది హేమిటి బాత హాండీ -
అచ్చం మీా యున్నటి ఆడపిల్ల లేకలియే... సీసం అంటి
గాజుల్— తెచ్చిన్నా - బైటో...బైటో...గ్యారుడ్సిహాండీ
ముందుగా రేటు కై కూహాండీ! సైజుదేళినా - నరుకుదేళినా -

కొట్టి వచ్చారేమో... కావాలో లేదో... మాలుం నై- బేరం ఆడ్గుతున్నారు బేరం- మూడు తోడ్గుతాను హామా! మూడు- హర్కోక్టి రూపాయికి మూడు హాండీ! ముచ్చటగా మూడు - ఎవ్వరికి అయినా ... ఊరా గాలిబుగాడు అడ్డి తోడ్డిగాడు హాండీ నై నై ... ఇద్గో హామా! గుత్తంగా తోడ్గించుకోటం — గుత్తుప్పుకుంటూ పైసాలు కట్టూ పోయ్యేనటం గాజూ— ఆదీ బేరం లాక్కి- క్యా మద్నూల్ హాండీ! ఏలి ముద్ర మద్నూల్- అరేపోమ్మా... పో... మాలావు తోడ్గించుకున్నారు- (అంటూ అక్కడినుండి మరోచోటికి కెళ్ళాడు) గాజులోయ్ - గాజుల్___

వ్యాదముందు కొచ్చేతల్లి యాదాస్నాకొడుక్క జోల తగిలించుకుని... యెదూరి వచ్చినాయర్... గబ్బిలం మొఖం నాకొడుక్క - అసల్ మీరా జాతికున్న మాయారోగం యిది. హర్కోక్కీ హాండీ వచ్చినప్పుడద్దూ హాంటార్... పొయ్యేటప్పుడు.. పొటికేకలు పెడతారు - క్యా మద్నూల్ హాండీ? తోడ్గించుకుంటునే... నాకీవచ్చిడించుతాను- తోల్పోతే యెందుక్క హాండీ? గట్టిగా తోడ్గకపోతే... మొఖమ్మీన తుప్పున వుంచ్చారూ హాండీ - మీరాకీ! [వెనక్కి వచ్చి సంచికిందపెట్టాడు.]

మందీపేరు... హేమ్లీ అన్నారూ? సిన్నప్పుడు చూసిన్నాను. అప్పుడు సిక్కి... లంగాలు కడతన్నారు - హాణీలెవ్వ యేసిన్నారు? మొన్న మొన్న... అప్పుడు కీకిగురించి మీరా అమ్మ సెబుతావుండేది - మా సుబ్బలచ్చిమి... నాయకైన పిల్లని - దేఖో సుబ్బలచ్చిగారూ! అరే.. హైదురు వమా... అట్టాగున్నావేన్నుంటారు? పేరుమార్చుకుంటే...

నాకీముందుగా సెపొద్దూహంది? హేమిటి? జమునశీలగారా? అచ్ఛా అచ్ఛా! మధురమైనపేరు...గవర్నమెంటువారి నందు లాటిపేరు...దేఖోహంది! నాకితెల్వక అడుగుతాను... తమరు యిక్కడ వుంటల్లేదూ క్యా? అట్లాసెప్పండి... మద్రాసులో హేమిటికం? సిల్మాలో చేరటానికా? క్యా... మంచిబేరం తగిలిందివనా! మంచి భాత్ చెప్పిన్నారు - అసల్కి వమ్మురారో...లేదో గాని...జమునశీలగారూ...ఈ ముద్దైన... "జమున" అని రెండచ్చరాలు పేరుకు ముందు తగ్గించుకుంటే... మోతమోగిపోతంది అనుకోండి జాతకం - ఝూం ఝూంన ఎల్లిపోటమే - ఆకాశంలో తారలాగ -

దేనికి అయినా... స్టారు వుండాలి హామా! క్యా ఆడ్మిహండీ మీకు? ఈ గజల్ గాలిబుగారు... గాడె కొడుకు అనితల్చినారు క్యా? నైనై... నాకి మద్రాసులోనే బతికినాను... మొన్నటి మట్టుకు - కైకూ హేమిటి? సిల్మాలో చేరటానికే - అరే అల్లా! నీవురు వుల్లల్ అమ్మ సిల్లరమన్ని అని తెల్చినారు నాకి? అరే... అయ్యారే... రేరేరే... ఎందుకుహండీ... గుక్క తిప్పుకోకుండా నొవ్వుతారు? ఆగండి జరా! అల్లా అల్లా! పేణం బేజారైపోతా వుంది శీలాగారూ! జరా ఆపండి అంటును — ఎందుకు హేమిటీ నా తల్కాయ్? జమున నవ్వొందీహామా యిట్లా? జానకి నవ్వొందీ? జయంతి నవ్వొందీ? వాణిశ్రీ మాటు మ... నవ్వొదీ క్యా? అల్లా దయసూడుమిట్టు... జాతకం తిర్గ బడింది - జాతిరత్నం మాదిరి ఎల్లాతూంది

దేఖో జమునశీలగారూ! జమునపూలిని వుంది చూశారూ? నవ్వినప్పుడు సూడాలండి - ఎర్రగ్గా పోటమ్మ

గదండీ... మగనా కొడుకల్ – అమ్మతోడు – అస్మంటి జాతకం వుందిహాండీ మీాకి ? ఇంకో యేడు గడ్చిపోతే... మడ్చి మాంచి యీాకువీాబి కొచ్చిపోతార్ – అప్పుడుహాండీ ... బేరాలు మాదీ ఘర్ ముంకు కుక్కల్లా పడోకుంటాహాండి? బుక్కుసెయ్యటానికి ? జరా చెయ్యిసావుకరూ ! అరేతూ ... క్యా మడ్చిహాండీ మీాకి ? గజాల్ తోడ్దేవానికి ... కాదుహాండీ... జాతకం సూసి సెప్పతాను నాకి ? కొంచెం కొంచెం మాలుంహాండీ – అయినా మటుకు... జయశీల గారూ ! మద్రాసు నగరంలో మజిలీ వున్న తెల్గుబిడ్డల్ ... అందరికీ జాతకం తెల్సాహాండీ – ఏదీ... హాత్ సూపండి – [ఆమె చేయి పట్టుకొని... ఆనందపరవశుడై ... పిల్లిగడ్డం సవరించుకున్నాడు కుచ్చుటోపీ... విదిలించి మళ్ళీ పెట్టుకున్నాడు.]

వ్వా ! వ్వారేవ్వా ! ఇస్మంటి మంచి హాత్ ఎవరికి పుట్టిందీహామా ? ఎంత మంచి సెయ్యి !... వెయ్యి రూపాయలు ఖర్చు పెడితే... పుట్టుద్దీహామా... యిది సెయ్యి ? ఇక్కడ చూశారా... ఇది... ఇది హాండీ అసల్ది... అసల్ది హాంటే... క్యావో ? రవి స్థానంహాండీ – నీకి హాత్ మే... యింత పొడ్గావుందే వమా ? ఇంతమటుకు ఎవ్వరికి సూపించలేదూవమా నీది ? అల్లా ఆల్లా – ఇస్మంటి రేఖ వున్న సెయ్యి దొర్కితే హామా... వదుల్తారూ ? బేరాలు అదీ తెల్వదువమా ? జ్యోతిష్కుం చెప్పే నాకొడుకల్ –

అసల్కిమందీ సిత్రమైన బతుకుహాండీ – మూడు సమత్సరాలు జట్కాబండి తోలానుహాండీ ! మానెయ్యక ఏామిటి చేయ్యమంటార్కి ? గుర్రం పరుగుదీస్తే... అరే

సాయిబూ... మెల్లంగా పోనీరా... కాళ్ళు పట్కుంటాం - అంటారు నాకీ - దానా చాల్కు... గుర్రాంగక్కు మెల్లంగా నడిస్తే... క్యారే గలీబూ... బుద్ధి గడ్డితిని... నీది బాడి ఎక్కినాద్యం - పుసూరుమంటూ నడపుతావేమిటీ గుర్రాన్ని? అంటాపు... పుసూరు మొకం నా కొడ్కుల్ - నేయూం మీాకి సెప్పండి హామ్మాగారూ! ఎనక్కి జర్గమంటే ముందుక్కు జర్గ తార్ - ముందుక్కు సర్దుకోండి సాబూ అంటే... ఎనక్కి జర్గి కూకుంటార్ — కైసా ఉడురుద్దిహాండీ బేలన్సు అందుకని ... రోకబుట్టి ... గుర్రాన్ని బాడినీ... అమ్మిపారేసి... గాజుల్ బేరం చేసుకుని బతుకుతున్నానుహాండీ! క్యా నామురాద్‌హాండీ? ఇస్మంటి అదృష్టం బతుక్కు... ఇంకోరిక్కి వుందీహాండీ? ఎస్మంటి సేతుల్ పట్కుంటారు? గాజుల్ తొడక్కుదానికి? బహుత్ కుషి బతుక్కు కాదూ హాండీ యిది?

కాళ్ళైపైసా తక్కువైతే... పట్నంలో పల్కరిస్తారు హాండీ? అక్కాడా... ఇదే బిజినెస్ చేస్కున్నాను - హాలోక్కు హేమిటీహాండీ? జయచిత్రకు తొడ్గాను — జయసుధకు తొడ్గాను. జయప్రదకు తొడ్గాను - హాల్లోకి రెండు మారులు... జయమాలినికూడా తొడ్గాను గాజుల్ — మీారూ... యిప్పుడికే హాంటే...తొడ్గిపోతాను- దేఖో జయశీలగారూ! అడ్వరాముడు సిల్మా చూడలేదూ? హాందులో జయప్రదకు గాజుల్ తొడ్గిందీ... ఎవ్వారని? నాకీ గాదూ హామూ? రామసిలక దేఖినై క్యా? వాణిశ్రీకి తొడ్గిందీ... యీా గలీబు కాదూ హామూ! హాల్లోకి హేమిటిల్ గాని... షావాసవంతులు-నా వానగాళ్ళు - అదృష్టవంతుల్ - అందాల

రాముడు - తూరుపు పడమర - సూరి చంద్రులు — సంసా రంలో సరిగమలు - ప్రయాణంలో పదనిసలు - సిల్మాల్లో అందరికీ తొడ్డినానుహాండీ... గాజుల్... యీ గాలిబు గాడు శివరంజని బొమ్మ సూడ్డీ మావమా ? అందులో నాకీ అగ పళ్ళేదూ ! హెడ్డాహేమిటీ ? పెళ్ళి యింటికి... గాజుల్ మాస్కూటాటం - తీస్కూపోటం - ఏకాంత్ కూడా సెప్పి నాన్యార్ హాండీ...

నగనాకొట్కల్ నేరేదాంకి... తాతలు దిగివాలి హాండీ... ఆడవాళ్ళ కేమిటీలోటు ? గాలికి ఎగ్రే సీరల్ కట్కుంటే - బస్ - వంటినిండా నగలు పెట్కుంటే... బస్- హొల్కి అందమైన నవ్వు నవ్వితే బస్ - ఒక్కసారి కళ్ళు మూస్కుంటే... బస్... పని అయినట్లే - దేఖో దయామస్త్రా కళ్ళు మూస్కొకుండా ... కాళ్ళు పట్కొకుండా... ఆ పైకి ఎల్లి నొళ్ళు కొన్ భీనై హాండీ ! నీకీ - నాకీ - హొల్కీ తెలు మీద కొచ్చినాల్యంగన... నిజం చెప్తాన్ - మొతపుతిగల్ మాదిరి మెరిసే... తారలంతా... పైకి ఎల్లటానికి...త్యా త్యాకతహాంతసి అంటూను? అరే-తూ-త్యామమృల్ హాండీమీంకి?

శీలం - గీలం అంటే ... మాలునై... తూ జా ! జార్ బేటా జావ్ ! అన్లేమా హామూ ? పని ఐపోటానికి... కళ్ళు మూస్కుంటే... తప్పు లేదుహాండీ ! నాకీ పందసార్లు పక్కల్ తీసిపారేసినాం - ఖరారుగా బత్కుటానికి... ఛాన్స లేక ... హొల్కీ - రెడు... పక్కల్ పరిసినాను - అప్పూ డాడువమా... నాకీ ఛాన్సు వొంచేదంటే - పేపర్ మీద పేరు పడిందీ — తెరగుడ్డ మీద బొమ్మపడింది - అది నాకీ కసి బతుక్ -

జాదా పనులు సెయ్యటం ... నాకీ నాట్కాయిష్టం అనుకున్నారు క్యా? నైనై - పనీ కర్నాలా అంటే... చూసీ సూడనట్టు పోవాల - దిక్కుదెద్రలేదు నీకి - ముకాన్కి మూసొకొని... పోతుంటే... ముసలితనం వస్తాది హాండీ... ముందుగా - యేసెం ... గీసెం... ఆధీ నై - జరా ముందు సూపు వుండే ఆడమనీ... ముగ్గుమీద నిలబడ్తది - హాంకి) కన్నా ముందుగా - పైకి ఎల్తాది - ఎంతసేపుహాండీ? ఐదు నిమిషాలు - డబ్బా దస్కాం పెడతారు నిర్మాత సాబు - ఆయన హాంకడా - డైరెక్టరు సాబు హాంకడా - రంగులువులిమే మేకప్ సాబూ హాంకడూ - గుడ్డల్ కుట్టే ఆద్మీ హాంకడూ డాన్సు చెప్పేవాడూ... డ్యాన్సు... అతనూ హాంకరూ... ప్రొడక్షన్ మేనేజరు సాబుహాంకడూ - ఈళ్ళహాండీ ముఖ్యం

మనిక్కి యేశంకావాల - ఆక్కిమందీ యేసెంగావాల - మనిక్కి పేరు రావాల - సిల్మాకిసి నందూకి ఆక్కి మంచిడబ్బు రావాల - ఈ లోప్ల... హాంక్తా హాంక్డా ... ఎక్కతారు హాండీ మందికిమ్మం - ఏక్ దఫా - దో దఫా మాన్కుంటారు - అవ్కొసుకుంటారు... అప్పుడు మావాలి వాళ్ళు మందీభోగం కాలుకింద బెట్టుకుంటారు క్యా? నైనై... అంతాలోప్లే - లోప్ల లోప్ల జర్గిపోవాల్సిందే -

కాయలోప్లహాండీ.. కాయలోప్ల - దిగటాన్కి తీరిక వుండదు... ఎక్కటాన్కి తీర్కవుండదు - అందులోనే రంగు పూసుకోవాల - అందులోనే డ్యాన్స్ నేరుసుకోవాల అందు లోనే... సీరపెడుసుకోల... అందులో సీరతొ టోకా ... -

ఒక్కసారిగన్క పడిపోతే..మందీపేర..జయా! కిందవున్న మనిక్క...పైకిపోతాం - పైనకూకున్నవాళ్ళంతా కిందిక్క పోతారు - కిందిక్క అంటే తెల్యాద్ హామా? మేడమీనుంచిక్క నుంచుంటే - మేడకింద అల్ప్రు నుంచోవాల - దీసిబ్బ్రబక్కు అసల్కి ... మద్రిబత్కటానిక్కి ... మదాప్సుపట్నం లో... మంచియోగాలు వుందిహాండీ! గుడ్డవల్లకండా...డబ్బుల్ సంపాదించవచ్చు. సెమట పట్కముందే...సేతికిపైసా దొర్కపోద్ది- మారాజులా బత్కవచ్చు - మారాజులా సానమూవచ్చు -

ఎందుక్క పోనుహాండీ? నాల్గురోజుల్ బేగాలు చూస్కుంటానుహామా..అవక ఎల్లిపోతాను... హూక్కావుండ బుద్ధి గాటంలేదుహాండీ! ఒక్కబత్కు యిది- చచ్చిపోయిన అద్మీ..సావుకారిలా బత్కకూడదూహాండీ అక్క? అర్కల్లు హాక్కావుండి - మళ్ళీహెక్కా బత్కలంటే- ఆల్లాదిగివచ్చినంత పని అవుతుందినాక్కీ -

జరాపొర్పాటు జరిగిపోంది జయశీలగారూ నాక్కీ - అండ్కె తిక్కి గాజుల్ తగ్గించుకని...పల్లెటూరువచ్చి పడివాం ఎందుక్క హేమిటి శీలమ్మగారూ? పాండీబజారులేదూహాండీ? లండాచోరు ముండాకొడ్కుల్ అంతా క్కా-దూహామ్మా మజిలీ-లెక్కల్ తెగిన పచ్చుల్లాగ...చెట్టుకింద నిల్చివుండరూ హామా! అదీ పాండీ బజారు ... నాక్కీదోస్తువుండినాడ్కు - వుత్త యాద్వామడ్సిహాండీ - బేకారాద్మీ - సిలకల్ని పట్టాలమ్మంటాడు - మా టల్ సెప్పే సిలకల్ని - ఒకనాడుహామా.. గుంటూరునుంచి... హాకొక్కి పంచరంగుల సిల్క ఎగిరి.. మదాప్సులో వాలిందహాండీ - తస్యాదియాక్క ... అది మందీ సిత్తికిసిక్కి - మంచి చేసుకుండినాడ్కం...మాటల్ సెప్పుతుండి

న్నాం - మరేద తిర్రేగానికి... చాలా చాలా తల్లుకల్ శేర్చి వుండివాన్నా - కిరోష్కి తిప్పగింది న్నాం - బస్ హా హా... బస్... యేసి వచి వచింది... కాళ్లముందర - సెటర్లో కూకుంటే... గంటకోసిలక... ఎగిరి... భుజా మీన వాల్తాయి గానీ... చిన్నతనం గాదూహామా? ఎడ్డివున్నవారు చూస్తే ఏమీ అనుకుంటాడు- ఇస్మంటి యాద్గారాలొద్దుకల్ని యింటి ముందర... రానియ్యగూడదమా అనుకోరుకాంది-? అంటూక తిర్గు మొఖం పట్టాను -

కైసాహాంజీ? నాకి గాజుల్ అమ్మాకనిబక్కే యాపారం - వంటినిండా అందాలు వూసుకని... ఎండా మొఖం సూడకుండా ఘుర్మేవుండే మద్సనీకి - నాకి యిద్దరు బిడ్డల్ తండ్రిని - ఛీక్కీ... యింతమట్కు శాధీభీకర్ నహీ కైసా బోలోహామా? పేణా వుంటాదిహాంజీ? వూపిరివుంటే వుర్పా గల్లు అమ్మాకబక్కవచ్చుగాని... ఇస్మంటి లూచ్చాపనిచేయ్యటం తప్పు గాదూవమ్మా? ఎప్డా అయినా... మొకం హిర్డా సూసేదానిక... యీాలు వుంటాదీక్యా? అల్లా అల్లా! బేజారు గాదూవమ్మా... బమ్మా?

తీమ్మాకానాను జ అమ్మగారూ! తర్వాత జర్గేది హేస్రా [illegible]? [illegible] లడ్కని... ముంచేసినాడు - [illegible] దీసు[illegible]... [illegible] తిరేసి - నక్టీట్లో తోసినాడు .. [illegible] బాబు... కేసు [illegible]... నాక్కీబమ్మా హేమిరా వుంటది? [illegible] - ఖరీదైన బక్కు [illegible]... [illegible] - [illegible] వమ్మతావుంటే - [illegible]... [illegible] ... [illegible] హాంది!? గడ్డి [illegible]ముల్లోంచి మేతదూసి... గొడ్డముందు వేసి

నట్లు - వచ్చ్యాగిరాయి చూసి...పై అధి గార్ల్కు పడేస్తే... నాకీవళ్ళు పాపానం సెయ్యరూ హాంది? మన్కంగా పోక్కాని ఎక్కల్ మిగ్గకుండా సెయ్యరోహాక్యా...పోలీసు బాబులం.

అదీ ఖాత్ - అదీ నిఖార్సయిన మాట - నాకీ - బాకీ లాకీయితే...నాకీతయ్యార్ - లేచిపోటం అంటే మియ్యా... నాకీ బేజార్ - క్యాలడ్కీ వనూసిక్కీ సూంతో గాటికల్లా మొగాడికి రంగు పులిమింది - తెర మీద కల్పెట్టకపోతే... నల్గురూ నవ్వుతాహామా? క్యారే గాలిబ్బేటా... క్యాహోగయా? అని హాస్యెం పట్టించరూ హాంది నాకి? ముంతనిక్కినవి సెయ్యకుండా ముద్దెత్తుతానూ క్యా? సిఖ్యాతారను సెయ్యకపోతే_ ఈగాజుల్ గాలిబుగాణ్ని... గాడ్దే అని పిలవ్వాలంటావా... జనం_?

నీయమ్మంటి అందమైన లడ్కీలు దొర్కసావల్... కాదువాంది... డైరెక్టరంటా...పాంచింతగాడు వచ్చ్యడితివి పిస్తావుందిమన్కీ? క్యా అందం! క్యా కమ్మల్! క్యా పెదవులు - రామచిల్కలాగ - రాజహంసలాగ...లేడీహామా నీకీ? హాఁ ఒక్కసారి - నీకీ హాస్తే...వద్దూంటారూ? హాఁ ఒక్కి హాఁ ఒక్కి మెట్టు ఎక్కి పొయ్యేదాన్కీ...తివ్వల్ పడి తీగవల - సిల్లీ గా తాయి అనుకోండి...గాజుల్ తొడ్గేటప్పు - బేగం మూసుకుంటాం క్యా? దండ్గా గానీ...పండ్గా గానీ...చేసుకపోతాం_ పైసా మిగ్గితే బద్కిపోతాం -

ఏక్ ఖాత్ హాందీ! నొక్కి బేరం అయితే...నాకీ యిడ్చిపెట్టండి! ఘర్ ఘుర్కి తిర్గుతాను... గాజుల్ అమ్ముతాను - కాపీ గాబత్కూ తాను ___ కాదూ కూడదూ అనేవాళ్ళకై కూహాండీ...ఎట్లం? ఛాన్సిక్కడరే...అర్ధగంట తిర్కిస్తుండదను

కోండి-మంచి మంచి మాటల్ సెప్తా వుండినావ్యాక్-ఇచ్చాగా ముద్దువస్తావుండినావ్యరు - నీకి పాటల్ పాడ్తారుహామా? - అద్దదీమాట...నీక్కీమాలుం జయశీలగారూ...అచ్చామాలుం కంఠం సూడబోతె కోయిలకంఠం - సుశీలమట్కా బత్కి పోతాడిహామా...నీకిముందు - లతామంగేష్కర్ మట్కా... నీక్కీగొంతు వింటే...ఎగ్గిరంతు వెయ్యామాహాంది? బూట్కం సెప్పేదన్కి...నాక్కీ...టాలాటోలా మడ్సిండని తల్సినావ్యావ్ క్యా? ఈ గాజల్ గాలీబు కరారుమడ్సి - కరారుమాటల్ సెప్తాడు...కరారుగా బత్కుతాడు- తక్సోత్...నాక్కీయింపుడో సిల్కాయూక్టేసనై పోనూ హాందీ!

ముందునీకి ... కిందనుంది పైకిఎల్తేసాలూహామా? తర్వాత నాక్కిఎల్లిపోతాను - ఎల్లదూహాందీ! అసల్కినీకి పైకిఎల్తే...నాక్కిపూడుకుంటాను క్యా? హాథ్సటోక్నూ? రెండుచేతుల్తో పట్కొని...అలా అలా...నాక్కిపైకిపోతాను - నీదీపేరు సెప్కొని...బత్కిపోదుహాంది...యీగాలీబుగాడు? నాక్కిమట్కు ఏమ్తో తక్వ? పాటల్పాడ్తాను - నాటకాల్ ఆడ్తాను, మొకంనిండా రంగుపులిమి ... కెమెరాముందు ... నిల్సొబెడితే...అచ్చం రాజబాబులాగ వుండనూ హామా! ఆశకంచేనేదాన్కి...హాల్కీ గెదూ బహుమతులు గెల్చు కుండినాం...

దేఖో జయమ్మా! సిల్లరకొట్టుసెట్టెమ్మ సిల్కాతీసే టప్పుడు...నాక్కీ సుక్కయ్యయేశం కట్టమని సెప్పినాయ్ర్... సుక్కయ్య తెల్సాద్ హామ్మా? సుక్కయ్య...మద్దెరకం...దిసి హాందీ...అరే...క్యామడ్సెహాహానీకి? "సూబు బుల్లెమ్మా. సాడుపిల్లడు...పైనపైన పడుతవంటుడు" [రాగయుక్తంగా

పాడుతూ అభినయించాడు] ఇదీ హమారా దేశం - కరాయు చేసి న్యారు - నాక్కిమున్నరాక...వద్దూకుండిన్యాం- తర్వాత్ యీ పాటికి మంచీపేరు...గాంగాంక్కీ...టాంటాం అయిపొయ్యేది కాదూహాండీ?

నాదీ గొడ్వయిడ్సిపెట్టండి - మడ్సి అన్నతర్వాత ... మన్కి నీతివుండ్వాలహమా - పట్టువుండ్వాల పరువ్వతిచ్చ్యటా నికి...మన్నువుండాలి - ఒద్దునపడి వుండిన్యాం అనుకోండి - ఆగాధంలో మున్గివుండిన్యాం అనుకోండి- ఎంతసేపు వుంటాం? లేచి నిల్చుకోమా? లేగదూడకన్నా స్పీడుగా పరుగుతిచ్చ్య మూహాండీ? పేణంకైకూ పోతాడిహమా? మానంకుట్కె ముందుపోయితీరవల - ఆదిఖాయుం - గుట్టుచప్పుడుగాకుండా జర్గిపోదూవమా? మూడోకంట్కె తెల్సిపోతే... ముగ్గుదర్గి పోదూ? క్యాబోలై? ఏమి చెప్తాకు? రేపొద్దున ఎల్లిపోదాం? ఆరేఅల్లా... ఇంతజరూర్ ఐతే...కైసాకిలహ్మా? ఖుర్మే నాకీ...హాక్కీ...హాక్కీ బోయువుంది - రెక్కల్ [illegible] రెండు కచ్చులున్నాయ్-ఖానాపనాకేలియ్...పైసా కూడబెట్టాల... బత్కెదాన్కె మేత సూపవల? కైసాహాండీ? ఇంత [illegible] బోణీకాలేదు - సంచితెర్వలేదు. గాజుతొడ్గలేదు- గంగిరెద్దు లాగ...గంతతగ్గించుకుని ఖుర్ ఖుర్ కీతిర్గినాను-దిమాక్ కి గ్లి ...రు మాటల్యాపారంతో...మద్దినేలగడ్చిపోయింది- రేఖూ... క్యాలద్కె వమానీకి? తఖరామాటల్ సెప్తే...తల తిప్పియ్యారూ వమా...పెద్దమద్సుల్? వొక్కి నాలికవుంది ... వొక్కి మాట వుంది - బస్-

క్యాబోల్తేహాండీ? క్యాబోల్తు? రెండువందల్...దోసే దోసేయాభియా - ఇప్పూ యిస్తార్? ఖానాపీనా కేలియే...

ఘుర్బానిచ్చి రమ్మంటార్? క్యామడిగినాండీమీకి? క్యామనువు హాండీమీకి? అల్లామీకిదిల్లునిండా మంచితనంపోసినాడు హామా? గుండెల్నిండా అమృతజలం నింపినాడు — అమ్మతోడు జమున్మా! అల్లాతోడు -

సల్లంగా చూసే మాదీ అల్లా...మీకి దోసిలినిండా. మంచి మంచి కోరికలు పోసినవలె - అచ్చా అచ్చా ఆశీర్వాదాలు తలమీద కుమ్మరించవల — [చేత్తో రెండు వంద కాగితాలు అందుకుని...కళ్ళ కద్దుకుని ... లాల్చీ జేబులో దాచుకున్నాడు] వ్వా! వ్వారేవ్వా! మంచి గుణం అల్లా మీకిలోపల వుంచినాడు - ఇట్లాంటి దేవత మొకం చూస్తే... యేసెంవడ్డి?...వరం అడ్గితే...యివ్వడూ హామా అల్లా? నీకిఎవ్వారి? నాకీ ఎవ్వారి? నాదీ ఏవ్వారు? నీదీ ఏవ్వారు? వాక్కి మంచిమాట సెప్పేతల్కి...మనిషి దిరి...రెండువందల్ నాకీ...యిచ్చినార్లు - పట్నం ఎల్లేదాంక తియ్యార్లుగా... నిల్చినార్లు - ఇది అంతా క్యాకాండీ? అల్లాదయ కాదా? ఇలాకనికరం కాదా?

వాక్కి దెబ్బకీ...రెండు పిటల్ అని సామెత యిన్నైదా హామా! అది జర్గితేవల - ముందుబోణి సెయ్యకుండా - కైసా పాండల్లం? అని ... అనుమానం వచ్చింది నాకి - కాని దేఖోవమా!...మీకీ గుండెమట్కూ ... హిమాలయ పర్వతం అంతలావు వుంటాది హాండీ- అమృతోడు- ఇద్దో హామా జరా...అటూ యిటూ నడ్చి సూపండి నాకీ! [ఆమెనడుస్తుంటే...చుట్టూ తిరుగుతూ...తలఎగురవేస్తూ ... కుచ్చుటోపీ ఆడిస్తూ...తమాషాగా ఆనందపడిపోయాడు] అచ్చా- బహుత్ అచ్చా - వ్వా! వ్వా! నాగు రాజునాట్యం చేసి

నట్టు గుండాదివమా - నీదీనద్క - జడ లేదువామా...జడ రెండు భుజాలమద్దెన కద్లాతూంటే ... గుండె ఎగ్రీ ఎగ్రీ పోయిందివాంది - పైటకొంగు - లేదు వామా...నీకి నచ్చి నప్పుడు...తేసి - పైకి ఎత్తింటే...మన్సు ... ఆకాశంమీన వాలిందివామా - సిక్కిన టుక్క తారచాయున్నప్పుడు వాంది... తపిసీలు వస్తే...తలబండికింద పెడ్తాను - అమ్మతోడు -

- భీబోలో జయమ్మా! మన్స ఖుష్ బోలో - బహుత్ ఖుషీ ఖుషీ భాత్ బోలో - ప్రయాణంకెబ్బో? అచ్చా - సుబో...అంటే...రేపు? అబ్బా...నాకితయ్యారే - ఓకన్నో వాంది రాకకోసం...పిల్లిలాగ కూకోని ... ఎదూరి సూస్తా వుంటాను - అహ్హా ఆహా...కల్ కాంక్? - అత్తరుపూసు కోని...అగరుబత్తి ఎలిగించుకోని...ఫల్లాకి కొబ్బరి కాయ... కొటోక్కని...వాదీజోరు లేదూవమా...జోరు...దాన్కి ఏకో ముద్దు పెటోక్కని...టంచనగా ... యాలవరకారం ఓకన్నో వాల్తాను వాంది - రెక్కల్ గటోక్కని రాదూవాంది! మాటతఖరావస్తే ... ఎద్మకాలు సెవ్వ లేదూవామా ... ఎత్తు...బస్ - నమస్తే...[అంటూ సంచీతీసుకుని...చరచరా తమాషాగా నడుచుకుంటూ అక్కడినుండి వెళ్ళిపోయాడు - సన్నని శ్రావ్య సంగీత ధ్వనులతో తెరజారి పడింది.]

—: సమాప్తం :—

బానిసోడు

[ఆ వూరి మధ్యలో అందమైన మేడ. ఆ మేడముందు అస్థిపంజరంలాంటి వుల్లిగాడు నిలబడి వున్నాడు. అతని వయస్సు దాదాపు నలభై నిండాయి. ఎముకల గూటిని కప్పుకున్న శరీరం. ఎప్పుడో ముడతలు పడింది. చిరిగిన అరచేతుల చొక్కా, పైకి ఎగదోసిన పంచె — నెరిసిన వెంట్రుకలలో పెరిగిన గడ్డం, జుట్టు వుల్లిగాడి ఆభరణాలు. అతని మస్తిష్కంలో మెరిసే ఆశ అతన్ని యింకా బ్రతికిస్తుందని చెప్పవచ్చు.]

వుల్లి: వుల్లిగాణ్ని దొరా! గూడెంలో గురవాయ్ తమ్ముణ్ని.

మూడ్రోజుల్నుండి ముద్దైతలేదు బాబూ! మునురు పట్టి. బిడ్డా పాపల్ని ఆకలి కప్పగించింది. పస్తులతో పిల్లలు కడిపోయారు దొరా! గాదె తెరిసేసరికి - నా పెళ్ళాం పిల్లలూ గాలిమేస్తారు బాబూ! జాలి చూసండి. ఆట్టుంటారేం దొరా! పొద్దున్నేదిండగ్గర్నుంచి ఎద్దులాగ, ఎనుబోతులాగ మీ పొలంలోన చాకిరీ చేశాను గందా! చెమటోడ్చి చవిటి చేన్ని నీళ్ళతో కన్నీళ్ళతో తడిపి రాజనాలు పండించి మీ గదిలో నింపింది నేనేగా దొరా!

కూలిచ్చారా? కష్టానికి సరిపడా ఖరీదు కట్టి, కూలి గింజలు అప్పుడే కొలిశారా? అంతేనా దొరా! ఆంతమటుకేనా మీ బాధ్యత? నమ్మి బతుకంతా మీకే అమ్మి రేయీ పగలూ తెలవక, ఎండా వానా ఎరక్క తిండీ తిప్పలూ తినక తమ కొట్టాల్లో పశువుల్లాగ పని చేసే ఈ పుల్లిగాడు మీ యింటి కాపలా కుక్కలాటి వాడు కాదా బాబూ!

అసలు మీ కొట్టాల్లో వుండే గొడ్లుకన్నా తిరిక వుంటాది గానీ - ఈ రెండు కాళ్ళ గొడ్డుకి తిరికే

లేకుండా పండగవాడన్నా ఇంటికాడ వుండకుండా రెక్కలు ముక్కలు చేసుకుంటిని గదండీ !

దొరగారూ ! మీ కాళ్ళకు మొక్కుతాను నేతులెత్తి దణ్ణం బెడతాను శాశ్వతంగా మీ యింటి గుమ్మంలో కాపలా కూకుంటాను ఈ ఒకమాట నా బిడ్డల్ని బతికించండి. పోశెడు నూకలన్నా చెంగులో పొయ్యండి దొరా ! గంజి కాచుకుని తాగుతాను.

నిరుడు కరువొచ్చినప్పుడు పుచ్చుబట్టిన జొన్న గింజలు గూడెంవోళ్ళ కిచ్చారు. వాళ్ళంతా మీ పేరు చెప్పుకుంటూ, రొట్టెముక్కలు జేసుకని బతికి — ఇప్పటిదాకా మీ చేలల్లో పని చేస్తూనే వున్నారుగా దొరా ! అసలు నేను బాకీ పడనే లేదు గదండీ !

ఏమంటారు ? ముప్పెత్తమంటారా ? లేకపోతే మురిగి చావమంటారా ? ఏం బాబూ ! పనోడిమీద యిశోసం లేదా ? ఈ బానిసోడిమీద ఆమాత్రం బాధ్యత లేదా ? అర్ధాకలితో, నిద్ర కళ్ళతో ఆలూ పిల్లలూ అలో లక్ష్మణా అంటూ మీ ఆకుతోటల్ని బాగు జేశానుగా దొరా ! తవ్ర వంటికి మురికిపడితే

నీళ్ళు తోడి సబ్బుతో వళ్ళంతా రుద్ది కండువాతో అద్ది కరమటేంటో కక్కలేసి తమర్ని పందుర్లో బెట్టి కాళ్ళు పట్టి నిద్రపోయేదాకా కాళ్ళ దగ్గరే కాచుకుని కూకున్నానుగా బాబూ !

అవునయ్యా, బానిసోడ్ని ! మీ పాదాల కాడ బతికే బానిసోడ్ని ! అడుగులకు మడుగులొత్తే తొత్తు లాగ, కుక్కలాగ పడివుండే బానిసోడ్ని దొరా ! తమరికి ఆకలై పోద్దని పాసిముఖమన్నా కడక్కుండా అంట్లు తోమి, యిల్లు చిమ్మి, కాఫీ పెట్టి మీ నోటి కందించేదాకా అదూర్దాపడ్డ బానిసోడ్ని బాబూ ! అందుకని కొంగు చాపితే తొంగిచూట్టం లేదా మీరు? కాదూ ? కాదా బాబూ! మరేమిటి నా మీదకసి ? ఎందుకట్టా మౌనంగా వుండిపోయారు ? నా పెద్ద కొడుకును చదివిస్తున్నాననా ? అదేంటి దొరా ? ఆచ్చరం ముక్క తెలవని మాలో వాడొక్కడె పదూ కున్నాడు. కడుపు నాయకట్టుకుని, ఆకలి రోగాని కళ్ళూ చేతులూ ముడేసుకుని కాలీ కాలీ - పేగులు మాడి మాడి యెన్నుపట్టిన పేగాలతో వాడొక్కడ్ని సదివించుకున్నాను దొరా ! బతికక్కరకొస్తాడని వాడి

అక్కరలన్నీ తీర్చి ఆఖరికి వున్న కొంచ్ర నేల మీరాకే అమ్మేసి బియ్యే దాకా నెట్టుకొచ్చాను దొరా! ఈ మెట్టు దాటితే వాడికి వుద్యోగం వస్తుంది. వాడి బతుకేదో వాడే బతుకుతాడు. అదేనా నేను చేసిన తప్పు? అందుకే మీరారు అంతుపట్టించుకోటం లేదా?

ఎందుకని దొరా? అదేమంత తప్పని? కూటికి లేకపోతే కన్నబిడ్డను చదివించుకోగూడదంటారా! మీరా కాళ్ళ దగ్గర పడివుండే బానిసోళ్ళు చదూకోటమే తప్పా?

అర్థమయ్యిండి దొరా! బాగా అర్ధమయ్యింది. ఇంత కాలం నేను చేసిన చాకిరీకి, సేవకి కన్నీళ్ళే ఖరీదని యిప్పుడే తెలిసింది బాబూ!

ఆ మాటనకండి దొరా! వుట్టిన తర్వాత, బట్ట కట్టిన తర్వాత ఈ చేతులు మీరా చాకిరే చేశాయి బాబూ! ఈ వళ్ళంతా మీరా ఉప్పు వులుసు తినే బతికింది. నేనేకాదు దొరా! నా పెళ్ళాం పిల్లలూ కూడ మీరా మాటకే కట్టుబడి, మీరా చాకిరికే యిట్టబడి

యింతకాలం కాలం వెళ్ళబుచ్చాం దొరా! కాదని విచారన్లేదు !

కాకపోతే నా పెద్దకొడుకు ఒక్కడే నా గొడ్డు కాయటలేదు. వాడొక్కడే నా యింటో అంట్లు తోమ లేదు. వాడు ఒక్కడే నా ఎడుగులకు మడుగులొత్త లేదు. అంతేగా బాబూ! అంతేగా?

ఏమంటారు? వాడు పెరిగి పెద్దవాడైతే నా పెద్దరికానికే ఎసరు పెడతాడా? లేదు బాబూ! అటువంటి యధవపనులు వాడెందుకు చేస్తాడు? వాడసలే నోరు లేనివాడు. వదిమందిలోకి వస్తే ఏం మాట్లాడాలో తెలీనివాడు. వాడికి నామీదంటే ఎంతో భక్తి దొరా! ఎంతో ప్రేమ!

అదేంటి దొరా! నారిగ్మాణి! మొగరానికి కట్టేసి పగ్గంతో వళ్ళంతా వాచేలా కొడితే వాడు నోరెత్తాడా? కందిచేలో ఎంకిని మద్దెట్టుకుంటే, దాన్ని సావిట్లోకి పిలిపించి నందేలటవ్వాడే చెరిచి, అవమానించి యీధిలోకి నెట్టేస్తే వాడు నోరెత్తాడా?

అంతదూరం ఎందుకు దొరా! పోలిగాణ్ని ఏం చేశారు? పేణాలు తీశారు – ఆ శవాన్ని కాలవలో తోసేశారు. ఆ మేల నా కొడుకు నోరెత్తాడా? లేదు బాబూ! వాడు గ్యానం కలిగినోడు – పెద్దంతరం, చిన్నంతరం ఎరిగినోడు. అందుకే దొరా! నోరు మూసుకుని వూరుకున్నాడు. ఏమిటీ? వాడు మీటిం గ్‌లు పెడుతున్నాడా? వూళ్ళో కుర్రాళ్ళందరినీ కూడగడుతున్నాడా! కూలిజనాన్ని రెచ్చగొట్టి – సంఘాలు పెడుతున్నాడా? దొరగారూ! వాడసలు మీ జోలికే రాడులే బాబూ! మీ మాక జోక్యం కలిగించుకోడు.

ఏమిటి! వాణ్ని యిప్పుడైనా మీ యింట్లో జీతం పెట్టుకుంటారా? వాడి జీవితాన్ని తాకట్టు పెట్టుకుంటారా? కావాలంటే ఎంతయినా పట్టుకు పొమ్మంటారా? వద్దు బాబు! అంత కోపం మీకొద్దు – అయ్యగోరూ! మీదగ్గరచేసిన బాకీలు కోసం.. మయ్యచేసిన చాకిరీ చాల్లేదు – నేనిప్పటిదాకా చేసిన

ఆ బాకీ తీరలేదుగా దొరా! మళ్ళీ పాతబాకీ బంధానికే కట్టేయమంటారా? వాడి వండంటి బతుకును - కొట్టేత్తామంటారా? లేదు బాబు! అలా జరగటానికి వీల్లేదు.

ఏమిటి? నన్ను పైకి రమ్మంటారా? ఆదేంటి దొరా నేను పైకి రాకముందే - తమరే కిందికొస్తే మంచిది. ఆహ్హా! (అంటూ చెంప చేత్తో సట్టుకున్నాడు - బాధగా మూలుగుతూ) కొట్టండి దొరా! ఇంతకాలం కడుపుకొడితేనే మాట్లాడలేక పోయాను. ఇప్పుడు చెంపమీద కొడితే యింకేం మాట్లాడగలను దొరా! అయ్యాగోరూ! ఆ మాట మాత్రం అనకండి. యింకెంతకాలం సయించమంటారు? ఇంకెన్నాళ్ళు ఈ బానిసబతుకు యీడవమంటారు! లేదు దొరా! నాలో సహనం చచ్చిపోయింది, ఓదార్పులేని జీవితంలో - ఓర్పు లేనేలేదు బాబు!

ఏమంటారు దొరా! వళ్ళు బలిసిందా నాకు కళ్ళు నెత్తిమీదికొచ్చాయా? (నవ్వాడు ఏడుస్తూ) ఎంత మాటన్నారు దొరా! నా గుండెలు చీల్చి

చూడండిదొరా! మీకోసం గుడికట్టి వుంచాను.
హృదయాన్ని ముక్కలు చేసిచూడండిబాబు! ఆ
ముక్కల్లో మీముక్కూ ముఖం వుందో లేదో తెలిసి
పోతుంది దొరా! యిప్పటిదాకా యీ శరీరం మీది-
మీ వుప్పూ పులుసూ తిని బతికింది- తమర్ని బతికిం
చింది. కాని దొరా! యిక నేనూ ఊడిగం చేయలేను.
అబ్బా! (అంటూ ఒళ్ళీ దెంత చేత్తో పట్టుకున్నాడు.
పెద్దగా అరిచి)దొరా! మీరు తొందరపడుతున్నారు?
అసలు నేనే తప్పుచేశానని- చెప్పతీసుకొని దవడవిరాద
కొట్టారు? నోరెత్తడమే తప్పయితే యిక నాలాటి
బక్కచిక్కిన పేదోడు నోరుతెరిచి బతికేదెప్పుడుదొరా?
నేను నాయకుణ్ని కావాలని రాలేదుబాబు! నా
కొడుక్కీ ఆ వుద్దేశ్యం యింతవరకూ లేదు

ఏమిటీ? సగ్గాలు తెచ్చి నన్ను మొగరానికి కట్టి
కాటవలి చేత్తారా? అయినా నోరెత్తగూడదా?
ఎందుకని బాబూ? మీరు మమ్మల్ని బ్రతికించారా
యింతకాలం? గిద్దెడుగింజలు అప్పిచ్చారా? ఆలూ

పిల్లల్ని ఆదరించి కడుపొచ్చినప్పుడు పిడికెడు మెతుకులు పడేశారా? ఎందుకు కొడతారు దొరా?

అవును బాబూ! ఇప్పుడే కళ్ళు తెరిచాను. ఇప్పుడే నా బోటి కూటికి లేనివాడి బతుకు గురించి ఆలోచించాను. ఈ బానిస బతుకు ఎంతకాలం మోయాలో - యింకెంతకాలం మా చెమటతో మీ చేలన్నీ తడిపి, బంగారం పండించి, మిమ్మల్ని బాగుచేసి భవనాలు నిర్మించాలో అర్థంచేసుకున్నాను దొరా!

అందుకే దొరా! ఈ బానిసత్వంనుండి బయటపడి మనిషిలా బతకాలని నిశ్చయించుకున్నాను. ఆగండి-ఆ చెయ్యి దించండి! దించండి ముందు! మళ్ళీ నా చెంపమీద ఆ చెయ్యివాలితే నాలో గడ్డకట్టుకున్న శాంతి-సహనం ఒక్క-వళంగా చిట్లిపోతాయ్! మీ పరువూ మర్యాదా బజారులో పడిపోతయ్ గుర్తుంచుకోండి.

అవునయ్యా! ఎంతకాలం పడివుండమంటావ్! నా తండ్రి చేసిన అప్పులో సగం-వాటా బతికినంతకాలం- బా

డుగ ఎద్దులా చాకిరీ చేశాడు. కాని అప్పు తీరలేదు. ఇంకా పెరిగింది. నేను పెద్దవాణ్నయి ఆ అప్పు తీర్చడానికి బతుకంతా అర్పణచేశాను. అంతేకాదు దొరా! కాసులూ, బిందెలూ, కావడిపెట్టెలూ, ఇనపెట్టెలూ మీ ఇంటికే తోలాను. కనీసం వడ్డీకి చాల్లేదు. మళ్ళీ నా బిడ్డలిద్దర్నీ మీ గొడ్లకాడ బెట్టాను.

అయినా అప్పు తీరలేదు దొరా! అంతంలేని బాకీలకు ఆసాంతందాకా చాకిరీ చేసి కూడు లేక కులసతుల మానాభిమానాలు మార్కెట్‌లో అమ్ముకో వడం నాకిష్టంలేదు. అందుకే పోతున్నా - మీ యింట్లోంచి వెనక్కి పోతున్నా - తరతరాల బానిసత్వంనుండి బయటికి పోతున్నా. అబ్బ! (ప్రాణం సుడిపడినట్లు బొలికలు తిరిగిపోయాడు. ఆ యాసంగా మూలుగుతూ మళ్ళీ మామూలుగా నిలబడిపోయాడు) దొరా! కొరడాలతో కొట్టి ఎన్ని అవమానం చేసినా యిక మీ ఆడుగులకు మడుగులొత్తే కాలం గతించింది బాబూ! కాలంమారింది. చట్టంమారింది. మీలాంటి భూస్వాముల దౌర్జన్యాలు అరికట్టి, హింసాకాండలు ధ్వంసంచేసి - నిరుపేదల కన్నీళ్ళు

తుడవటానికి ప్రభుత్వం అండగా వుందిదొరా! నిరాశ్రయులయిన మా గూడెం వారికి - ఆశ్రయం కలిగించి అంతో యింతో అప్పిచ్చి - స్వయంకృత జీవనానికి, సహాయపడటానికి ప్రభుత్వం ముందు కొచ్చింది.

యిక మీా దోపిడిలు సాగవు - దౌర్జన్యాలు అంత కన్నా సాగవు - తరతరాల బానిస బాధలకు కట్టుబడి, మీా యెత్తులకు పట్టుబడి - జీవితాలనే మీాకు అంకితం చేసిన నిర్భాగ్యులకు - నిజంగా చేయూతగా ప్రభుత్వం నిలబడింది దొరా! ఈ చీకటి జీవితాల మీాద వెన్నెల కురిపించి వెలిగించాలని ప్రభుత్వం యెన్నో ప్రయత్నాలు చేస్తుంది.

యిక మేము బానిసలుగా పడివుండలేం. చట్టం మారింది. కష్టాలను గుర్తించింది. పేదవాడలన్నీ నందనవనాలు చేస్తుంది — చేతివృత్తులు మరిచి - మీా చేతుల్లో శ్రమజేసిన కష్టజీవులకు మళ్ళీ చేతి వృత్తులు చేయించడానికి లక్షలు డబ్బు ఋణాలు యిస్తోంది.

మేము అటే వెళతాం - అక్కడే చేతులు చావు తాం - వారిచ్చే డబ్బుతో నీతిగా పనిచేసి - కాస్త నిలకడగా డబ్బు కూడబెట్టి - వేళకింత కూడుతిని - బిడ్డల్ని బతికించుకుంటాం - ఏమిటీ? మీ చాకిరీ ఎవరు చేయాలనా? అసలు మేము పుట్టింది ... మీ చాకిరీ చేయడానికేనా? మీ గుడ్డలుతకడానికీ, మీ బిడ్డల్ని ఎత్తుకోడానికీ, మీ అంట్లు తోమడానికేనా?

లేదుదొరా! ఇక ఆలా జరగటానికి వీల్లేదు. మీ గాదికింద బతికే పందికొక్కులే నయం. మా కన్నా యింటిముందు కావలాగాచే కుక్కలే నయం మా కన్నా మీ సావిట్లో పచ్చగడ్డి మేసే గొడ్లే నయం. మాకన్నా వాటికి వేళకింత కూడుంది- నీడుంది- కాస్త విశ్రాంతివుంది. కాని దొరా! మేమూ మనుసులం- చీమూ నెత్తురూవున్న మనుసులం. మంచీ చెడూ తెలిసిన మనుసులం. సాటిమనిషికి సాయపడి, ఆకలంటేజాలిపడి, కడుపులోదయినా తీసి యింత పెట్టగలిగే సహనం, సానుభూతి వున్న మనుసులం దొరా!

అయినా మాకు విశ్రాంతి లేదు. క్షణంతీరిక లేదు. కట్టుకోడానికి బట్టలేదు. వుండానికి నీడలేదు– బాబు! కలవారింటి ఆడవాళ్ళు కట్టిపారేసిన పాతచీరల్లో – మానాన్ని, సిగ్గునూ దాచుకొంటున్నాం దొరా! చచ్చిన రోజుకూడా కొత్త గుడ్డకు నోచుకోలేని యీదవ బతుకు బతుకుతున్నాం దొరా! యింతకాలం తమరుతిని, విసిరి, వీధిలో పడేసిన విస్తళ్ళలో మిగిలిన మెతుకుల కోసం కొట్లాడుకుంటున్నాం దొరా! యిప్పటిదాకా.

అందుకే దొరా! మాకీ బతుకొద్దు. బానిసత్వంతో నలిగిపోయే బతుకు వద్దేవద్దు. శాస్త్ర ప్రభుత్వం విసురుతున్న గాలిపీల్చుకుంటాం. అయ్యాగోరూ ... యిక మీపని మీరే చేసుకోండి. మీదారి మీరే చూసుకోండి– మీ చాకిరీ మీరే చేసుకోండి.

ఏమిటీ! ప్రభుత్వం మీకు అండగావుంటుందా? లేదుబాబు! భూస్వాముల దౌర్జన్యాలకు ప్రభుత్వం ఎప్పుడూ సాయపడదు దొరా! మీ అహంకారాలను అణిచే అదునొచ్చిందిబాబు! మీ అకృత్యాలను, అమానుషాలను అంతంచేయడమే ప్రభుత్వ లక్ష్యం.

దొరా! అదిగో గూడెంలో జనం కట్టకట్టుకొని వచ్చేశారు దొరా అవునయ్యా! వాళ్ళకందరికీ నాయకుడు నాకొడుకే! వాళ్ళు తలుచుకుంటే మీ యింటిగుమ్మాలు విరిచేస్తారు. ఈ మేడల్లో పేర్చిన ఇటుకల్లో వీళ్ళందరి చెమట, శక్తి వున్నాయ్ దొరా! కోపంవచ్చి వాళ్ళు పిడికిలి బిగిస్తే వునాదులు కదలి పోతయ్ దొరా! అవుసరమైతే సమాధులు కూడా కడతారు బాబూ!

దొరా! వాళ్ళను ఆపండి మీరా మనసు మార్చుకోండి. క్షమాపణ చెప్పుకోండి. లేకపోతే మీరా నిరంకుశత్వం నిర్మూలన చేయకుండా తిరిగి వెళ్ళరు దొరా!

ఏమంటారు? పోలీసులకు ఫోన్ చేశారా? చేయండి దొరా! తెగించి యిక్కడిదాకా వచ్చిన గూడెంలో జనం గుండెలయినా అప్పగించి న్యాయానికి ఎదురు నిల్చి పోరాడుతారు బాబూ!

ఇక మీరా పెద్దరికాన్ని క్షమించే ఓపిక మా జనానికి లేదు. మీరా పెత్తనం పెడత్రోవలు పట్టిస్తుంటే చూస్తూ ప్రభుత్వం కూడా వూరుకోదు దొరా! తగిన

చర్య తీసుకుంటుంది. సమయం దొరకగానే-సందర్భం కలిసి రాగానే మీ అంతు చూస్తారు. అంతే బాబూ! అంతే !

ఒక్కటి మాత్రం గుర్తుంచుకోండి !

భారతీయులెప్పుడూ బానిసలు కానే కారుదొరా ! బానిస బంధాలు తెంచుకొని బయట పడిన భారతీయు లంతా మీ బండారం బయటపెడతారు. స్వతంత్ర జీవనంసాగిస్తారు. స్వజాతి గౌరవాన్ని నిల్పుకుంటారు దొరా ! నిల్పుకుంటారు. (అంటూ వడివడిగా అడుగులువేసుకుంటూ అక్కడినుండి వెళ్ళిపోయాడు)

[తెర జారును]

విప్లవ కారుడు

[మాసిన బట్టలు, పెరిగిన జుట్టు, మస్తిష్కంలో ముసిరే ఆలోచనలు, ప్రస్ఫుటంగా ముఖంలో కనిపించే దృఢ నిశ్చయం అతని ఆభరణాలు. ఎవరో అతణ్ని నెడితే క్రింద పడిపోయాడు. తిరిగి లేని శక్తిని కూడగట్టుకొని మెల్లగా లేచాడు]

విప్ల : అవునూ. అవునూ. అవును ఎన్నిసార్లు చెప్పాలి మీకు? నేనోగమ్యాన్ని - అదీ తెలీదా? దేశ పురోభివృద్ధికి పునాదిని. చైతన్య స్రవంతిని. అంటే విప్లవ

కారణాన్ని. సమైక్యత ఆశించేవాణ్ని, సమసమాజ స్థాపనకై తపించేవాణ్ని- మార్పు కావాలి. దేశ ప్రగతికి, ప్రయోజనానికి మార్పు మొదటిమెట్టు అందుకే నన్నిక్కడకు తీసుకొచ్చారా? (నవ్వాడు హాస్యం పెదాలమీద లాస్యం చేసేలా.)

రేయ్! అహంకారం పెదాలకు పూసుకొని- అధికారుల్ని మీ ఇరికాళ్ళకింద పెట్టుకొని సాటి మనుషుల్ని చైతన్య రహితుల్ని చేసే మీ దౌర్భాగ్యం యిక ముక్కలైపోతుంది.

అబ్బా! (ఎవరో కొట్టినట్లు చేయి చెంప మీద పెట్టుకున్నాడు నీళ్ళునిండిన కళ్ళతో) కొట్టరా- కొట్టు- మరో చెంప మిగిలేవుంది. కొట్టు- నువ్వుకొట్టే ఒక్కొక్క దెబ్బ భరతమాత నడిగుండెల మీద తగిలీ- తగిలీ- హృదయంలో ఆరనిజ్వాలలు రగిలీ- రగిలీ- ఇప్పటికే నీరశించి కన్నీళ్ళు కార్చి కార్చి-మీ నిరంకుశపాలన నిర్మూలన చేయాలని కుమిలిపోతుంది చూడరా- చూడు.

అవును నీకు జాలిలేదు, దయలేదు, దాక్షిణ్యం లేదు. ఆత్మీయత అంతకన్నా లేదు.

ఏమిటీ ! కాల్చేస్తావా? కాల్చరా కాల్చు-తుపాకితూటాలకు భయపడే పిరికగుండె కాదురా నాది. ఈ గుండెల్లో ఆరనిమంటలున్నాయి ఈ కన్నులలో ఎర్రనిజ్వాలలున్నాయి. ఈ హృదయంలో తీరనిపగ, ప్రతీకారం ప్రజ్వరిల్లుతున్నాయి. ఎందుకో తెలిదా నీకు? మాకు జరిగిన అన్యాయం ఏమిటో ఎరగవా నువ్వు?

అవును. కడుపునిండిన వాడికి కన్నీటికథ అర్థం కాదు. ఒకసారి కళ్ళుతెరిచి ఇటుచూడు. తిండిలేని తెలుగుజాతి బిడ్డల్ని చూడు. సిగ్గునీ రొమ్ముల్నీ కప్పుకునేందుకు బెత్తెడుగుడ్డకూడా పసిబిడ్డల్ని అడ్డం పెట్టుకున్న ఆడపడుచుల్ని చూడు. తాగటానికి తల్లి రొమ్ముల్లో పాలుకరువై - అరిచీ అరిచీ గొంతెండి చంకల్లోనే ప్రాణాలు విడుస్తున్న పసిగుడ్డుల్ని చూడు.

గోడలకు బదులు గోతాలడ్డు కట్టుకొని- కన్నీటి కాపురాలు చేస్తున్న కష్టజీవుల దౌర్భాగ్యం చూడు.

ఏమిటి? అదంతా వాళ్ళకర్మా? వాళ్ళంతా తెలుగువారు కారా? కూడు, గుడ్డ, నీరూ సమంగా అనుభవించే అదృష్టం వాళ్ళకులేదా? నరనరాల

రాపిడి- తరతరాల దోపిడి- ఏమిటి అని అడిగే వాళ్ళు కూడా లేదా? ఎందుకు లేదు?

దేశసంపద ఏ ఒక్కడి స్వంతం కాదు. ప్రజా స్వామ్య పాలనలో, ప్రగతిపథంలో ప్రతి మనిషి సమైక్యతకు, సమసమాజ నిర్మాణానికి పూనుకోవడం తప్పు కానే కాదు- చరిత్ర చెప్పిన నగ్న సత్యాలను యుగయుగాల నుండి ఉక్కుపాదాలతో తొక్కేస్తున్న మీ నిరంకుశత్వాన్ని నిలువునా పాతెయ్యడమే నా లక్ష్యం. అలక్ష్యం చేసి - భారతీయుల్ని బానిసలుగానే బతుక్కమని శాసించే మీ అమానుషాలు అణచివేయడమే నా సిద్ధాంతం.

రేయీ, పగలూ మరచి, ఆలూ, పిల్లల్ని విడిచి చెమటోడ్చి, చాకిరీచేసి, సువర్ణ రాసులు పండించి, మీ గాదెలు నిండించి కూటికోసం రైతుకూలీలు కులసతుల శీలాలు, మాంగల్యాలు తాకట్టు పెట్టుకోవాలా?

ఏమిటీ న్యాయం? నగలూ, నా జూకాలూ, మెట్టెలూ, ఇనప్పెట్టెలూ ఇదివరకే మార్వాడీ షాపులలో తాకట్టుపెట్టి మిగిలివున్న పశువులం కూడా మార్కెట్‌లో అమ్ముకోడానికి సిద్ధమైన శ్రమజీవుల్ని ఆదుకునే అవసరం మీకు లేదా? వర కట్నాలకు

ప్రభుత్వాన్ని కుదువబెట్టి కులుకుతూ కూర్చున్న మీకు ఎదుటి వాళ్ళ బాధలేం తెలుస్తాయి?

8

ఈ దేశం మాది. ఈ సంపద మాది. ఈ ప్రకృతిలో పండే ప్రతివస్తువూ, ప్రతిమనిషీ అనుభవించే హక్కుంది. గాలి, నీరూ- నీడా సమంగా అనుభవించే అర్హత అందరికీవుండాలి. కాదనే హక్కు నీకుగానీ, ఏచట్టానికిగానీ లేదు.

మేమూ మనుషులమే! మాలోనూ రక్తమే ప్రవహిస్తూవుంది. అయితే మేము మునుపటిలా లేము కాళ్ళూ, చేతులూ ముడేసుకొని మీరంతా మాలాలన కూర్చుంటే మా ముసలివాళ్ళు మీ ముంగిటకొచ్చి కళ్ళాపిచల్లి, ముగ్గులు అల్లి, నీళ్ళు తోడి, కాళ్ళు పట్టి, మీరు పడుకోవడానికి పరమటిళ్ళలో పట్టె మంచాలమీద పక్కలు పరిచి జోలపాడి జోకొట్టే కాలం గతించింది.

ఇది ప్రజాస్వామ్యం. ప్రజల క్షేమాన్నే ప్రతినిధుల కర్తవ్యం. అందుకే అధికారం మీ చేతిలో పెట్టింది. అందుకే అగ్రస్థానాలు మీకప్పగించింది. అధికార పీఠాలమీద దొర్లడానికి అవి మీ స్వంతాలు కావు. ఇంతకాలం మేము క్షమించాం. సహించాం. ఇకకూడదు.

అంతేకాదు... సేవ, చాకిరీ, బానిసత్వం, వూడిగం చేశాం మీకు. ఇ(స్త్రీ)మడతలు చెరగని చొక్కాల్లో యింకా బొ(ర్రలు పెంచుకుంటూవుంటే మీ చిరు సవ్వులకు మా జీవితాలను శాశ్వతంగా అర్పణ చేశాం. అందుకు మీరు మాకు చేసిందేమిటి? మిగిల్చిందేమిటి? బరువు బ్రతుకులు, ఆకలికడుపులు! (వశ్వాదు హేళనగా. కోపంగా) పిచ్చివాడా! అన్నదాతల్ని ఆక్షేపించకు! మిమ్మల్ని కుబేరుల్ని చేసిన కూలీలను చులకనగా చూడకు!

"ఏమిటీ? నీ భవిష్యత్తును బంగారంచేసింది కార్మికులూ, ధార్మికులూ కారా? ఒక్క పూట రైతు నాగలి పట్టకపోతే, చెమటతో నేల తడవకపోతే మీ ఆడంబరాలు బయటపడతాయిరా! ఒక్కరోజు కార్మికుడు తన కన్నీళ్ళ ఫ్యాక్టరీల్లో కళ్ళాపిగా చల్లకపోతే యజమానులు ఏమౌతారో తెలిసిపోతుందిరా! ఒక్క గంట కష్టజీవి చీపురు చేతబట్టి వీధులు బాగు చేయకపోతే మీ జీవితాలకే మురికి పడుతుంది — మునుగుపడుతుంది.

అబ్బా (అంటూ క్రింద పడి మళ్ళీ తేరుకుని మెల్లగా లేచాడు) మీ నిరంకుశపాలక నిర్మూలన

కానిదే నాలాంటి నిర్భాగ్యులకు నిలువ నీడ ఉండదు. ఈ అత్యాచారాలూ, అమానుషాలూ సహించి - క్షమించినంతకాలం మాకీ చెంపదెబ్బలూ, చెప్పు దెబ్బలూ తప్పవు.

ఏమిటీ? నేను అసహాయుణ్నా? అండలేని తిండి లేనివాణ్నా? ఒరేయ్! నరోత్తమారి నీ చేయి పైకి లేస్తే వందలాది ప్రజలచేతులు ఈ వీపులమీద పడతాయ్! గుర్తుంచుకో -- నవ్వు - యింకా పెద్దగా నవ్వు - ఆకాశం బద్దలయ్యేంత పెద్దగా నవ్వు. దిక్కులు పిక్కటిల్లేలా నవ్వు - నవ్వి నవ్వి పెదాలకడి అరి మూతబడిపోతాయి.

అవును. నాది ప్రేలాపన. ఇది మీరు చేసే ఆరోపణ. అంతేకదూ? నేను విసిరే నిప్పుల నిజాలు మీ యిజాలను కాల్చి బూడిద చేస్తాయని భుజాలు తడుముకుంటున్న నీకు నీతి, నిజాయితీ లేదు.

ఆగు అడుగు ముందుకు వేస్తే నీ ఆఖరి క్షణాలు చూస్తావ్! గొంతెత్తి నేను ఒక కేక వేస్తే లక్ష గొంతులు పలుకుతాయి. నీ లక్క మేడల్ని ముక్కలు చేస్తాయి.

ఏమిటి? సీకు లాఠీలూ, లాకప్ లూ, సంకెళ్ళూ జైళ్ళూ అండగా వుంటాయా? అధికారాన్ని అమాయక ప్రజలమీద ప్రయోగించి అంతం చేస్తారా?

అయితే రండి. ముందుకు రండి. ధైర్యముంటే, దమ్ముంటే దగ్గరకు రండి. చేయి చేసుకుంటే విరా దౌష్ట్యాలూ, దౌర్జన్యాలు విరిచేసి - మిమ్మల్ని నడి బజార్లో నిలబెయ్యడానికి, నిగ్గదియ్యడానికి నిలువునా కడిగెయ్యడానికి వేలాది కార్మికులూ, కష్టజీవులూ — ఆరుగో విరా యింటి గుమ్మంలో.

అవును. నేను సత్యాన్ని! సమైక్యతకూ, సమ సమాజ స్థాపనకు నేనో గమ్యాన్ని, విప్లవాన్ని! ఇది నా భావాల భవనం. (తన గుండెలు చూపాడు) ఇక్కడ నిరాశ్రయులకు నీడుంది. ఇది నా ఆలోచనల అరణ్యం. ఇక్కడ మనుషులకే కాదు, మృగాల కూడా చోటుంది. ఇది నా ఆవేదనల అగాధం. పడిపోయే వారికి చేయూత దొరుకుతుందిక్కడ.

అందుకే ప్రజలు నన్ను వెంబడించారు: ఆకలితో నకనకలాడే నవతరం నా లక్ష్యాలకు వూపిరిపోసింది.

ఇది కన్నీటి కాసారం ఊహాల వ్యూహాలు. ఇక్కడ ప్రజా శ్రేయస్సు మొగ్గలు తొడుక్కుంటుంది. ఆ శాంతి గులాబీలను రేకులు విరగకముందే నా సోదరులకు పంచి పెడతాను. అప్పటిదాకా బ్రతుకనివ్వరా నన్ను.

ఓరేయ్! చావుకు భయపడి మీ చాదస్తాను క్షమించి యింకా యీ దేశ ప్రజల్ని అన్యాయం చెయ్యలేను. నా గత్యంలో ప్రజాస్వామ్యం వుంది. అది విరజాజిలా వికసించి గుబాళిస్తుంది కూడ, ఆ పరిమళాలు పీల్చడానికీ, మీ ఆడంబరాలను కాల్చడానికీ, అకృత్యాలను కూల్చడానికీ యువతరం కళ్ళు తెరిచింది మీ కళ్ళు తెరిపిస్తుంది.

ఏమిటీ! గుండెల్లో అధికారపు అంకుశాలు గుచ్చుతారా? నాకు తెలుసు. మీ రెంత నీచానికయినా దిగజారుతారని.

కాకపోతే ఏమిటి? మంచినీ, మానవతనూ, శాంతినీ, సౌభాగ్యాన్ని సమాజంలో పండించాలనీ, మీ గొంతుల్లో నిండించాలని కలలుగన్న మహానీయులు ఎందరో యిదివరకే బలై పోయారు. నికృ

ష్టవు చావుకు గురయ్యారు. అనాదినుండీ మీ అత్యాచారాలకు అంతం లేకుండా పోయింది.

ఇంకా ఏం చేయాలి? ఏసును శిలువ వేశారు. గాంధీని కాల్చేశారు. మంచివాళ్ళ నెందరినో వంచనతో వధ చేశారు. ఇది సత్యం కాదా? ఎందుక్కాను?

అవును. మీరే... మీలాంటి పెద్దలే అధికార మదంతో త్రివ్విన అగాధాలే యివి. అదూకీ లేకుండా పడవేసిన అగ్నిగుండాలే యివి. శాంతి సమైక్యత బోధించాలని తపించడమే నా నేరం అయితే దానికి శిక్ష, చిత్రహింసలూ, మారణ హోమాలు, మానభంగాలు - ఇది మీ రాజరికం, పెద్దరికం, కసాయితనం.

కాని ప్రజాసమూహం ప్రవాహంలా పొరలింది కదిలింది. అది మీ లోగిళ్ళనూ, నిరంకుశ పాలనా సంకెళ్ళనూ ఉరికాళ్ళనూ బూడిదచేస్తాయి.

ఏమిటి? ప్రజలు ఎవరా? ఎరగనే ఎరగరా మీరు? మొన్నటిదాకా ఇంటింటికీ తిరిగి బిచ్చగాళ్ళలా చేతులు జాపి దేహీ అని మొక్కితే పవిత్రమైన ఓట్లు దానం చేశారే- వాళ్ళు ప్రజలు. అధికారపీఠాలను మీ

కప్పగించి వాటిమీద మిమ్మల్ని ప్రతిష్ఠింపజేసి అడుగులకు మొకుగులొత్తుతూ తొత్తుల్లా, కుక్కల్లా మీ గుమ్మాలముందు పడివున్నారే - వాళ్ళు ప్రజలు.

వాళ్ళ దయాభిక్షతోనే యింతకాలం మీరు దర్జాగా బ్రతికారు, దర్పంగా జీవించారు. వాళ్ళ సానుభూతి, సహకారాలే మీ కొండలనిండా పూల తోరాలై భగవంతుడిచ్చిన వరాలుగా మీ జీవితాలను వెలిగించాయి కూడ.

మధువులతో పెదాలు తడపుకుంటూ మగువలతో నరదాల వరదాల చాటున సరసాల భాగోతం సాగిస్తున్న మీ ఆటలు యిక సాగవు. కల్లబొల్లి మాటలు యిక చెల్లవు.

రండి - నాలో పిరికి గుండెలు లేవసీ, అహింసా నియమాల, శాంతి సహనాల బండలు అవి యిదివరకే చెప్పాను. వాటిని పగుల గొట్టడానికి ఏ చట్టానికి, శాసనానికి హక్కు లేదు

అబ్బా! (అంటూ జుట్టు చేత్తో పట్టుకొని - కారుతున్న రక్తంతో తడిసిన చేతులు చూసుకుంటూ - పడబోయి - తమాయించుకుని బాధగా మూలుగుతూ తేరిపార చూశాడు వాళ్ళ వంక) కమ్మని కలల్ని

కసాయితనంతో కాల్చివేశారా? మారిన చట్టంతో మారణహోమాలు సాగించే మీలాంటి మానవ మృగాలకు ఈ సంఘంలో యింక మంచిపిళ్ళు కూడా పుట్టవురా నీచుడా!

ఒరేయ్! పెత్తందారీ! సత్యాన్ని సజీవంగా దహనం చేసే- మీ పెద్దరికం మా కొద్దని చెప్పడానికి వచ్చిన విప్లవ సోదరుల్ని ఒక్కసారి చూడరా! వ్యక్తిని పతితను చేసిన మీ అప్రయోజకత్వం అక్కర్లేదని- మీ గుండెల్లో చైతన్య జ్యోతులు వెలిగించడానికి- నిద్రాహారాలు లేని నినాదాలతో యువతరం వచ్చింది చూడ్రా!

అదుగో యువరక్తం పొంగే భావితరాల పౌరులు, భారతీయులు. ఇంతకాలం బానిసలుగానే పడివుండి- ఉడికిపోతున్న ప్రకోపాలను పిడికిళ్ళలో బిగించి కార్యదీక్షను కళ్ళల్లో ఎర్రబడి దీపాలు చేసుకొని గుండెల నిండా ప్రతీకార జ్వాల రగిలించుకొని- వచ్చారు. చూడ్రా!

అంతేకాదురా, అంతేకాదు. మీ కసాయి తుపాకీ తూటాలకు చిందిన రక్తంతో తడిసిన నేల ఎర్రని కిరణాలను వెదజల్లుతుంది. నా నెత్తురు గడ్డకట్టిన తెలంగు

గడ్డలో ఎంతమంది ఎర్రసూరీడులు ఉద్భవిస్తారో చూడు.

ఆ ఉదయ కిరణాలన్నీ ఉజ్వలమై, జ్వలిత జ్వాలలై ఆకాశందాకా ఎగసే మంటలై నీ గుండెలలోతుల్లో పేరుకు పోయిన స్వార్థపు దిబ్బవు రాళ్ళను కసితో కాల్చి మసి చేస్తాయిరా- నీ కళ్ళు తెరిపిస్తాయి.

ఒరేయ్ ! చైతన్య స్రవంతిలో మునిగి నముజ్వల కాంతిని ముఖాలకు పులుముకొని నీలో అలుము కున్న చీకటిని చీల్చడానికి ముందుకొచ్చే నవతరానికి హద్దులులేవు ఆడ్డంకులులేవు. వాళ్ళకు క్షమాపణ చెప్పుకోండి.

ఏమిటి? వాళ్ళంతా బానిసలు గానే పడివుండాలా వీల్లేను. ఈ దేశంలో భారతీయులు యింకా బానిస లుగా జీవించడానికి వీల్లేను. నవశక్తిని పుంజుకొని యువరక్తం పొంగులువారుతున్న నా సోదరులు నీ కర్మశత్యాలకూ, కాలుష్యాలకు బలికావడానికి వీల్లేదు. అభివృద్ధిని అగాధంలో పడవేసిన నీ నడమంత్రపుసిరినీ, రాజకీయ యంత్రాంగాన్ని మార్చి మతమల్లెల మాధుర్యాన్ని చిరుజల్లులుగా చల్లడానికి

సమైక్యంగా వచ్చిన శాంతిబిడ్డల్ని అంతం చేయడానికి వీల్లేదు.

అరుగో! వచ్చేస్తున్నారు. గొడ్డళ్ళతో, కొడవళ్లతో కత్తులతో కళ్ళనిండా కరుడుగట్టిన నెత్తురుతో నా తమ్ముళ్ళంతా వచ్చేస్తున్నారు.

ఏంచేస్తారా? మీ గుమ్మాలముందు కూర్చున్న మృత్యువును మీపైకి ఉసిగొలిపి, మీ పునాదుల మీదే సమాధులు కడతారు.

యువకుల్లారా ఆగండి. నేను చావడంలేదు. సత్యం- దేశసంస్కృతి ఎప్పుడూ చావదు- చావకూడదు. అందుకే పెద్దరికం పేరుతో ప్రజల్ని పెడత్రోవ పట్టిస్తున్న ఈ స్వార్థపరుల హృదయాలను మంచితనంతో పండించండి. శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరిసేలా సహనమూ, చైతన్యమూ నూరిపోయండి వద్దు బాబూ- వద్దు- కసాయితనం మనకొద్దు. నేనొక్కణ్ణే కన్నుమూస్తే లక్షలమంది మీరున్నారు. ఇన్నాళ్ళూ నా చేతిలో వెలిగిన భవితవ్యం ఇక మీరు భరించండి. దాన్ని దేదీప్యమానం చేసి

ఆకాశందాకా ఎగురవేసి- విశాల విశ్వ వీథులలో చిగురింపజేయండి చీకటినిండిన యీ పెద్దమనుషుల స్వార్థపుగుండెల్ని- చైతన్యంతో కరిగించండి. సమైక్యతనూ, శాంతినీ, దేదీప్యమానం చేసి- దేశసంప్రదాయాల మీద వెలిగించండి. చట్టంమారినా యింకా మారని ఈ మనుష్యుల్లో- మంచినీ, మానవతనూ నింపండి- ప్రగతికి, ప్రయోజనానికి పునాదులు వేయండి. పీడితప్రజల కానిన శృంఖలాలు తెంచి, ఆత్మీయతను పెంచే సమసమాజ స్థాపనచేయండి. అదే నా లక్ష్యం. అదే నా ఆశయం. అమ్మా! భరతమాతా! యింకెంతకాలం యీ నిరంకుశాధిపతులకు పవిత్రశీలాన్ని తాకట్టు పెడతావు తల్లీ! శరీరం కుళ్ళి, వయసుమళ్ళి దిగుళ్ళు గుండెల్లో గోరీలు కట్టుకున్నా- కన్నీళ్ళుదిగమింగుతావమ్మా? నీ ముద్దు బిడ్డల ప్రాణాలు- యీ మూర్ఖుల దౌర్జన్యాలకు దహించిపోతుంటే- ఇంకా క్షమించి ఉరుకుంటావా తల్లీ? నిన్ను పతితనుచేసి- నిత్యనూతనంగా నీతో సరసాలాడే ఈ దురహంకారుల దౌష్ట్యాలనువిరిచివేయడానికి ముందుకొచ్చిన యీ శాంతిపోరుల్ని- చేయి

చాచిదీవించుతల్లీ! స్వాతంత్ర్యాన్ని, సమభావాన్ని సమాధి చేస్తున్న యీ స్వార్థపరుల్ని విప్లవఖడ్గాలతో తెగనరకడానికి ధయిర్యాన్ని, మనస్థయిర్యాన్ని ప్రసాదించు తల్లీ! విప్లవం వర్ధిల్లాలి, విప్లవం వర్ధిల్లాలి!

(అంటూ క్రిందపడి చనిపోయాడు.)

[తెర జారును]

ACC NO. ~~9449~~ 9429

మరో దేవదాసు

04.11.00 8944-8132
GIAR

[ఒక అందమైన మేడముందు ఆవరణలో దేవదాసు తాగుతూ వుంటాడు. అక్కడ గ్లాసులుగానీ, తిను పదార్థాలుగానీ ఏమీలేవు, చేతిలో బాటిల్ తప్ప. ఎదురుపక్కన నిషాకళ్ళతో ఒకసారి గోడకమర్చిన శంకరేశ్వరస్వామి పటం వేపు చూశాడు. నిసమ్ముడై దగ్గరకు నడిచాడు తూలుతూ.]

దేవ : నమస్కారం దేవుడుగారూ! ఏమిటి అలా చిక్కిపోయారు? మిమ్మల్ని చీకటిగదిలో బంధించి పాలూ, పంచదార నైవేద్యాలు మెక్కుతున్న పూజార్లు ఎంత దయమాలిన వాళ్ళో నాకు తెలుసు సార్! (నవ్వాడు)

అయ్యా దేవుడుగారూ! మీరు పుచ్చుకున్నారా ఏమిటి? మత్తుగా మాట్లాడుతున్నారు? లేదుసార్! పంగనామాలు లేకపోతే పరమాత్ముడికీ, పైటచెంగు వేసుకోకపోతే వధువుదానికీ, ఈపరమావధం పుచ్చుకోకపోతే మగపురుషుడికీ అందం ఏముంటుందిసార్?

ఏమంటున్నారూ? దీనిరుచి మీకు తెలీదా? పూజార్లు పుచ్చుకొని పళ్ళు మరచి పాకీళ్ళలోనే నిద్రపోతున్నారా? పళ్ళు, ఫలహారాలు కూడా మీకు వాసనచూడడం లేదా? ంతేసార్! యాకరాలెకరాలు మాన్యం మీపేర వాళ్ళ చేతులలో పెడితే... వచ్చేఆదాయంతో ఆనంద డోలికల్లో తూలుతూ, తాగుతూ పాపం మీకు పాతపీలికలే మిగిల్చారు. ఏంచేస్తారు మీరు? నోరు లేదుగా.

ఆగండి... కాస్త పెదాలు తడుపుకున్న తర్వాత మాట్లాడుకుందాం. (అంటూ బాటిల్ మళ్ళీ ఎత్తి పట్టి గటగటా తాగేశాడు, పెదాలు తుడుచుకుంటున్నాడు. ఇంతలో ఎవరోవస్తూ అతన్ని తాకితే ... చేతిలో వున్న బాటిల్ క్రిందపడింది - (దిగాలుపోయి దిక్కులు చూస్తాడు) ఈ మధుభాండాన్ని ఎవరు ఇలా నట్టిపాలు చేసింది? (అంటూ కూర్చుని ముక్క

లు వేరాడు) ఎందుకిలా మధుభాండాన్ని మట్టిపాలు చేసింది? ఎవర్నువ్వు? (అంటూ కోపంగా లేచాడు.) మాట్లాడవేం? ఎవర్నువ్వు? సుధ... మధురమైన పేరు. వారి మధువులాంటి పేరు. ఏహృదయాన్ని పగల గొట్టి వచ్చావిక్కడికి? ఏమిటీ! ఒక రౌడీ వెధవ నిన్ను తరుముకొస్తున్నాడా? (పెద్దగా నిషాగా నవ్వాడు.)

మరి పచ్చితాగుబోతు చాటుకొచ్చావేం? నా మీద నమ్మకం వుందానీకు! అసలు నామీద నాకు నమ్మకంవుండాలిగా? ఆల్ రైట్! నిన్ను కాపాడు తాను. నాగుండెలో పెట్టుకొని కాపాడుతాను. నిన్ని ఒక్క రాత్రికి కంటికిరెప్పలా కాపాడుతాను. మేడ మీద నాగది ఖాళీగావుంది. వెళ్ళి పడుకో! చిత్ర నుగా మనిషిని నమ్మి, మనసును అనుభవించే మను షులంటే నాకు పరమ అసహ్యం అని- (నవ్వాడు) ఇంట్లో ఎవరూ లేరు- లక్షలకు తరగని ఆస్తి- ఈ లక్క మేడకూ నేనొక్కడ్నే నౌకరుణ్ని- జాము పొద్దు పోయిన తర్వాత పంచవన్నెల రామచిలుకలు పక్కన నవ్వుకుంటూ పక్కమీద చేరతాయి. ఇష్టమైనంత సేపూ యీ మగపురుగుతో ఆడుకుంటాయి. యిచ్చి నంత పుచ్చుకొని జారుకుంటాయి.

అవును రసికుణ్ని, శృంగార పురుషుణ్ని, నిలువెల్లా విషానిండిన వాణ్ని మాత్రమే కాదు మేడమ్! మగువల అధరామృతాన్ని ఆలుపొచ్చేదాకా తాగి-క్కై పెక్కి కింద. విరాదూ తెలియక తలక్రిందులుగా జీవితాన్ని ఆనందసాగరంలో యీదుతున్న మరో దేవదాసుని- తెలిసిందిగా వెళ్ళి పడుకో- (రెండడుగులు నడిచాడు తడబడుతూ. యింతలో ఎవరో ఎక్కువైనట్లు తటాలున ఆగిపోయాడు.)

ఎవరున్నవ్వు? ఓ- అబ్బిగాడు! ఏ చెట్టువిూన వాలిందిరా పిట్ట యిటు తోలుకొచ్చావు? ఏమిటీ? పరిగెత్తే పిట్ట ప్రతి చెట్టువిూద వాలుతుందా? అయితే ఎంతిమ్మంటావు? (కిందనుంచి పైదాకా పారచూసి సరసానికి పనికొచ్చే లక్షణాలేవిూ కనిపించడంలేదురా పట్టుకెళ్ళు పాతరేటు (అంటూ రెండు వచ్చనోట్లు జేబులోంచి లాగిఇవ్వబోయాడు.)

రేయ్ అబ్బిగా! పటికిబెల్లంలాంటి పడుచుదైనా పాతరేటే యిస్తున్నాడని సందేహిస్తున్నావా? ఫర్వాలేదు. తీసుకో. ఒక్క రాత్రికేగా వాడుకునేది. తీసుకో. (యిచ్చేశాడు. కోటుజేబులోనుండి మరో బాటిల్ తీసి సీలు లాగేశాడు నోటితో.) ఏమిటి? అప్పుడేమేడదిగొచ్చావ్? సరసానికి వేళయిందా?

నేను ఏం మాట్లాడుతున్నానో తెలీగూడనంత మత్తులో వున్నావు. నువ్వేం పుచ్చుకున్నావు? వలపా? వయ్యారమా? చెప్పానుగా... నేను అందాలను కొనుక్కునే వాణ్ణని. ఇప్పుడు నిన్నూ కొన్నాను రెండువందలకు, ఈ ఒక్క రాత్రికి నిన్ను వాడుకోవడానికి. రెండు పచ్చ కాగితాలు ముందుగానే యిచ్చేశాను. (నవ్వాడు. హేళనగా, నిషాగా)

కమాన్! ఇప్పుడు నా హృదయం ఖాళీగా వుంది. ఒక్కసారి గుండెలకు హత్తుకో. కసి కసిగా ఆనందసాగరంలోకి కలిసి వెళ్దాం. కమాన్. (అంటూ బాటిల్ ఎత్తి పట్టాడు. మళ్ళీ గటగటా తాగేశాడు.)

నేను మధురసం తాగేవాణ్ణని ముందుగానే చెప్పాను. మగువల యౌవన రసాలుగూడా కడుపారా తాగి కైపెక్కి జీవితాన్ని కసికసిగా అనుభవించే హక్కు ఆ భగవంతుడు నాకు ప్రత్యేకంగా ప్రసాదించాడు. పాపాలంటే అడుగు.

దేవుడుగారూ! మీరు చెప్పండి మీ కళ్ళెదుట ఎంతమంది కన్నెల జీవితాలు గంగలో కలిసిపోయాయో చెప్పండి (నవ్వాడు పరిహాసంగా)

పాపం! మీకసలు నోరే లేదుగా! ఇంకేం మాట్లాడుతారు?

ఏమిటి? నేను చేస్తున్న అమానుషాలకు అంతం లేదా? పాపం పండిందా? (నవ్వాడు) అసలు మీరా పాపం పండే నా యింటికి చేరారు. దేవుడుగారూ! నాలుగు గోడలమధ్య నలతగా పడివున్న మీరాకు నాజూకులూ, సగిషీలు తెలీవు సార్! ఇదిగో సుధా రాణి! ఎంత అందంగావుందో చూడండి.

ఎయ్ నోర్ముయ్యి. డొక్క చీరేస్తాను. నేనెవ్వడు నిన్ను కొన్నవాణ్ని. తెలిసిందిగా! కమాన్? ఇంకా ఆలశ్యం చేస్తే అమృతంలో హాలాహలం కలిసి ఆనం దానికి అభ్యంతరం ఏర్పడుతుంది. కమాన్! ఏమిటి? మోటుసరసమా? (నవ్వాడు)

మరి నా చేతిలో నలిగిపోయిన సంపెంగలూ, సన్న జాజులూ, మల్లెలూ, మందారాలూ ఎన్నో చెప్ప మంటావా? ఐ యాం సారీ! నేనూ లెఖ్ఖ మర్చి పోయాను

అయినా మనం యిద్దరం యింతకుముందు జరిగిన అనుభవాలను వదిలేద్దాం. వడివడిగా భవిష్యత్తులోకి వయిద్దాం. కమాన్!

ఛీయ్! బెట్టుచేసే ఆడవాళ్ళంటే నాకు భలేకోపం! ఒక్కపట్టు పట్టాలని గుండెల్లో కసిరేగుతుంది. అప్పుడు

బలవంతంగా అనుభవించే దౌర్భాగ్యం పడుతుంది.
రా. ఒకసారి హృదయంలోకొచ్చి కన్నోదాచ్చు!

కమాన్! సిగ్గులతో ఎరుపెక్కిన ఆ లేతబుగ్గల్ని, సిగ్గుల్ని, పసనతో నల్లాంటి పెదాలను నొక్కిపెడించు!

ఏయ్! ఏమిటి దేవుడిదగ్గర కెళుతున్నావు? ఆయన్ని రక్షించేవాళ్ళు లేక నా యింటి గోడమీద ఒంటిగా తపస్సు చేస్తున్నాడు. ఇంకా ఆయన కాళ్ళమీద పడతావేం? రా ఇటూ! (అంటూ పట్టుకోబోయాడు. లైట్లు ఆరిపోయాయి మళ్ళీ వెలుగులో తృప్తిగా పెదాలు తుడుచుకుంటూ, బట్టలు సర్దుకున్నాడు.

అయిపోయింది మిస్ సుధారాణీ! ఇక నువ్వు వెళ్ళొచ్చు. వెళ్ళమనే ధైర్యాన్ని యిప్పుడేపోగొట్టుకున్నానా? (నవ్వాడు)

ఇంతకుముందు యింటికొచ్చినవాళ్ళంతా యిష్టమైనంత నేవు యిచ్చుకము గాడి యిచ్చినంత పుచ్చుకుని వచ్చినదారినే వెళ్ళేవారు. నువ్వేమిటివెళ్ళనటున్నావు?

నిన్ను నేను బెడగొట్టానా? అందుకని నీ మెళ్ళో తాళికట్టి ఆలిని చేసుకోవాలా? (నవ్వాడు హేళనగా)

నో...నో...మిస్ రాణీ! దటీజ్ యింపాజిబుల్! నాకు ఆడవాళ్ళంటేనే నమ్మకం లేదు. అసలు నమ్మ

కాలమీదే నమ్మకంలేదు. (దూరంనుండి నవ్వులు వినిపించాయి. ఆలకించాడు)

ఎవరా నవ్వేది? ఏమిటా నవ్వులు? ఆహ్లాదమేం? (అంటూ బయటగుమ్మందాకా వెళ్ళాడు) ఎందుకలా వికటంగా నవ్వుతున్నావ్? ఏమిటి? నీ పగ చల్లారిందా? ఎవరా మాటనేది?

ఓ...అబ్బిగాడు! నువ్వా నవ్వింది? ఏం కావాలి నీకు? ఎందుకలా పరిహాసంగా నవ్వుతున్నావ్? ఏమిటీ? నీ పగ చల్లారిందా? నీకసి తీరిందా? ఇక నువ్వు నిశ్చింతగా బ్రతుకుతావా?

అసలు నామీద నీకేమిటిపగ? నా తండ్రి చేశాడా? ఏంచేశాడు? నమ్మను- నేనమ్మను! నా తండ్రి ఎవరికీ అన్యాయం చేయలేదు. చేయడుకూడ. చెప్పలేనంత అకృత్యం ఆయన నీకేం చేశారు?

ఏమిటీ? సుధ నా చెల్లెలా? అబ్బిగా! (అంటూ పెద్దగా అరిచాడు ఆవేశంగా)

ఎంతపని చేశావ్రా? ఎంత మోసం చేశావ్? నీకు నేనేం అపకారం చేశానని నాచేత యింత పాపం

చేయించావ్? ఆనాడు నీ తల్లిని అన్యాయంచేస్తే నువ్వు నన్నూ, నా చెల్లినీ అన్యాయం చేస్తావా?

ఒరేయ్ అబ్బిగా! నిన్ను భగవంతుడు క్షమించడ్రా! క్షమించనే క్షమించడు. వెళ్ళు. నీ కడుపుమంట చల్లారిందిగా! వెళ్ళరా వెళ్ళు. (సుధనుచూస్తూ మెల్లిగా ఆమె వేపు నడిచాడు అడుగులు తడబడుతూ)

సుధ నా చెల్లెలు! అవును. నా చెల్లెలే! ఆరోజు... నా తల్లి ఆస్పత్రిలో ప్రసవించింది ది ఆడపిల్లనుకన్నది. కాని ఎవరో దొంగ బిడ్డను ఎత్తుకువెళ్ళాడని డాక్టర్ చెప్పారు. ఆ దొంగ ఈ అబ్బిగాడన్నమాట! ఎవరో వాడికి ద్రోహంచేస్తే నాతో స్నేహంచేస్తూ నా బలహీనతలు ఆసరాగా తీసుకుని నన్నే వంచించాడు. నాచేత ఘోరమైన పాపం చేయించాడు.

దేవుడుగారూ! నన్ను క్షమించండి. నన్ను దహించి వేస్తున్న ఈ పాపాగ్నిలో యింత కరుణారసం కురిపించి చల్లార్చండి! కామాంధకారంతో కళ్ళుమూసుకుపోయి స్వంత చెల్లినే...

ఛీ! ఛీ! చెప్పుకోడానికే సిగ్గుగా వుంది. నా మొఖం చూస్తేనే మహాపాపం నేను జీవిస్తే యింకెంతమంది కలుషితంలో పడిపోతారో?

అందుకే... దేవుడుగారూ! నేను మీరాశీగాదు ఇలా లోకానికే దూరంగా వెళ్ళిపోతాను. కామాగ్నిలో కాలిపోయిన కన్నెతనం చిన్నబోతే నేను ఎలా బ్రతకాలి? నా లాంటి నికృష్టులు ఈ లోకంలో వుంటేనే మహాపాపం.

అమ్మా సుధా! నన్ను క్షమించు తల్లీ! నన్ను క్షమించు- వద్దమ్మా వద్దు... క్షమించమని అడిగే అర్హత కోల్పోయిన నన్ను ఎవరూ క్షమించరు. (అంటూ జేబులోనుండి పిస్టల్ తీశాడు)

సుధా! ఇదిగో! ఇది పిస్టల్ - ఇందులో వున్న గుండ్లు కొన్ని నిమిషాల్లో నా గుండెల్లో దూసుకు పోతాయ్!

వద్దమ్మా! వద్దు. నీవు చావడానికి వీల్లేదు నేను చేసిన పాపానికి నీ ప్రాణాలు అర్పించడానికి వీల్లేదు.

ఏమిటీ! ఈ పాపంలో నీకూ భాగం వుందా? లేదమ్మా! ఈ తప్పు నాది. నన్నే కాల్చివేయనీ!

దేవుడుగారూ! చూడండి! అహంకారంతో నేను చేసిన అమానుషం ఎంత నీచానికి గురిచేసిందో చూడండి. తరగని ఆస్తివుందని కాగి తందనాలాడే నా బ్రతుకులో యెంత దావానలం రగిలిందో చూడండి. నన్నెంత దారుణంగా కాల్చివేస్తుందో చూడండి

అవును...మీరు మాట్లాడలేరు. నాలాంటి నీచులకు మీ ముఖం చూసే భాగ్యం లేదు. పెంచే పెద్దలు లేకుండా పెరిగే బిడ్డలకుగతి అధోగతి అవుతుంది. దేవుడుగారూ! దారం తెగిన గాలిపటాల్లాగ ఎడారులలో తిరిగే నాలాంటి శృంగార పురుషులకు ఎక్కడా చోటు లేదు. చివరకు చెట్టునీడకూడా కరువైపోతుంది.

అందుకే నేను దూరంగా వెళ్ళాలి. నీతికీ, నైచ్యానికీ మధ్యన నలిగే నేను దూరంగా వెళ్ళిపోవాలి- మంచికీ చెడుకూ మధ్య రగిలే నేను దూరంగా వెళ్ళిపోవాలి. ఆడంబరాలకూ, అనుమానాలకూ అలవాటు పడిన నేను- దూరంగా వెళ్ళిపోవాలి

అమ్మా! సుధా! ఏమిటిది? ఎందుకిలా అయిపోయావు? విషం తిన్నావా! అయ్యో భగవాన్ ఎంత ఘోరం చేశావయ్యా! సుధా! సుధా! ఒకసారి మాట్లాడు తల్లి! ఈ పాపాత్ముణ్ణి ఆఖరిసారిగా "అన్నయ్యా" అని పిలూ సుధా! అన్నీ ఉద్వేగాలూ కోల్పోయిన నేను అందరికీ దూరమైపోతానమ్మా!

సుధా! మాట్లాడు! ఒకసారి ఈ నీచుణ్ణి కళ్ళతో చూడు. పాపి పరుసలు మరిచి- అక్రమంగా నీ నిండు జీవితంలో నిప్పులుపోసిన ఈ దుర్మార్గుణ్ణి అన్నయ్యా అని పిలూ తల్లి! అమ్మా! సుధా! (అంటూ పెద్దగా అరిచాడు.)

నువ్వూ కన్నుమూశావా చెల్లీ! మరి నేనెవరి కోసం బ్రతకాలి? ఎందుకు బ్రతకాలి? అదిగో! నన్నూ మృత్యువు పిలుస్తోంది. నా కోసం యమదూతలు గుమ్మంలో నిలిచే ఉన్నారు.

సుధా! మనం ఈ లోకంలో గాకపోయినా మరో లోకంలోనైనా అన్నా చెల్లెళ్ళుగా ఉందాం చెల్లీ! ఆత్మీయతను పంచుకుని— అనుబంధాలను పెంచుకుని— మమతా మమకారాలతో మనిద్దరం అన్నా చెల్లెళ్లుగా వుండిపోదాం సుధా! అందుకే వస్తున్నా! నేనూ నీతో బాటే వస్తున్నాను. పూలరథం వచ్చింది. ఎక్కి నీ దగ్గరకే వస్తాను చెల్లీ! నేను చేసిన పాపాన్ని ఈ తుపాకి తూటాలతో కాల్చి, మసిచేసి మనిషినై వస్తాను చెల్లీ! (అంటూ పిస్టల్ గుండెలకు గురిచూసుకుని ట్రిగ్గర్ నొక్కాడు. "అబ్బా" అని పెద్దగా అరిచాడు. పడిపోయాడు. మెల్లగా జరుగుతూ వెళ్ళాడు) సుధా! వచ్చాను చెల్లీ! నేనూ వచ్చేశాను. ఈ మరో దేవదాసు మరో జన్మలో నీకు అన్నయ్యగానే పుడతాడు చెల్లీ! (అంటూ ప్రాణం విడిచాడు.)

[తెర జారును]

ఆకలి దొంగ

[సుమారు రాత్రి పన్నెండుగంటల సమయం. చింపిరి గుడ్డలు కాదుగాని... మాసిన బట్టలు, కొద్దిగా పెరిగిన జుట్టు, గడ్డము అతని అలంకరణలు. అతన్ని అందరూ "దొంగ" అంటారు. ఇప్పుడూ కొంతమంది అతన్ని తరుముతూ వచ్చారు. కాని, ఈ దొంగ మాత్రం తప్పుకున్నాడు. అందరూ వెళ్ళిన తరువాత గట్టిగా శ్వాసపీల్చి గుండె నిబ్బరం చేసుకుని దిక్కులు చూశాడు.]

దొంగ: పారిపోయారు! అయినా నన్ను పట్టుకోవాలని ముందుకొచ్చిన వాళ్ళు యింతవరకూ ఎవరూ లేరుగా! దొంగతనం చేయకూడదట! చేయకూడదు. (పళ్ళు కొరుక్కున్నాడు కసిగా, కర్కశంగా) ఈ మాట ప్రభుత్వం పదిసార్లు చెప్పింది. నన్ను పట్టుకొంది-

జైల్లో పెట్టింది. కాని... నన్ను పోషించే దమ్ములేక దాచిపెట్టే ధైర్యంలేక విడిచిపెట్టింది. అందుకే గాలించాను. ఇళ్ళన్నీ గాలించాను. వీధులన్నీ గాలించాను. ఇంతకాలం జైల్లోనే మ్రగ్గిన ఈ శరీరానికి యింత కూడబెట్టే టికాణా లేక, టికెట్ లేకుండానే ప్లాట్ ఫారమ్మీదికి వెళ్ళి గుర్రుపెట్టి నిద్రపోతున్న — బుర్ర మీసాల ఆసామి జేబులో చేయి పెట్టాను. ఒక పర్సు కొట్టాను (అంటూ జేబులోనుండి పర్సు తీసి ముద్దు పెట్టుకున్నాడు నవ్వుతూ) ఆ పోలీసు పోలయ్యకూడా ఇందులో భాగం కావాలట! భాగం... (మళ్ళీ ఎవరో ఆసామీలకు రావడం గమనించాడు) వీడెవడు? హో. జేబులు కొట్టే జోగులుగాడా? ఏమిటి ఇలా వచ్చావ్! నీకూ పంచిపెట్టాలా? ఎందుకని? నువ్వు చూశావా? చూస్తే నాకేం? చెప్పుకో! నీకు ఇష్టమొచ్చినవాళ్ళతో చెప్పు! ఏమిట్రా చూశావు? స్టేషన్లో నిద్రపోయే ప్యాసింజర్ల జేబులు కొట్టడానికి నీ ఒకడికే హక్కుందా? ఎవరిచ్చారు నీకా హక్కు? పోలీసు వారేనా? వాళ్ళకో సగం పంచిపెట్టే అలవాటు కూడా వుందా? అవును... మీలాంటి అగ్రరాజకులు అంతకన్నా యింకేం చేయగలరు? ఏమిటీ? డబ్బెంత వుందో లెక్కించమంటావా? మర్యాదగా అందులో సగం పోలీసు పోలయ్యకూ ముట్టచెప్పమంటావా? నెవ్వర్ నెవ్వర్... అలా జరగడానికి వీల్లేదు. రాస్కెల్ నాకీ జైళ్ళూ, సంకెళ్ళూ, కోర్టులూ కొత్తేమీ కాదు

వాటికీ నాకూ చాలా దగ్గర చుట్టరికం వుంది. నా బ్రతుకంతా జైల్లోనే గడిచిపోయింది. కావాలంటే జైలు గోడలలో వున్న ఒక్కొక్క ఇటుకరాయినీ పలకరించు- నా కథ చెబుతుంది. ఇంకా నీకు ఓపిక వుంటే ఆ జైల్లోని నా కన్నీటితో తడిసిన నేల నడిగి చూడు. నా గుండెలలో ముల్లు ఎంత విషాదంగా గడ్డ కట్టుకుందో చెబుతుంది. నువ్వెందుకు జేబులు కొడతావో నాకవసరం లేదు. కాని, నేనెందుకు దొంగతనం చేశానో తెలుసా నీకు? ఆకలి... మలమలమాడే ఆకలి. పేగులు దహించుకు పోయే ఆకలి. మండే ఆకలి గుండెల్ని పిండేఆకలి. అందరికీ వుంటుంది. నో... నో... ఐడోంట్ యాక్సెప్టు... నా ఆకలి కేవలం నాలుగు మెతుకులు కడుపులోకి దిగితే చల్లారిపోతుంది. నా బతుకు తెల్లారిపోతుంది. కాని ఈ దేశంలో ఎందరో ఇంకెందరో ఆకలి తీరని మహానుభావులున్నారు. వేలు, లక్షలు, కోట్లు కూడబెట్టినా తీరని ఆకలి వారిది. వారికీ నాకూ ఏమిటి పొత్తు? అప్పుడు వాళ్ళూ దొంగలే! ఘరానా దొంగలు. ఒకరికి పదవుల ఆకలి- మరొకరికి పెదవుల ఆకలి- ఇంకొకరికి కూడబెట్టే ఆకలి. కూడుపెట్టిన వారి వెచ్చని నెత్తురు త్రాగే ఆకలి. నా కన్నా వాళ్ళు ఘరానా దొంగలే. ఉద్యోగం... (నిట్టూర్చాడు. నిరసంగా రెండడుగులు వేశాడు) తల్లిదండ్రుల చెమటతో కూడబెట్టిన డబ్బుతో పాటు కాల

ముత్తాతల నాటి కొండ్ర నేల అమ్మితే వచ్చిన విద్యా డిగ్రీ నాకో చిన్నవుద్యోగం యిప్పించలేక పోయింది. కూడు లేక చేయడానికి కూలీ, నాలి లేక నా తల్లి మంచాన పడితే- ఆమె గొంతులో చిట్టెడు మందునీళ్ళు పోయడానికి తాహతు లేకుండా చేసింది. నేను కష్టపడి చదివి సంపాదించిన డిగ్రీ నన్నూ, నా తల్లినీ, పెళ్ళి కావలసిన నా చెల్లెల్ని బ్రతికించలేక- తెచ్చిన అప్పులు తీర్చలేక పరువుగా నా తండ్రి మెడకో ఉరి వేసుకొని దూలానికి వ్రేలాడుతూ ప్రాణాలు విడిస్తే- కనీసం ఆయన్ని చూసి సానుభూతి చూపడానికూడా శక్తి లేకుండా చేసింది. విద్యా డిగ్రీ- పెళ్ళి- హు... నా చెల్లికి పెళ్ళిచేయలేని అసమర్థుణ్ణి చేసింది కూడా డిగ్రీయే. అసలు నేనిలా దొంగలా మారడానికి కారణమే ఈ డిగ్రీ. అన్నీ పోగా, అందరూ పోగా మిగిలి వున్న నా చెల్లెలిని ఒకింటిదాన్ని చేద్దామని- ఒకయ్య చేతిలో బెట్టి గుండెలమీది కుంపటి దించుకుందామని సంబంధం మాట్లాడాను- వెయ్యి రూపాయల కట్నముతో నా చెల్లెలి పెళ్ళి వైభవంగా చేద్దామని కలలు గన్నాను. ముహూర్తం నిశ్చయించుకొన్నాం.

కాని డబ్బు కావాలి. ఆ డబ్బుకోసం కాలికి బలపం కట్టుకొని తిరగని యిల్లు లేదు, అడగని మనిషి లేడు! కనీసంకూలి పనైనా చేసి, డబ్బు కూడబెట్టి నా చెల్లి మెళ్ళో ఆమూడు ముళ్ళు వేయిద్దామనుకున్నా

ను. కాని ఈ దేశంలో నాకు పని దొరకలేదు. నా చెల్లి పెళ్ళి కావడానికి నాకు సహాయంగానీ, సానుభూతి గానీ దొరకలేదు. తెల్లవారితే పెళ్ళివారొస్తారు. తెల్లవారితే నా చెల్లి ఒకింటిదై నూరేళ్ళు పచ్చగా జీవిస్తుంది. మనువు, కంకణంతో పది కాలాల పాటు ఆమె హాయిగా బ్రతకడానికి ఆమెకో తాళి మెడలో పడుతుంది. విసిగి వేసారిన నాకు ఏ దారీ కనిపించలేదు. పదే పదే నన్ను చూసి పకపకా నవ్వే బియ్యే డిగ్రీని చూస్తే నా కడుపు మండింది. నా కళ్ళలో కసీ, కర్కశత్వం బియ్యే డిగ్రీని కాల్చి వేసింది.

అంతే !

ఆ రాత్రి అర్ధరాత్రి నల్లగా చీకటి ! భూమినీ, ఆకాశాన్ని కమ్మిన చీకటి ! అంతరాంతరాలలో అంధకారం కమ్మిన రాత్రి. మొదటిసారిగా నన్ను దొంగను చేసిన ఆ కాళరాత్రి నన్ను శాశ్వతంగా దొంగగానే బ్రతుకమని శాసించింది. కాలేదు తమ్ముడూ ! నా చెల్లి పెళ్ళి కానే లేదు. ఎందుకో తెలీదా ? ఆ కాళ రాత్రి నిద్రపోతున్న పేరిశెట్టిని లేపి, కత్తి చూపి కావలసినంత డబ్బు పుచ్చుకొని ఇంటికి చేరాను. నా చెల్లిని పెళ్ళికూతుర్ని చేయడం, నా యింటికి పోలీ

సులు రావడం, నాచేతులకు బేడీలు వేయడం, నా మురిపాల తల్లి బ్రతుకులో నిప్పులు పోయడం ఒక్క నిముషంలో జరిగిపోయిందిరా! ఆమె మెడలో పడుతుందని ఆశించిన పసుపుతాడే- అది - పలుపు తాడై చివరకు ఉరి తాడుతోనే ఆ చిన్నారి తల్లి జీవితం పరిష్కారమై పోయింది. అప్పట్నుంచే నేను మారిపోయాను. చదివి సంపాదించిన విద్యా డిగ్రీ నన్ను బికారినే కాదు, దొంగను కూడా చేసింది సంఘంలో నాకింత పరువూ, మర్యాదా లేకుండా చేసింది. అందుకే తెల్లారని చీకట్లోకి పయనిస్తున్నాను. చల్లారని మంటల్లోకి పయనిస్తున్నాను.

ఓ - పోలీసు పోలయ్యగారా? రండి! ఏమిటిచేయి జాపుతున్నారు? వాటా కావాలా? నాలోని మంచినీ, మానవతనూ చంపుకుని, జీవితాన్ని చీకటిచేసుకుని బ్రతికినంతకాలం ఒంటరిగానే తలొంచుకుని తప్పుకు తిరుగుతూ తప్పుడుమనిషిలా కాలం వెళ్ళబుచ్చుతున్న నన్నూ వాటా అడుగుతున్నావా? ఈ పాపంలో నీకూ భాగం కావాలా? ఏమిటీ? నీ కొడుకు విద్యా పరీక్షలకు వెళ్ళడానికి యింకా జీతం కట్టలేదా? వచ్చే నెల జీతం వడ్డీలకే చాల్లేదా? ఫీజు కట్టించకపోతే యిన్నేళ్ళూ చదివిన నీ కొడుకు జీవితం వ్యర్థమై

పోతుంతా? అవును. వ్యర్థమైపోతుంది. అర్థంలేని అగాధంలోపడి అడుగున పడిపోతుంది. అప్పుడు నువ్వూ, నీ కొడుకూ ఏడ్చినా, కన్నీళ్ళన్నీ ధార పోసినా ఏడాది వెళ్ళేదాకా మళ్ళీ పరీక్షలు రావు. నిజమే ముందు నీ కొడుకుని పరీక్షలకు పంపు. డబ్బు నేనిస్తాను. (అంటూ జేబులోనుండి పర్సుతీశాడు. గబగబా అందులోంచి డబ్బుతీశాడు. అందులోంచి ఒక ఉత్తరం జారి క్రిందపడితే దాన్ని అందుకుని ఆదుర్దాగా చదడం మొదలెట్టాడు. అతనిముఖంలో రంగులు మారాయి. కాగితం మడిచి, ఆ డబ్బుతో కలిపి మళ్ళీ పర్సులో పెట్టి జేబులో పెట్టుకున్నాడు) వీల్లేదు పోలయ్యగారూ! ఈ డబ్బులో ఒక్క చిల్లి గవ్వకూడా ఖర్చుపెట్టడానికి వీల్లేదు. ఏమిటి? నన్ను మళ్ళీ జైలుకే పంపిస్తావా! ఇంతకుముందే జైలు గోడలకూ, ఆ గోడల్లో వున్న ఇటుకలకూ, నాకూ పరిచయం వుంది పోలయ్యగారూ! ఆ రాళ్ళకు మాటలు రావుగానీ... మీరు చితకబాది. ఆ చీకటి కొట్లోకి విసిరితే పలకరించింది, పరామర్శించింది కాస్త సానుభూతి చూపి, కారుతున్న కన్నీళ్ళను తుడిచింది ఆ యిటుక రాళ్ళేనయ్యా! మీకన్నా అవే నయం! నో- ఇవ్వను నువ్వేంచేసినా ఇవ్వను ఎందుకో తెలుసా?

ఈ పర్సులో డబ్బుతో మరో జీవితం చిగురించబోతుందయ్యా! ఆ స్టేషన్ లో నిద్రపోతున్న అతను పెళ్ళయిన తన కుమార్తెకు యిస్తానని యిల్లు అమ్మి తెచ్చిన డబ్బయ్యా యిది. ఈ డబ్బుతో తన కూతురు ఆనందంగా కాపురం చేసుకుంటుందని - ఆ తర్వాత, అల్లుడి వత్తిడి యిక వుండదని ఆశించి తనకు మిగిలివున్న యిల్లుకూడా అమ్మి తనకూతురి యిల్లు నిలబెట్టాలని కలలుగంటూ తెచ్చాడయ్యా పాపం ఆ ఆసామి! అందుకే తిరిగి యిచ్చేస్తాను. ఈ డబ్బు మళ్ళీ అతనికే యిచ్చేస్తాను. ఆ మాట చెప్పడానికి మీరారెవ్వరు? చూస్తూ చూస్తూ ఒక ఆడపిల్ల నిండు కాపురంలో నిప్పులు పోయడం నాకిష్టం లేదు. నీ కొడుకు పరీక్షలు రాయలేకపోతే నాకేం? నాఆకలి తీరకపోయినా ఫర్వాలేదు. పస్తులతో, అవమానలతో ఆవురావురుమనే వూపిరి ఆకాశంలో కలిసినా నాకు దిగుల్లేదు. ఆకలి ఎప్పుడూ వుండేదే !

కాని...

ఆడపిల్ల నిండుజీవితం - ఈ డబ్బు యివ్వకపోతే కుండలా బద్దలై పోతుంది. కట్నం యిస్తేనే కాపురం

చేస్తానని పట్టుబట్టి కూర్చున్న ఆమె భర్త నిర్దాక్షి ణ్యంగా ఆమెను బయటికి గెంటేస్తాడు. అప్పుడు ఆ ఆసామి కూడా ఆగిపోతుంది. కన్నీళ్ళతో ఎదు రయ్యే కష్టాలకోరి గుండెలో రగిలే అగ్ని మంటలు! ఆ ఆసామిని నిలువునా కాల్చేస్తాయ్! పోలయ్య గారూ! నా తల్లి కాదు. ఈ డబ్బుతో చిల్లిగవ్వ కూడా ఖర్చు చేయలేను. ఆమె పండంటి సంసారాన్ని సముద్రం పాల్జేయలేను. తిరిగి డబ్బు యిచ్చేస్తాను. (వెళ్ళబోతాడు మళ్ళీ పరుగున. కాని ఎందుకో మళ్ళీ ఆగిపోతాడు) ఏమిటి? దారికడ్డం నిలిస్తే నా దారి నాకు మూసుకుపోతుందనుకున్నారా పోలయ్యగారూ? నెవ్వర్! ఏమిటి? మళ్ళీ జేబు కత్తిరించమంటారా? మీ కొడుకు బ్రతుకు కాపాడమంటారా? ఆహా! భగవాన్! నేనెంత పాపం చేసుకున్నాను. పోలయ్యగారూ! ఎంత దురదృష్టవంతుణ్ని! నన్ను మీ బుద్ధి బలంతో అసమర్థుణ్ని చేస్తున్నారు. మీ లారీ క్రిందపడి మీతో లాలూచీ పడితే అవతల ఆడ జీవితం కష్టాల పాలవుతుందయ్యా! నేను ఎలాగూ దొంగనే! ఇప్పటిదాకా నా బ్రతుకంతా దొంగగానే గడిచాను. ఇంత మాత్రాన నాకు మనిషిలా జీవించే హక్కు లేదా? ఈ డబ్బు తిరిగి ఆ ఆసామి కిచ్చేస్తే అతను నన్ను నిర్గతి తప్పిస్తాడా? అందు కని నేను చేసిన దౌర్భాగ్యానికి ఒక కొంచెం బ్రతుకు

నిలువునా బలైపోవాలా? ఒక అమాయకురాలి కన్నీళ్ళలో నేనూ, నా జీవితం కొట్టుకు పోవాలా? వీల్లేదయ్యా! ఇక అలా జరగడానికి వీల్లేదు. నేనూ మనిషినవుతాను. బ్రతుకులో యింత మంచితనం నింపుకుని యిప్పటి దాకా వంచనతో కాలిపోయిన నా జీవితాన్ని మానవత్వంతో మళ్ళీ చిగురింప జేసుకుంటాను. దొంగతనం మానేస్తాను. ఏమిటి? దొంగ-దొంగేనా? అతనికీ సంఘంలో ఒక మామూలు మనిషిగా చెలామణీ అయ్యే హక్కు, అవకాశం లేనే లేదా? అయినా సరే... ఈ సంఘం ఏమనుకున్నా సరే...సమాజం నా నెత్తిమీద దుమ్ముపోసినా సరే... చట్టం నామీద వ్యతిరేకంగా పాత నేరాలు చూపి జైల్లో శాశ్వతంగా బంధించినా సరే! నేను దొంగతనం చేయను-చేయలేను. నేను చేస్తున్న అమానుష కృత్యాలకు అమాయకుల బ్రతుకులు ఆరిపోవడానికి వీల్లేదు. నా ఆకలి తీర్చుకోవడానికీ, ఈ మంటలు చల్లారడానికి మరో జీవితమ్మీద నిప్పులుపోసి కాల్చివేయడం నాకిష్టంలేదు!

ఓ... ఆసామిని కూడా తీసుకు వచ్చారా పోలయ్య గారూ! చెప్పండి ఆయనతో నేనో పాత నేరస్తుణ్ణని. మళ్ళీ జేబు కొట్టానని చెప్పండి అయ్యా ఆసామి గారూ! నిజమే బాబూ జేబుకొట్టింది నేనే. దహించి వేస్తున్న ఆకలి తీర్చుకుందామని మీ జేబు కొట్టినమాట నిజమే-కాని, నీ డబ్బులో ఒక్క పైసా

కూడా ముట్టుకోలేదు. ఎందుకో తెలుసా? నీకూతురి నూరేళ్ళ జీవితం ఈడబ్బులో వుంది. యింతకాలం నువ్వు తలదాచుకున్న నీడ ఈపర్సులో వుందయ్యా! అందుకే అందుకే బాబూ. నేను ఖర్చుపెట్టలేదు. (జేబులో నుండి తీశాడు) ఇదిగో బాబూ! మీ పర్సు తీసుకొండి. లెక్కచూసుకోండి. లెక్కవయితే నా ప్రాణం మిగిలివుంది. దాన్ని యిక్కడే విడిచి ఆ తరుగు పూడ్చి మీ అమ్మాయి బ్రతుకు బంగారం చేయండి తీసుకోండి. (అంటూ పర్సు విసిరేశాడు) నేను దొంగనే బాబూ! ఆకలి దొంగను. అంతేగాని ఘరానా దొంగను కాను బాబూ! ఈ పోలీసు పోలయ్యగారిలా పెద్ద పెద్ద బురఖాల చాటున తప్పులు దాచుకున్న దొంగను మాత్రం కాదు బాబూ! అక్కర్లేదు - మీరిచ్చే ఆ పదిరూపాయలు నాకక్కర్లేదు. యిప్పుడు నాకు ఆకలిలేదు- తీరిపోయింది. నా మనసు ఒక మంచి పనితో తృప్తిపడింది. మీ అమ్మాయి నిండుగా నూరేళ్ళూ కాపురం చేస్తే - ఇక నాకు యెప్పుడూ ఆకలి కానేకాదు. నేనిప్పుడు మారిపోయాను. దొంగను కాదు. ఒక మనిషిని పోలయ్యగారూ! రండి. ఇవిగో చేతులు. సంకెళ్ళు వేయండి. మీ చేతుల్లో సత్తువవుంటే ఆ లాఠీతో చితక బాదడానికి - నావళ్ళు సిద్ధంగానే వుంది. కమాన్! కొట్టండి. అంతేగాని యింతకాలం నేను చేసిన పాపాలతో నేరాలతో కుళ్ళిపోయిన ఈశరీరాన్ని పోషించుకోవడానికి

మళ్ళీ మరో నేరం చేయను. చేసి మీకు భాగం పంచ పెట్టను — ఏమిటీ? నన్ను విడిచిపెడుతున్నారా! క్షమించి వదిలిపెడుతున్నారా? నేను దొంగనయ్యా! ఆకలి దొంగను, పోలీసయ్యగారూ! మీలో జాలీ, దయా వుంటే వాటిని అలానే వుంచుకోండి కాని, నాలాంటి నేరస్తుల్ని విడిచిపెట్టి ప్రభుత్వం దృష్టిలో మీరు నేరస్థులు కావద్దు మీ ఉద్యోగ ధర్మానికి మీరెవ్వరూ అన్యాయం చేయొద్దు. అందుకే రండి. అరెస్టు చేయండి నన్ను జైలుకు పంపండి నేను దొంగను. ఆకలి దొంగను. రండి... అయితే నేనే వస్తున్నాను- ముందుకొస్తున్నాను. ఒక వేళ నా మీద సానుభూతితో మీరు విడిచిపెట్టినా నేనే వెళ్ళి స్టేషన్ లో హాజరవుతాను శిక్ష అనుభవిస్తాను. వస్తా! (అంటూ గబగబా ముందుకు వెళ్ళిపోయాడు)

[తెర జారును]

కోతలరాయుడు

(తెర తీయగానే హేటు, బూటు, సూట్‌తో వున్న ఒక వ్యక్తి ప్రవేశించి నాలుగువైపులా క్షణకాలం పరికించి ఒక సిగరెట్ తీసి వెలిగించి గట్టిగా నాలుగు దమ్ములు లాగి)

లేడీస్ అండ్ జెంటిల్మెన్... బాయస్ అండ్ గరల్స్.. ముందు నేనెవర్నో మీకు తెలుసా? నాన్‌సెన్స్ నేను చెప్పంది నేనెవర్నో మీకెలా తెలుస్తుంది? బై దిబై చెప్పితే నేనొక మనిషిని అని చెప్తారు. కాని నేను మనిషిని కాదు. పశువును అంతకన్న కాదు గుండెలేని బండరాతి దేవుణ్ని అంతకన్న కాదు. నిజం చెప్పాలంటే మీలాంటి అణాకాని మనిషిని అసలే కాదు. నేను ఇప్పుడే అమెరికానుంచి దిగబడ్డ అప్-టు-డేట్ 'మనిషిని నా పేరు S. R. జా.

నాన్‌సెన్స్. ఎందుకలా నవ్వుతున్నారు? జూ ఏమిటీ జంతువు ప్రదర్శనశాల్లా అనేనా? అమెరికాలో పేర్లన్నీ యిలాగే వుంటై. నిజం చెప్పాలంటే ఆంధ్రాలో నా అసలు పేరు సన్యాసిరాజు ఆ పేరునే అమెరికాలో 'S R. జు' గా కుదించివారేశారు అమెరికాలో మనిషి పొడుగ్గైనా ఊరు కుంటారుగాని పేరు పొడుగైతే ఊరుకోరు

ఏమంటున్నారూ? మీ పేర్లను అమెరికాలో ఎలా కుదిస్తారో చెప్పమంటున్నారా? చెప్తాను నీ పేరు బంగారం కదూ? అదే అమెరికాలో 'B. G. రమ్' అని పిలుస్తారు. అలాగే సుబ్బయ్యను 'సుయ్' అనీ రామయ్యను 'రయ్' అని, కోటయ్యను 'కొయ్' అనీ కుదిస్తారు.

అమెరికానుంచి నేనిక్కడ కెందుకొచ్చానని అనుకుంటున్నారా? ఈ పల్లెసీమల్ని కళ్ళారా చూసిపోదామనే వచ్చాను. అమెరికాలో మన పల్లెల్ని గురించి స్వర్గాలనీ, ప్రకృతి సౌందర్యానికి అసలు సిసలైన ప్రతిరూపాలనీ ఎంతో గొప్పగా పొగుడుతుంటారు. నిజంగా మన ఆంధ్రాపల్లెసీమల కన్న అమెరికాలో పల్లెటూడు సీను బాగుంటుందని నేను చెపుతున్నాను.

నిజం చెప్పాలంటే ఏముందీ పల్లెల్లో? ఎటుచూసినా పూరిగుడిసెలూ, మురికిగుంటలూ... సుందరమైన దోమలు కని పిస్తున్నాయి గాని పాశ్చ[illegible] అందమైన భామలు కనపించ డంలేదు ఏ యింట్లో చూసినా చీకటీ, శోకము నిలయ

తాండవం చేస్తున్నవి. ఈ యుగములో ఈ పల్లెలు బాగు పడవు నా వాక్కు నిజంగా వేదవాక్కు.

ఏమంటున్నారూ? నా గురించి పూర్తిగా చెప్పమంటున్నారా? చెపుతాను. మీకోసం కాకపోయినా నా ఆత్మ సంతృప్తి కోసమైనా గొప్పను నేను చెప్పకపోయినా నిజం చెప్పాలంటే నేను పుట్టింది భారత దేశంలో పాలుపట్టింది పారిస్‌లో. ఓనమాలు నేర్చుకుంది వాషింగ్టన్లో. అన్ని విద్యల్లో ఆరితేరింది అమెరికాలో. అమెరికాలో నేను చదవని చదువంటూ లేదు. పాస్ కాని కోర్సంటూ లేదు. మెడిసిన్లో ఫస్టు, సైన్స్‌లో ఫస్ట్, రన్నింగ్‌లో ఫస్ట్, కన్నింగ్‌లో ఫస్ట్, ఈటింగ్‌లో ఫస్ట్, చీటింగ్‌లో ఫస్ట్, అన్నిటిలో నా అపారమైన అనుభవాన్ని గురించి అమెరికా ప్రభుత్వం నాకు XYZ అనే స్పెషల్ డిగ్రీ బహూకరించింది. నాన్‌సెన్స్! ఎందుకలా నవ్వుతారు? ఈ డిగ్రీ గురించి మీరా చెప్పేదూ. వినలేదా? అఫ్‌కోర్స్ మీరు వినకపోవచ్చు నిజం చెప్పాలంటే ఈ XYZ డిగ్రీ చాలా గొప్పది. ఈ డిగ్రీ ఈ ప్రపంచంలో ఇంతవరకు ఎవ్వరికీ రాలేదు. ఆ డిగ్రీ పుచ్చుకున్న ఘనత ఈ ప్రపంచంలో తొలిసారిగా నాకే దక్కింది. అందుకే అమెరికాలో ఉన్నతాధికారి మొదలుకొని భిక్షాధికారి వరకు, కార్మికులు మొదలుకొని కోటీశ్వరుల వరకు నేను తెలియనివాడంటూ లేడు. నాకు అమెరికాలో అంత పేరు ప్రతిష్ఠలున్నాయి.

నిజం చెప్పాలంటే నాలాంటి వ్యక్తి ఈ ప్రపంచంలో నూటికీ కోటికీ ఏ ఒక్కడో పుడతారు. నేను చూడంది లేదు

దేవుణ్ని తప్ప; నేను తాగందిలేదు విషం తప్ప; నేను అనుభవించందిలేదు మృత్యువు తప్ప; నేను తినందిలేదు గడ్డి తప్ప; నేను చేయందిలేదు హత్యతప్ప.

ఒకసారి అమెరికా ప్రభుత్వం నా దగ్గరకొచ్చి రోజుకు పాతికవేల డాలర్లిస్తాం మా దగ్గర ఉద్యోగం చెయ్యమన్నారు. అప్పుడు నేను "నో" అన్నాను. అదే అమెరికాలో ఒక ప్రయివేటు కంపెనీ గంటకు లక్ష డాలర్లిస్తాం మా కంపెనీకి డైరెక్టర్‌గా వుండమన్నారు. "డోంట్ కేర్" అన్నాను. అక్కడే మరో ఫరమ్ పూటకు కోటిస్తాం. మా కంపెనీలో మేనేజింగ్ పార్ట్‌నర్‌గా వుండమన్నారు. "ఇంపాజిబుల్" అన్నాను. అలా ఎందుకన్నాను? నాన్‌సెన్స్! ఆ విషయం మీకెలా తెలుస్తుంది నేను చెప్పందే? నేను పుట్టింది ఘోర దరిద్ర దేవత ప్రళయతాండవం చేసే, ఈ పవిత్ర భారతదేశంలో. నా మేధస్సు, నా తెలివి, నా చీమూ, రక్తమూ, అన్నీ నా దేశానికే ఉపయోగపడాలనే ఉద్దేశంతో అమెరికాకు టాటా చెప్పి, గుడ్‌బై కొట్టి మన ఆంధ్రదేశానికొచ్చి మకాం పెట్టాను.

వాట్? నాకు పిల్లలెంతమంద నడుగుతున్నారా? నాన్‌సెన్స్ నాకింకా పెళ్ళికాలేదు. ఎందుకు చేసుకోలేదని అడుగుతున్నారా? పిల్ల దొరక్కమాత్రం కాదు. ఇది కలియుగం కాంతల యుగం. కుక్కపిల్లలు దొరకలేదంటే ఆశ్చర్యంపడొచ్చుగాని కన్నెపిల్లలకు మాత్రం కొదువలేదు. వందలమంది కన్నెపిల్లలు పెళ్ళీడుకొచ్చి తమ తల్లిదండ్రుల గుండెలమీద కుంపటై కూర్చున్నారు.

ఆ ఆడపిల్లల తండ్రులు కట్నాలు లేని పెళ్ళికొడుకుల కోసం, దొంగలకోసం కాచుకునే పోలీసుల్లా వేచియున్నారు. కాని మనదేశంలో ఈ కట్నానికి ఎంతో ప్రాముఖ్యతుంది. తల్లిదండ్రులు తమ కుమారులను ఇంజనీర్లు చదివించినా, లాయర్లు చదివించినా, డాక్టర్లు చదివించినా ఆకట్నంకోసమే తమ బిడ్డల చదువుకోసం ఖర్చుపెట్టిన డబ్బును వడ్డీతో సహా ఆడపిల్లల తండ్రి దగ్గర పుచ్చుకోవడమే ఈ కట్నాల పరమార్థం. కన్నెపిల్లల భావిజీవితాలకే ఒక గొడ్డలిపెట్టు అయిన ఈ కట్నాలను యువతరం కాదన్ననాడే ఆడపిల్లల కన్నవాళ్ళు నిశ్చింతగా ఉండగలుగుతారు. ఇలా కానినాడు వాళ్ళకు ఈ జన్మలో సుఖంగాని, శాంతిగాని ఉండదు. ఇది సత్యం.

ఇంకెందుకు నా సంగతే చూడండి. అమెరికాలో ఒక ఉన్నతాధికారి వాళ్ళమ్మాయిని చేసుకుంటే ఏడు మేడలిస్తానన్నాడు...మేడలంటే మనమేడల్లా జోడి మూడంతస్తుల మేడలు కాదు, మేడకు ముప్పయి అంతస్తులు ... అంతస్తుకు ముప్పై గదులు ఐనా వద్దన్నాను. ఎందుకో తెలుసా? అప్పటికే ఆ పిల్ల ముచ్చటగా ముగ్గురి భర్తలకు విడాకులిచ్చింది. అమెరికాలో భర్తలకు భార్యలు విడాకులివ్వడం చాలా ఈజీ అది ఆ దేశంలో ఒక పెద్ద ఫ్యాషనూ కల్చర్ కూడ. ఇకపోతే అక్కడే మరో తండ్రి తన కూతుర్ని చేసుకుంటే ఏడు ఇటుకలిస్తానన్నాడు. ఏం ఇటుకలు! బంగారపు ఇటుకలు. ఐనా తిరస్కరించాను. ఎందుకు! పెళ్ళి కాకముందే ముద్దుగా ఇద్దరు పిల్లల్ని కన్నందుకు. అక్కడే మరో పెట్టుబడిదారుడు తన కూతుర్ని చేసుకుంటే మూడు విమానాలూ, ఏడు ఓడలూ

యిస్తానన్నాడు. నేను ససేమిరా ఒప్పుకోలేదు. ఎందుకు ఒప్పుకోలేదు? అందుకు కారణం నాకున్న దేశాభిమానమే. నేను పుట్టింది అతి సంస్కార లక్ష్మీ సహితము భరతనాట్యం చేసే భారతదేశంలో నేను పెళ్ళి చేసుకున్నా పిల్లల్ని కన్నా ఆ తర్వాత గిట్టి మట్టిలో కలిసిపోయినా అది నా దేశంలోనే జరగాలనే గట్టి పట్టుదలతో ఎన్ని అవకాశాలను జారవిడుచుకొని మన ఆంధ్రదేశానికొచ్చాను. నా చేతనయినంత సహాయం నా దేశ ప్రజానీకానికి చేసి నా జన్మ చరితార్థం చేసుకోవాలని నిశ్చయించుకున్నాను. కనుక నాకు మీ పూర్తి సహాయ సహకారాలందించాలని మరీమరీ వేడుకొంటున్నాను. నాన్‌సెన్స్! ఏమిటలా ఒకరి మొఖాలొకరు చూసుకుంటూ మీలో మీరు గొణుక్కుంటున్నారు? ఓ! నా ఉపన్యాసాన్ని వింటుంటే మీకు రాజకీయ నాయకులు గుర్తొస్తున్నారా? నిజమే వారి మీ ఓట్లకోసము, తమ సీట్లకోసము మీ ముందుకొచ్చి ఎన్నో ఉపన్యాసాలిచ్చి అసలు ఉపన్యాసాలంటేనే మీకు విరక్తి కలిగేట్టు చేశారు ఆ ఉపన్యాసాలకే విలువ లేకుండా చేశారు తెల్లటోపీతో మెల్లిగా మీ దగ్గరకొచ్చి కల్ల బొల్లి మాటలు చెప్పి, వందలు వందలు చందాలు వసూలు చేసుకొని వెళ్ళి చివరకు తమ టోపీ తీసి మీ నెత్తిన పెట్టే రాక్షస రాజకీయ నాయకుణ్ణి కాదు నేను. అసలు నాకు ఓట్లన్నా, సీట్లన్నా నిజముగా చిరాకు. ఈ ఓట్లనుంచి కొందరు బాగుపడతారు. వందలమంది చెడిపోతారు. నిజముగా ఓటు మనముండే జీవితానికి పోటు అనేకన్నా అది పేదల జీవితాలతో చెలగాటమాడే ఒక వేట అనడము న్యాయము.

ఇక పదవులంటారా అవి సెంట్ పర్సెంట్ పాపాల పుట్టలు. ఆ పదవులు కాపాడుకోడానికి అవినీతికి దిగజారాలి. అన్నిటినీ అందరినీ దూరం చేసుకోవాలి అబద్ధాలు ఆడాలి. అక్రమాలు చేయాలి. హత్యలు చేపట్టాలి సత్యాన్ని తుద ముట్టించాలి. అధికారమనే అందలమెక్కాలి అందుకే పాప పంకిలమైన ఆ పదవులంటే నాకు ఒళ్ళు మంట, కళ్ళు మంట, గుండె మంట.

ఇక అసలు విషయానికొద్దాం. నే చెప్పేది మిమ్మల్ని కోరుకునే దేమిటంటే నాకు మీ ఊరిలో ఒక చిన్న కుటీరం కట్టించండి రోజుకో యింట్లో అన్నం పెడుతుండండి అప్పుడు నేనూ మీతో పాటు మీదగ్గరే వుంటూ, మీ కష్టసుఖాల్లో పాలు పంచుకుంటాను. నాన్‌సెన్స్! ఏమిటి మళ్ళీ మీ గుస గుసలు! నాకేం ఆస్తి లేదనుకుంటున్నారా? లేక నేనేం బికారి ననుకుంటున్నారా! ఎన్నటికీ కాదు. నిజం చెప్పాలంటే నేనో కోటీశ్వరుణ్ని మా తాత మాజీ కేంద్రమంత్రి మా తండ్రి మాజీ రాష్ట్రమంత్రి, వాళ్ళిద్దరూ పదవుల్లో వుంటూ ప్రజాసేవ పేరుతో వారి పదిల సొమ్ము కొన్ని కోట్లు సంపాదించారు. అప్పట్నుంచి ఒకసారి హార్టు ఎటాక్ వచ్చి పరలోకానికి విశ్రాంతికోసం వెళ్ళారు. ఒకసారి అంత ఆస్తికి నేనొక్కణ్ణే వారసుణ్నయ్యాను. కాని ఆ డబ్బు ఎవరిది? ఎలా వచ్చింది? అని నన్ను నేను ప్రశ్నించుకున్నాను. యిది ముమ్మాటికీ ప్రజా డబ్బేనని నిర్ణయించుకున్నాను. వెంటనే ఖజానా బద్దలుకొట్టాను. చిత్తు కాయితాల్లా కట్టలుకట్టి గది నిండా గుట్టలు గుట్టలు పడివున్న ఆ నోట్లను చూసి నాకు

నేనే ముందు ఆశ్చర్యపడ్డాను. ఆ తర్వాత సిగ్గుపడ్డాను. దేశంలో డబ్బు కెందుకింత కరువొచ్చిందో సాక్షాద్దర్శనమైంది ప్రతి భాగ్యవంతుడూ ఇలా డబ్బు దాచేస్తే ఈ దేశమేమై పోతుంది? ఈ ప్రజలేమై పోతారు? అన్న ప్రశ్నలు కందిరీగల్లా నా మెదడును కుట్టడం ప్రారంభించినై. ఆ డబ్బు ఏం చెయ్యాలి? ఎవరికివ్వాలి? అన్న ఆలోచనలు జలగల్లా నా మనసును పట్టి పీడించసాగాయి. ఇంకా మా తాత తండ్రులు ఎక్కడ ఏం దాచారోనని ఏడుగంటలు ఏకధాటిగా మేడంతా వెతికాను. ముందు దొడ్డి తవ్వించాను. అందులో బంగారం బైటపడింది. ఆ తర్వాత బాత్ రూమ్ బద్దలు కొట్టించాను. భూమిలో వజ్రాలు దొరికినై.

ముందు దొరికిందంతా ప్రభుత్వాని కప్పగిందామనుకున్నాను. కాని పెద్దసముద్రంలో కడివెడు మంచినీళ్ళు పోయడం నిరర్థకమనిపించింది. ఆ డబ్బంతా బీదలకు పంచి పెట్టడం మంచిదనుకున్నాను. కాని అందుకు నా అంతరాత్మ అడ్డు చెప్పింది. బీదలను బిచ్చగాళ్ళుగా చేయవద్దని నన్ను హెచ్చరించింది. డబ్బుతో పేదలు బాగుపడకపోగా త్వరగా చెడిపోతారని బోధించింది. నిజమే తేరగా వచ్చే డబ్బు మనిషిని త్వరగా చెడగొడుతుంది. నేను యిచ్చిన డబ్బుతో ఒకడు తాగుబోతు కావచ్చు. మరొకడు తిర్గుబోతు కావచ్చు యింకొకడు పోకిరిపోతై పని మానేసి బజార్లన్నీ బలాదూరుగా చెక్కర్లు కొట్టొచ్చు. అందుకే పేదలకు డబ్బివ్వడం మానుకున్నాను. కష్టం చేసుకునేవాళ్ళ బ్రతుకుల్లో

నా కరెన్సీతో కలతలు రేవకూడదనుకున్నాను. ఐతే ఆ డబ్బును ఎలా సద్వినియోగ పరచాలని గంటల తరబడి ఆలోచించాను. చివరకు మానవసేవకన్న పశువుల సేవయే ఉత్తమోత్తమమని నిర్ణయించుకొన్నాను. వెంటనే పశు మేడలకు ప్లాన్స్ సిద్ధము చేయించాను. టెండర్ల ద్వారా కంట్రాక్టర్లను పిలిపించాను. వాళ్ళకు కోటిరూపాయలు ముందుగానే అడ్వాన్సిచ్చాను. కాని వాళ్ళింతవరకు మేడలకు పునాదులే వేవలేదు. కారణమడిగితే సిమెంటు దొరకలేదని ఒకరు ఇనుము కొరతని మరొకరు కుంటిసాకులు చెప్పారు. అదీ నిజమే మరి, అసలు మనదేశములో మనకు ఏది చాలినంత దొరుకుతుంది? నిజానికి కరువుకు మారుపేరు మనదేశము. నాయకులు వేసిన పునాది రాళ్ళలాగే ఆ మేడలు కూడా పునాదుల్లోనే ఆగిపోయాయి. కావలసిన డబ్బంతా ముందే పుచ్చుకొని కాంట్రాక్టర్లు మాయమైపోయారు. ఆ క్షణమే ఈ నీతిలేని మనుషజాతిమీద విరక్తి కలిగింది. మానవత్వము లేని ఈ మనుష్యుల్ని నమ్మేకన్న పవిత్రతకు మారుపేరయిన పశువుల్ని నమ్మడం నయమనుకున్నాను. అసంపూర్తిగా మిగిలిపోయిన ఆ మేడలన్నిటిని పశువులపేర రాసి పారేశాను. యీ ప్రపంచములో తొలిసారిగా పశువులకు రెస్టుహౌస్ నిర్మించిన ఘనత నాకే దక్కింది. మనుష్యుల్లో అనాథల్లాగే జంతువుల్లోగూడ దిక్కులేని వెన్నో వుంటాయి. అడిగి తమ కోరికలు సాధించుకోడానికి మనుష్యులకు నోరుంది. కాని పశువులకు నోరిచ్చి అడిగే అవకాశము లేకుండా చేశాడు

భగవంతుడు. ఈ విధముగా పశువులకు తీరని ద్రోహము చేశాడా దేవుడు,

రోడ్ల వెంటబడి ఎంగిలాకు లేరుకు తినే ఆవుల్ని ఇల్లూ వాకిలీ లేక బురద గుంటల్లో రెస్టు తీసుకొనే వరాహాలను, వానకూ, ఎండకూ తడిసిపోయే గార్దభాలను మునిసిపాలిటీ వాళ్ళ కబంధ హస్తాలకు చిక్కి తమ ప్రాణాలను కోల్పోయే కుక్కల్ని చూచినా మనసెంతగానో పరితపించింది. యీ దేశములో పశువులు ఎంత వెనుకబడుతున్నాయో నాకిప్పు డర్థమైంది? అలాంటప్పుడు వాటి సుఖశాంతులకోసం మనం ఎందుకు ప్రణాళికలు సృష్టించకూడదు? అసలు సోషలిజానికి అర్థమేమిటి? సమానత్వమని. మనుషులతో సమానంగా పశువుల్ని చూచినప్పుడే ఆ సోషలిజానికొక అర్థము. యీ విషయమువిూదనే ప్రభుత్వానికి పాతిక పేజీల అర్జీ రాసి పంపాను. ఇంకా అక్కణ్నుంచి సమాధానము రాలేదు. బహుశా నా అర్జీని చిత్తుబుట్ట దాఖలా చేసుంటారు. నాకు తెలుసు ప్రభుత్వం చెడుపనుల కిచ్చినంత ప్రోత్సాహము మంచి పనుల కివ్వదు. బ్రాందీ షాపులకు లైసెన్సిస్తుంది గాని బియ్యపుకొట్టు కివ్వదు.

ప్రభుత్వం సంగతలా విడిచిపెట్టండి మీరయినా పశువులు మీ పాలిట కల్పవృక్షాలు. పశువులు ప్రొద్దస్తమానం మీ పొలాలు దున్నుతున్నై, ఘూపనుకన్న బలమయిన ఎరువు లిస్తున్నై. తమ రక్తాన్ని పాలగా మార్చి మీ కందిస్తున్నవి తమ చర్మాన్ని మీకు చెప్పులు కుట్టిస్తున్నవి. తమ కొమ్ములతో మీకు దువ్వెనలు చేస్తున్నవి. అంతటి

ఉత్తమమైన పశువులకు మీరు గడ్డి పెట్టడం భావ్యంగాదు. మీరు హాయిగా యిళ్ళలో వుంటూ వాటిని మాత్రం వాకిలి ముందు, ఎండలో, వానలో, చలిలో వుంచడం న్యాయం కాదు. నా మాట విని పశువులకుగూడ మీతోపాటు సమాన హక్కులు, అవకాశాలు కలిగించండి

అసలు ఆ పశువులు పూర్వ జన్మలో మీలాంటి మనుషులేనన్న సంగతి మరిచిపోకండి. మీరు సత్యాన్ని తెలుసుకోకుండా పశువుల్ని హింసిస్తే వచ్చే జన్మలో మీరు కూడా పశువులుగా పుడతారు

(ఒక్కసారి ఉలిక్కిపడి, రాళ్ళు చెప్పులు తనమీద పడుతున్నట్లు నటిస్తూ) ఏమిటి? ఏమిటీ ఘోరం? మంచి చెప్పినందుకు నామీద రాళ్ళా, చెప్పులా విసురుతున్నారా? నిజమే మరి. మీకు మంచి రుచించదు. చెడులో వుంటూ చెడులో బ్రతుకుతూ, పూర్తిగా చెడిపోయిన మీకు మంచి తనము మహాపరాధముగానే వుంటుంది మంచిని పెంచలేని మీరే మంచిని చంపుతారనడానికి గాంధీజీ మరణమే ఒక ప్రబల నిదర్శనము.

సముద్రములో ఉప్పునీరులా ఈ లోకమునిండా చెడు నిండిపోయింది. నిజముగా మిమ్మల్ని బాగుచెయ్యడానికి ఈ యుగము చాలదు. బంగారపు పళ్ళెలలో భుజిస్తూ వెండిగ్లాసులలో కాఫీ సేవిస్తూ, పట్టు పరుపులమీద పవళించే నేను మీకు సేవచేయాలని వస్తే చెప్పులతో కొడతారా? అదీ పాత చెప్పులతో. ఏ పశువులకోసము నేను మీచేత చెప్పు

దెబ్బలు తిన్నానో ఆ పశువుతోనే వీటికి బుద్ధి చెప్పిస్తాను. వెంటనే పశువుల సంఘాలు పెట్టి, ఆ పశువులచేత వీరా పనులు చేయకుండా స్ట్రయిక్ చేయించి, వీటికి తగిన గుణపాఠము నేర్పకపోతే నా పేరు S. R. జు గా సే గాను. నాడిగ్రీ XYZ సాక్షిగా ఇదే నా శపథము! మానవత్వము లేని మనుష్యులు డౌన్ డౌన్! ప్రజాసేవ చేసే పశువులు వర్ధిల్లాలి ...ఈ మనుష్యులు డౌన్ డౌన్!! పశువులు జిందాబాద్! (అని కేకలేసుకుంటూ లోనికి వెళ్తాడు.)

—: సమాప్తం :—

విచిత్ర దుర్యోధనుడు

[బెల్‌బోటమ్ ప్యాంట్‌లో బిగించిన అరచేతుల చొక్కా, వెడల్పాటి బెల్టు, బూట్లు, కళ్ళజోడు, నెత్తిమీద దొరటోపీ, చేతిలో రోకలిబండలాటి ఆయుధం అతని ఆభరణాలు. తీవిగా నడుస్తూ ఒక పట్టణంలో ప్రవేశించి అక్కడి వైభవోపేతమైన రంగుల్నీ, హంగుల్నీ పరీక్షగా చూస్తుంటాడు.]

దుర్యో :- ఆహా! ఏమీ మునిసిపాలిటీ వారి మురికిగుంటల
మీద బారులుతీరి ముగ్గులుపెడుతున్న దోమల

భామల సౌందర్యము! అహో! ఇది ఏమి? నట్టనడి రోడ్డుమీద నడిసంద్రములాటి నీటిమడుగు కాబోలు! ఏమిటీ సువాసన? వికశించిన విరజాజులు గుబాళించే పరిమళంబు చందంబున సుగంధ ద్రవ్యముల బోలు వాసనలు నోరూరుటలు గొల్పుచున్నది. ఏమై యుండును? ఓహో! ప్లాటుఫారాలమీద తిండిలేక ఎండి - ఎండీ ... కడుపుమండీ - మండీ ... కృంగీ - కృశించి ఎవ్వడో చనిపోయిన బిచ్చగాని శవము కాబోలు!

ఇది ఏమి? ఓహో! శునకరాజము మూదిరే యున్నది. ఇదియునూ కన్నుమూసింది కాబోలు! మురిగి - పురుగులుపడి కంపుకొట్టుచున్ననూ పావం! మునిసిపాలిటీ వారికి తీరిక లేక - తీసుకుపోయే దారిలేక ఎక్కడి శవాల నక్కడే విడిచిపెట్టారు. ముక్కులు పగిలిపోవుచున్నవి. కడుపు రగిలిపోవుచున్నది. ఏమీ చిత్రము? (అంటూ కొంతదూరం నడిచాడు) నడిరోడ్డు మీద కాసారమా? అవును. ఇయ్యది కాసారమే!

ఇందులకు సందియము లేదు. మురికిపట్టిన అధినేత లంతా ఈ మడుగులోనే స్నానముచేసి భగవంతుని ధ్యానము చేయుదురేమో! ఆహా! ఎంతటి అదృష్టము పట్టినది ఈ పట్టణ పరిపాలకులకు? మురుగు కాల్వల్లో మురికిని కడుగుకొనుటకు మునుపటిజన్మలో వారేమి పుణ్యము చేసినారో గదా!

ఆహా! ఏమిరా చల్లదనము! ఉల్లముస్సై తము అల్ల నల్లన ఆకాశమునందాక తేలిపోవుచట్లున్న ఈ ఆక స్మిక చల్లదనమునకు హేతువేమై యుండును? కాళ్ళ క్రింద మెత్తగా - వత్తుగా తగులుచున్నది. స్పాంజీ కాదుగదా! (మరో రెండడుగులు ముందుకు వేశాడు) కాదు కాదు. ఇది మున్సిపాల్టీవారు తోలిన చెత్త! బజార్లన్నీ వూడ్చి వూడ్చి ఆ కసవునంతా యిక్కడ కుమ్మరించినారు కాబోలు! మునురుపట్టిన కతంబున చెత్తంతా మురిగి - నీళ్ళల్లో మరిగి కాళ్ళకు చల్లగా యున్నది (పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ మరో ఛోటికి వెళ్ళాడు) ఈ నగరము ఎక్కడూ మంత్రిగారు

దర్శనము చేసుకొనలేదు కాబోలు. వారి సుందర సౌధాల మధ్య అగాధాలవంటి అపురూప గోడ్లు తిలకించి వుంటే పట్టుపరుపులే తెప్పించుకుని నట్టనడి వీధిలో పరిపించుకుని హాయిగా విశ్రాంతితీసుకుంటూ గోళ్ళు గిల్లుకుంటూ పవళించాన్నే మర్చిపోయి యుండును. (మరి కొంత దూరం ఆశ్చర్యంగా చూశాడు)

ఏమిటీ విచిత్రము? ఇంతటి ప్రతిష్ఠ పేరుకుపోయిన ఈ నగరమ్మున ఒక్క దీపమూ కానవచ్చుటలేదు. కారణము గోచరించుటలేదుగదా! (ఇంకా కొంత దూరం నడిచాడు) మంచములోపడి చావు బ్రతుకుల్లోవున్న రోగిలా మసకమసకగా వెలుగుతున్న దీపము కన్పించుచున్నది. పాపము! దీపమ్ములార్పువారి దివ్యదృష్టికి రాలేదేమో! ఆహా! ఈ నగర సౌందర్యము నయనానందకరముగా నున్న కారణంబున కాబోలు...మనసు ఏలనో వేయి గుర్రాల పరుగులు తీయుచున్నది. దేవతలైననూ దివినుండి దిగివచ్చి-

తన్మయులై - తల్లక్రిందులై మళ్ళీ దేవలోక ప్రస్తావన మర్చిపోదురు. ఇది నిశ్చయము - నిస్సందేహము- నిశ్చల నిశ్చయము. (మళ్ళీ కొంచముదూరం నడిచాడు)

ఈ కాసారంబున కొంచము దప్పిక తీర్చుకుని రోడ్డుప్రక్కన ఆకులు రాలిన చెట్టునీడన విశ్రమించి అటుపైన ప్రయాణము సాగించిన నన్ను కొట్టువారలెవ్వరు? (చేతిలో వున్న ఆయుధము అవతల పడవేసి మెల్లగా వంగి తేరిపార చూశాడు) ఆహా! ఏమీ ఆనందపారవశ్యము? నీటిమడుగులో సాటి మనిషి సాయము లేకుండానే స్నానమాచరించుచున్న దేవకన్యలు దిగంబరులై కళ్ళు మిరుమిట్లు గొలుపుచున్నారే. నేనెంతటి అదృష్టముచేసి జనించితిని - ఎంతటి అపురూపవరాలు బడసి భూమిమీద పడితిని! ఎవరు వీరలు? (తిరిగి కళ్ళకు చేయి అడ్డం పెట్టుకున్నాడు) నట్టనడివీధిలో పట్టపగలే దిగంబరులై - దివ్యలోక సుందరీమణులై - స్నాన మాచరించు

చున్న వీరలెవ్వరు? మాటవలుకుటకు నోరురాని వీరు మానవమాత్రులు కారా ఏమి? అహో! నేనెంత పొరపడితిని? ఎంతటి దిగ్భ్రాంతికి లోనయితిని! నిలువులోతు నీళ్ళలో నిజముగా దివ్యకాంతలే దిగివచ్చి దిగంబరులై స్నానము చేయుచున్న వారలే యని భ్రమపడితిని. కాదు కాదు. ఇవి మత్స్యములు. ముత్యముల బోలు మత్స్యములు! నిర్విచారులై - నిరాడంబరులై - నిరాధారులై నిత్యనూతనంగా నృత్యములు చేయుచున్నవి! మృత్యువును సైతము లెక్కచేయని పారవశ్యమున పరుగులు తీయుచున్నవి. ఏ జాలరి జోలె వేచియున్నదో వీటిని దాచుకొనుటకు? (మరికొంత దూరం నడిచాడు ఏదో పరికించి చూశాడు.)

ఓయీ! నీవు ఎవ్వాడవు? ఏకతంబున ఆ చెట్టుకు వ్రేలాడుచుంటివి? పలుకవేమి? నీలో ప్రాణములు లేవా? మాట్లాడవేమి? (పరీక్షించాడు) ఓహో! ఉరి త్రాడుకు వ్రేలాడబడి ఆనందముగా ఊయలలూగు

చున్న నీవెంత ధన్యుడవోయీ? విజాయితీని నిలువుకా వురితీసి- బట్టుకు ఊచులవేసి- వ్రాగిస్తూ- నిరంకుశ పాలన సాగిస్తున్న పెత్తందారులెంత త్యాగమూర్తులు! (దూరంగా పారచూశాడు) అచ్చట మరో కాసారము కానవచ్చుచున్నది. అచ్చటి కరిగి తృప్తిగా స్నానమాచరించి దాహము తీర్చుకొని పోయెదగాక! (అంటూ అటువేపు నడిచాడు. దిగబోయి కాలు జారిపడ్డాడు.) అబ్బా! గుడ్డివాళ్ళను కుంటివాళ్ళను చేయుటకై రోడ్డుమీద మట్టికుప్పలు తోలిన పట్టణ ప్రాభవంబెట్టిదని వర్ణింతును? మోకాళ్ళు పగిలినవేమో! (చూసుకున్నాడు. దిక్కులుచూస్తూ) ఏమిటీ కిలకిలా రావములు? ఏమిటీ పెదవులపై లాస్యము చేస్తున్న హాస్యములు? ఎవ్వరివై యుండును? ఆహా! గుండెలను కదిపివేస్తున్న మందహాసములు! ఏ నెచ్చెలి పెదవుల నుండి రాలినవి? ఓహో! నీవా? నీవా నన్నుచూసి నవ్వినది? నీవా పరిహాసాలతో నా ప్రాణములు తీయుచున్నది? ఎవ్వరిదానవు? మాటలాడవేం?

అడుగు మిన్న కొలదీ పగలబడి - విరగబడి నవ్వుచూ
నన్నింకా కృంగదీస్తున్న నీవు ఎవ్వరిదానవు? ఏమిటా
వాలుచూపులు? వాలుజడను భుజము మీదుగా
వేల్లాడవేసుకొని చేతిలో పట్టుకొని ఆడిస్తూ కొంటెగా
ఇంటికి నా మాన ప్రాణములు తోడేస్తున్న నీవు
తెలుగుజాతి ఆడపడుచువు కాదా? ఏమనుచుంటివి?
మా కాళ్ళకు దెబ్బలు తగిలి - బొబ్బలు పగిలి - చిత్తము
చిందరవందరై ఏ సందున బోదమా యని ఆలోచ
నలో పడ్డ నన్ను చూసి పరిహాసము చేయుచుం
టివా? వంచకీ! ఏమిటి? అందరిదానవా? అట్లయిన
కులసతుల పతులను యింటికి రప్పించి, వగలతో -
వయ్యారములతో ముంచించి వశ్యమ్ము కునే కులవంచ
కివా నీవు? పందెము వేసి పరువాలను పదిమందికీ
పంచియిచ్చే పతితవా నీవు? అవును. ఇది స్వతంత్ర
భారత దేశం! వృత్తులు కోల్పోయి - మేధాసంపత్తు
లతో వృత్తులు పెంచి - ఉద్యోగ భవిష్యత్తును
బంగారము చేసుకునే భాగ్యనగరములో యింకనూ
కులవృత్తినే నమ్ముకొని - మానాభిమానాలు అమ్ము

కుని - జీవితాన్ని చీకటి చేసుకున్న దొరసానివా నీవు? ఛీ! ఛీ! మగతనము లేదని మదనపడే నీ [illegible]డ తనమును నేను అసహ్యించుకొంటిని! నన్నొక అసభ్యురాలిగా జమకట్టితివి? (మళ్ళీ వెనక్కి తిరిగాడు) పావలాకు పదినిముషాలు సుఖాన్ని కంచిపెట్టే ఒక పతిత పరిహసించిన పిదప యిక నాకీ ప్రాణములు ఏల కావలె? పదునాల్గు భువనమ్ముల నొక్క పెట్టున ఎత్తివచ్చినను లెక్కచేయక ఒక్క గదాదండము వంటి రోకలిబండచే నుక్కడింపజేయగల ఉత్తముండ నగు నన్నె చూసి ఒక్క ఆడది నవ్వి అవమానము చేసిన యింక నాకీ వూపిరి ఏల వుండవలె? మొన్నటి ఎన్నికల సంరంభములో రెండు వేల రూపాయల నాటుసారా తెప్పించి అలవాటు వున్న ప్రతివాడి నోటికి అందించి నిషాతో వాళ్ళ గుండెల్ని నింపించి ఒక్కొక్కడిచేత లెక్కకుమించిన ఓట్లు పోలుచేయించిన ఈ విచిత్ర దుర్యోధనుండు ఎంతటి ఘనుండో నీకేమి ఎరుక? అవును నెచ్చెలీ! అవును. ఒక్క రోకలి బండ నా చేతనుండ ఏ రౌడీమూకయైనను పారి

పోక తోక జాడించక యుండునా? పాదములపై పడకుండునా? ఓసీ పగలరాణీ! దిగంబరుడనై, నిరాశ్రయుండనై నిరుడు నిర్మల ప్రాణములు ఈ పచ్చల పిడిబాకుతో తీసిన నేరము సైతము ఉండకనూ నా వీపాదికి రాక- అనుమానము లేక ;- అడిగే దమ్ములేక - రమ్మన లేక - కిమ్మనక చట్టము సైతము నోరు మూసినది. ఏమనుచుంటివి? ఓసీ కులుకుల రాణీ! నాతో పోటీపడ్డ నారాయణరావును నాటుసారా తాగించి - నమ్మించి - నాగుంపీరు చావిడిదగ్గర గిల్లేసి కొల్లేటికి పంపితే నారాయణపట్నం చేరుకున్నాడు నెచ్చెలీ! అవ్వూరి మొనగాళ్ళంతా మీసాలు మెలిపెట్టి - పంచలు ఎగగట్టి జబ్బలు జబ్బలుగా - పుజ్జీలు జ్జీలుగా - పిడికిళ్ళు బిగించారేగాని ముందుకొచ్చే ధైర్యములేక - మనస్థైర్యము లేక నోరు మెదపలేదు - కాలు కదపలేదు, ఏమనుచుంటివి? నాకు మగతనము లేదనియా నీ అభిప్రాయము? ఓసి పాపిష్టిదానా! కళ్ళకావరముచేత పళ్ళు కొరివ్వి ఏహో ళ్ళు రువ్వి ప్రేలుచున్న నీ నాలుకను వేయి చీలికలు చేయుచుండిన- ఈ విచిత్ర దుర్యోధనుండు పుత్త్రముండు - జీవించుట వ్యర్థము నిరర్థకము. ఏమీ

చిత్రము? ఇంతలేసి కన్నులతో వింతవింతగా చూసి-కిలుక్కున నవ్వి నవ్వి- వగలూ హొయలూ రువ్వి రువ్వి-చటుక్కున తలుపులు మూసుకుని చటుక్కున వెళ్ళిపోయిన యీ పతితను పరాభవించకుండిన- ఇక నేనెందులకు? నా దొంగల పరివారమెందులకు? నా వ్యాపారమెందులకు? ఏది ఏమైననూ ఈ వలపుకాంత ఋణవు తీర్చి - దాని సోయగమంతా దోచి- నేనూ పురుషుండనే- మానధనుండనే - పుత్త్రుండనే- అని బుజావు చేసుకొనకుండిన నా ప్రతిష్ఠ అప్రతిష్ఠపాలగును. (మళ్ళీ అటు వేపు నడిచాడు) వోసీ నవ్వులరాశీ! తలుపు తెరూ! ఏమనుచుంటివి? జేబులో కానులు లేవనుచుంటివా? ఎంత కావలయును నీకు? ఎంత సమర్థించుకున్న - సరసమ్మునకు సిద్ధపడుదువు? తలలు తప్పించుట- మాటలు మార్చుటలో అందెవేసిన వందెగాడినై అఖండ కీర్తి ప్రతిష్ఠల కలితుండనై చట్టానికీ, చరిత్రకూ భయపడి - ఒంటరినై - తుంటరినై - ఎక్కడెక్కడో తిరుగుచున్న నా ప్రజ్ఞాప్రాభవాలు అర్థముగాక- యింకనూ వ్యర్థముగా వుచ్ఛరించుచుంటివి నెచ్చెలీ! నీ మత్సరము మానకుండిన

ఇంక నాకీ మగతనమేల? (తలుపు దగ్గరకువెళ్లి కొట్టాడు) తలుపు తెరూ! వెయ్యిరూపాయలేగదా నీవు కోరినది! నా ఎడమచెయ్యి ఎవ్వరి జేబులో పెట్టినా అది వెయ్యిరూపాలకట్ట పట్టుకొనును! నీకు ఇచ్చుకొనును! తలుపు తెరూ! (ఇవతల కొచ్చాడు.)

అవమానము ... సహించరాని మహావమానము! దుష్టదుర్యోధన చక్రవర్తి జీవితము దుర్భలము- దుస్సహము! ఒక్క ఆడదాని నవ్వుల ధాటికి తాళలేక ఎండకు కరిగే తారులా తారుమారయిన యీ విచిత్ర ధుర్యోధనుని బ్రతుకు నిర్వీర్యము- నిష్ప్రయోజనము- నిస్సారము! అసలు సారా పాట పాడు తెపంబున పయనమై యిల్లువిడిచిన నేను నగర మధ్యంబున కేల రావలె? వచ్చితినిపో- చెట్టుకు వ్రేలాడుతూ వూయల లూగుచున్న శవాలనేల తిలకించవలె! తిలకించితినిపో- ఆ మునిసిపాలిటీవారి మురుగు కాల్వల మీద ముగ్గులు దిద్దుతున్న దోమ కన్యలనేల కాంచవలె? కాంచితినిపో- ఆకాలువలత్రొక్కనే కాలుజారి- పడి- ప్రాణములు పోగొట్టుకొని- దిక్కులేని చావుకు గురై- బలై- మురికి కంపు కొడుతున్న బిచ్చ

గాళ్ళనూ- కుక్కల్నీ- పందికొక్కుల్నీ- ఏల చూడవలె? చూసితినిపో- నడిరోడ్డుమీదమత్స్య రాజములు నగ్న నృత్యాల దృశ్యాలనేల చూడవలె? అక్కడి కేల నడుగవలె? అరిగితిపో- కాసారముల నందేల దాహము తీర్చుకొన సాహసించవలె? సాహసించితిని పో- కాలుజారి ఆకాసారమున ఏలపడవలె? పడితిని పో- దూరమునుండి ఆ దొరసాని నవ్వుచూ మగతనంబు లేదని పరిహాస వచనంబుల రువ్వుచూ నన్నేల కించపరచవలె? ఏల వంచించవలె? అహా! ఇంతటిఘోర పరాజయము జరిగిన తర్వాత వెధవ ప్రాణములు బొందిలో నిలువుకొని సారా కొట్టుకు వెళ్ళినచో ఎల్లరకూలోకువై పోదునుగదా! (ముందుకు విచారంగా- బరువుగా నడిచాడు.) ఓయీ! నీవు ఎవ్వాడవు? నీ పేరు ఎర్రిటోపీయా? అట్లయిన ఈ ప్రదేశంబునకు ఏల వచ్చితివి? ఏమనుచుంటివి? ఆహా! సానివాడల సంచారము చేయుచున్న నన్ను పట్టుకొనుటకు వచ్చితివా? ఆహా! కాలమెంత దయమాలినది! అనుకూలించక పోతే "వసుదేవుడంతటి వాడే గాడిద కాళ్ళు పట్టుకున్నాడు" అని శాస్త్రములు

ఘోషించుచున్నవిగదా! కాంతలు నివసించు చోటికి ఏకాంతముగ ప్రవేశించి యిరకాటములో పడితివిగదా! కటకటా ఎట్టికష్టములు వాటిల్లినవి! ఎంత దైన్య స్థితి ఏర్పడినది! ఓయీ! నీవు నన్ను విడిచిపెట్టవలెనన్న నీకేమియుట్లు చెప్పవలె? ఏమిరా! లంచమన్న నీకిగిట్టదా? ఆదేమిరా? నీవు భార్యాబిడ్డలను సుఖముగా పోషించ నిచ్చ గలవాడివి కాదా ఏమి? అవును జీతముచాలక-జీవితాలనుచీకటిచేసుకున్న తెలుగువారి తెలివితేటలు-కోటతెల్లముగా నేనరుగుదును! ఏమిరా యితని స్వభావము ఎంతకనుమారకున్నది. ఓయీ! నేనెవ్వడినో ముందుగా ఎరింగిన నీవు తోకజాడించెదవు అట్లుయున నాలకించుము ఉత్తముండనగు విచిత్ర ధుర్యోధనుండను నామధేయుండను నేను! మొన్నటి ఎన్నికల జాతరలో పాల్గొంటు సభ్యులుగా ఎన్నికయిన పానకాలరాయుడు గారి భార్య తమ్ముడిని. వారి బావమరిదిని ఏమి అలా గుడ్లు తేలవేసి — తెల్లబోయి చూచుచుంటివి? మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారి మూడో భార్య మేనత్త కొడుకును- వారి పోదరుండను. మనజిల్లా అధికారి పిన్నమ్మకు స్వయానా

మరిదిని- వారికి సారథిని. నేను తలుచుకున్న నిన్ను ఏడు జిల్లాల అవతల పారేయించగలను! ఏమిరా? ఇంతకు ముందే అన్ని జిల్లాలు తిరిగితివా? అట్లయిన నన్ను పట్టుకొనుట తథ్యము! ఆహా! "బలవంతమైన సర్పము చలిచీమలచేత జిక్కి- చావదె సుమతీ" అని బుధులు చెప్పిన సూత్రము వ్యర్థము కాదన్న మాట! ఓయీ! రమ్ము! ముందుకురమ్ము- నన్ను పట్టియిచ్చిన సాహానికి మెచ్చి వ్రిభుత్వం నీకిచ్చే ప్రమోషన్ వల్ల నీవుగొప్పవాడివై పోవడం నాకూ సంతసమే. కాని నా దగ్గర అరకోడికూర- నాటు సారా వున్నది రుచి చూసెదవా? ఏమిరా; ఆ రెండూ నీకు ప్రియమైన ఆహారములా? అయితే రమ్ము- ఆర గించుము— కడుపార ఆరగించి కైపెక్కి- కైలాసము తృప్తిగా చూడుము. (అంటూ అందించాడు) ఆహా! బాధ్యత- బాధ్యతఅని వాగి, వాగి... తృటిలో మధు రామృతము సేవించి- మత్తెక్కి- మెత్తబడి- వచ్చిన దారి పట్టిన నీవెంత ఘనుండవోయీ! విజయము... మహావిజయము... ఈ విచిత్రి దుర్యోధనుండు

విజయ గర్వముతో సర్వము మర్చిపోయినా ఎదురు లేదు. మనదే విజయం— మనదే విజయం— (అంటూ పెద్దగా నవ్వుకుంటూ దూరంగా వెళ్ళిపోయాడు.)

—: శుభం :—

ఎలక్షన్ పిచ్చోడు

[అది నాలుగురోడ్లు కలిసిన బజారు. అప్పలరాజు ఎడంచేతిమీాదుగా వ్రేలాడుతున్న పూలదండతో ఆ బజారుకు వచ్చాడు. టనీను, పైకెగదోపిన కట్టుపంచ, తలగుడ్డ అతని ఆభరణాలు. దూరంగా ఎవరో పిలిచినట్లు వెనక్కి తిరిగి చూశాడు. ముసి ముసి నవ్వులతో రెండు చేతులూ కలిపి యిబ్బందిగా నమస్కరించాడు.]

అప్ప: దండాలండి! అయ్యబాబోయ్! తవఁ కాళ్ళకాడ బతికేవోణ్ని. కళ్ళు సత్తిబాది కెల్లిపోతాయేటండి

మరీను? సిన్నయ్యగోరా! తవంర్ని సూళ్ళేదు దొరా దండాలు.

అయ్యబాబోయ్! ఆలాగనెయ్యమాకండి. అంతా తవంరి సలవేగదండి మరి? ఎందుకంతా రేటండీ? బేగ! ముందుకొచ్చేత్తంటేను? ఇదండి - ఇది - మరండి - దండగదండీ! వూద్దింప. (అంటూ చేతిమీద దండను ఓసారి తృప్తిగా సూసుకున్నాడు) నా సామిరంగా! బుల్లెబ్బాయిగోరూ! మావోళ్ళంతా నా మెళ్ళో పడేశారు, నా నేవోం మా ఆడదానికేద్దామని అట్టుకొచ్చేత్తన్నాను. అంతేనండి.

అయ్యబాబోయ్! అక్కడే వుంచండి కిటుకు. మరండీ! కులపోళ్ళంతా కూడబలుక్కుని ఎన్ను మా వార్డుమీద నిలేశారు. గెలిపించిపడేశారు, అంతా మా ఆడదాని సలవేనండి. అమ్మతోడు!

ఏటండి ఆలాగనేశారు? తల్లి సిగ్గోయ్యా నా పెళ్లాం ముండ సలవ నేపోతే నాను పడిపోయి వుందునండి! వత్తానండయ్యగోరూ! (రెండడుగులు నడిచాడు వెళ్ళే వుద్దేశ్యంతో. మళ్ళీ ఆగిపోయాడు. కిసకిస నవ్వుకుంటూ.)

ఆయ్యబాబోయ్! పెద్దయ్యగోరా! దండాలుండి దొరగోరూ దండాలు. నావండి - అప్పల్రాజుగోణ్ని - పాకిరేవుబండకాడ పాయంకాలందాకా తవరు యిడిసి పడేసిన బట్టలుతికే అప్పల్రాజుగోణ్ని దొరా!

ఆయ్యబాబోయ్, అంతమాటనమాకండి. (మళ్ళీ వచ్చాడు అమాయకంగా) ఆదేటిబాబో? గొప్పొణ్ణయిపోటానికి నానేవన్నా గోరీ కట్టించుకున్నానా యేటి? ఆ మాట... ఆర్లేరండి బాపనయ్య పంతులు గోరు! ఆరు సెబుతా రండి. ఏవఁనంటే- "ఓరి ఎర్రి మొగ్గా! ఇలా యిగ్రం కట్టించుకోవాలంటే ప్రజల సేవ సెయ్యాల- ఒళ్ళ కాళ్ళుదానవడి ఏడుకోవాల" అని ఏంచేతంటే అంచేతేనండి.

నానేవఁన్నా నామాలెట్టుకుని ఏడుకొండలవాన కూకున్నానా యేటి? ఎలచ్చనులో గెలిశాను అంతే గదండి. ఆడుపుట్టి నాదికాదు బాబో - మా ఆడదాంది. వత్తానండయ్యగోరూ! (అంటూ చకచకా నడిచాడు)

ఒరేయ్ గవుఁరీ! నాయాల్దాన రాయే బేటికి. తల్లి సిగ్గొయ్యా నను గెల్పిశానే! ఏటే ఎర్రిమొగవా!

వల్లమాలిన సిగ్గొచ్చిపడ్డది? గెల్చానే - మొగోడుగా నిల్చానే! ఓసి నీయమ్మకడుపు కాల! ఏటే చేటి రమ్మంటే గమ్మున వూరుకుంటావ్? ఏటిసెయ్యమంటావే? పెద్దోరంతా ఎదురవుతావుంటే ఆరికో దండం పారేసి కొంప చేరేతలి! గండం గడిచినంత పనయింది. ఎంచేతంటే - అంచేతే మరి.

ఏటే? ఆళ్ళంతా ఓట్లేసి గెలిపించటానికి కారణం నువ్వా? (నవ్వుకున్నాడు సిగ్గుగా, బిడియంగా) కాదు లేవే! నీ నవ్వు- అమ్మతోడు! ఎంచేతంటే- అంచేతే మరి! నాసావిరంగా! నీ పెదాలు తమలపాకులతోడాల్లాగుండాయ్ గవిరీ! అందుకేగా మోసు నాయాల్ది నువ్వు నగుతావుంటే మొఖమంతా జిల్లుంటాది - గుండెలో గుబులవుతాది.

అందుకేనే గవిరీ! నాకిన్ని ఓట్లు పడ్డాయ్ మరి - గెలిశాంమరి! అద్గో అదేనే! నీకాడున్న మాలావు సెడ్డ సిక్కు. ఎరికే లేవే. నువ్వు మాలావు అందంగా వుట్టావ్. నాను కాదన్నానా యేటి? నువ్వట్టా ముద్దొచ్చేలాగున్నావనే ఆళ్ళంతా నామీన పడ్డారు. నా నేవోం

ఆళ్ళ కాళ్ళమీదపడ్డాను. వార్డులో నిలబడ్డాను డోకా నేకండా డోలు మోగించి మరీ గెల్చాను.

నా యాల్దావ నాకు వళ్ళు రేగిందంటే కుమ్మేత్తాను మరి. ఆఁ! బేటికి రమ్మంటే పాకిట్లోవుండి వాగుతున్నావు? పట్టునా యేటి ఓ పట్టు? ఓసి నీ తల్లిసిగతరగా - ఇంతలావు ప్రెజానాయకుణ్ణాట్టుకుని "నీ జిమ్మడ" అంటున్నావా? శేయ్ గవిఁరీ! గమ్మున బేటికి రాపోతే నానే లోపలకొచ్చేత్తాను - ఏసేత్తాను యాం దండ! ఆసి నీ ఎర్రికూల! వద్దంటూ వేటవే? మనోళ్ళంతా పొగడి, ఒక రేత్తిరంతా తీర్మానం పాస్జేసి, నా మెళ్ళో ఈ దండేసి, ఒక దండంకూడా పడేసి దీవించారే!

ఏటీ! శేయి గవిఁరీ! నాకు తెలవకడుగుతాను నాను నీకు మొగుణ్ణా - లేకపోతే పగోణ్ణా? సెప్పేగవిఁరీ మొగుణ్ణేగందా. ఇప్పుడు నాను ఏటిసేత్తాను సెప్పే? అయినా లోపలచేసే ఎదవపని ఇంతమంది సూత్తుండగ బేటిసేత్తానా యేటి నీ పిచ్చిగాని? జాగుసేత్తా

ఏటి మరి జమీందారు బిడ్డలాగ. ప్రెజానాయకుడి పెళ్ళానివా నువ్వు?

అయితేమటుకు బేటికి రాకూడదాయేటి? ఎవుడే ఎకవ సచ్చినోడు నీకు సెప్పిందీమాట! అలాగని మరి రేకట్నుంచి కాళ్ళూ, చేతులూ ముడెట్టుకుని- పరంవటి లో కూకోని ప్రెజా నాయకుడి పెళ్ళాని గంవా అనుకుంటే... పూరోళ్ళ గుడ్డలుతికేదెవురే మరి?

నానా? ఏటీనాన? ఓసి నీ తల్లి సిగ్గొయ్యా సెయ్య బలిసిందే నీకు- ఇంతలావు ప్రెజానాయకుణ్ణెట్టుకుని ఆరి గుడ్డలుతకమంటావేటే? గూబ గుయ్యమంటాది నోర్మూసుకో- ఏటా సిగ్గు? గులాబి మొగ్గలాగ... ముడుసుకు పోతుందేటే నీ మొగం.

ఆసి నీసిగ్గు సితకా - నిన్ను బండకేసి పుతకా- ఏటే కలబిరుసు? ఓసి నీయమ్మకడుపుకాల. అయ్యన్ని కట్టిపెట్టెహే- ఎంచేతంటే అంచేతనే మరి. నాను గొప్పోణ్ణయిపోనాను గందా! అందేత. ఆరిద్దని

నువ్వు, నీపని ఆరా సెయ్యాక తప్పదు. నానేటి సేత్తానంటావేటి? బెద్దముడిసి నయ్యానుగాద మరి. పూరు దిగానబడి సేవ సేయాలమరి. ఇంతమట్టుకు నీపని నాను ఏవీ సెయ్యాలేదా?

అదేనే- ఆసియ్యాబలిసిన మాటలకే పళ్ళుముండేది- అసలు నీతల్లి సిగ్గొయ్యా పెళ్ళయినప్పట్నుంచి సూత్తన్నా - నానంటే నీకు యిదినేదే...యిది... ఇదంటే తెలవదా యేటి? అదేమరి ఎంచేతంటే- అంచేతనే మరి?

ఒతే గవిరా! ఓమాట నిజం సెప్పే - ఆయాల మన పెళ్ళయ్యాక మూడో రేతిరి- ముత్తయిదులొచ్చి మనిద్దరినీ వోగదిలోకి నెడితే- నాయాల్ది ఏంచేశా! సెయ్యి! కందకుండా బేటికెల్లిపోయి- గడేసుకున్నావ్. కోడి కూతేత్తేదాకా నాగోడు యిన్పించుకోనేను. ఎంచేత అంచేతే మరి!

నా పావిరంగా గజ్జల గుర్రింనాగ గంతులేత్తావే గాని వంటదిగాన సెయ్యెట్టనిత్తావేటి! పొట్టావులాగ కొరకొర, నురనుర సూత్తావుగాని. నగుతా నడిరేత్తిరి

లేపితే నాయాల్ది ఆవులిత్తా అవతలకెళ్ళిపోతావు వళ్ళు నొప్పులంటావు, కళ్ళు మంటలంటావు, వల్లగా దంటావు. ఇంతకీ బేటికి రావన్నమాట! (రెండడుగులు లోపలకేశాడు.)

నాయాల్ది గవిరీ! నాను లోనికొచ్చానంటే వడేత్తాను మరి ఈ దండ. శెయ్ గవిరీ! ఈపూటన్నా చూసింతనవ్వే...కిలుక్కున నవ్వితే సాలు గవిరీ! కిలుక్కుమంటాది మనసు. ఎంచేతంటే అందుచేతనే మరి. అంచేతంటే ఎందేతంటావేటె హే-ఎర్రి మొగవా నువ్వు సొప్పినట్టే ఇప్పేసుకుంటాన్లేయే.

ఏటీ? మనయ్యగోరికే ఓటెయ్యమంటావా? ఆలాగనేమరి! ఓటేత్తానని మాటిచ్చినా బేటికి రావు. వో ముద్దునోటికియ్యవు ఏటే నీ కులుకు? (బజారు వంక చూశాడు. చేయి అడ్డం పెట్టుకుంటూ.)

అయ్యబాబోయ్! దండాలుండయ్య గోరూ! దండాలు. శేయ్ గవిరీ! అయ్యగారొచ్చేశారు. మంచ వెయ్యాలే గవిరీ చూత్తంటావు. అబ్బె నేదండి నాయా

ల్లి మా ఆడదానికి మాలావు సెడ్డసిగ్గండి. ఏటండీ అలా గనేశారు? దాంతల్లి సిగతరగా- దానెవ్వారం నాకన్నా తమరికే బాగా ఎరికా? ఎంచేతండీ?

వోహో! అంచేతన్న మాట? కాదంటండి మరి తేదిం దగ్గరున్నంది తవకింద బతికేవోళ్ళం. తమ రిడి చేసిన గుడ్డలుతికే వోళ్ళం. అంచేతనే గదండి నాను గెలిశింది. ఇంకా కిటుకేటి బాబో- కిటుకు. ముంచేశా రా ఏటి కొంట? ఏటే గవిరి! కిటుకంటారేటి కిటుకు? అసి సీతల్లి సిగ్గొయ్యా ఏటే అలా కిలుక్కున నగుతున్నావు? అయ్యగోర్ని చూసేతలికి ఆనందం పొంగిందా ఏటి? అంచేతేగదటే - మనం ఆరికాళ్ళ కింద బతుకుతుంది? అసి నోర్మూసుకోయే పోసుకోలు దానా!

అయ్యగోరూ! తవరొద్చింది దాన్నడగ మంటా రేటండీ మరీనూ? అదొట్టి ఎర్రిబాగుల్దయితేను- నాను మటుకు తవరు సెప్పిందానికి కాదంటానా యేటి? వోటిమ్మంటారా? గవిరా! అయ్యగోరు నాదిమ్మంట న్నారే. ఆరికేపిత్తానని ముందే సెప్పేశావా?

ఆసి నీతల్లిసిగతరగా. వో మాట సెప్పనేలేదేటి? ఎంచేతంటే అంచేతేనా? అయితె సన్లె బాబుగోరూ! తప్పేవీ అనుకోనంటే వో మాట అడుగుతాను. మారెందుకు బాబు? మాటియ్యండినాకు. దీంతల్లి సిగ్గోయ్యా- మాటిత్తే మాడోనాటి కల్లా సాటుగా సారా కొట్టు కెళ్ళిపోద్దిగదండీ మరి? కరకట్టుగా నా ఓటు మీకే యిచ్చేత్తాను. ఆ పెసరట్టు నాకు కడయ్యండ ఏటంటారు? పెసిరెంటా? అదేనండి నోరు తిరిగి సావటంలేదు. ఆ పెసిరెంటు నాకొగ్గయ్యండి. యియ్యాల్లేదండా రేటి బాబు. మావోళ్ళంతా నామీన ఆశెట్టుకుని- ఆవురావురుమంటుంటేను.

ఆయ్యో బాబోయ్... అలాకుదర్దు మరి-ఆనక మొగమాటా ఒద్దం వొత్తె మావోళ్ళంతా నీ మొగమీన్ద వూసేత్తారు. నా వూసె త్తరు గూడాను- ఆదేటి బాబో! అపవాదాలకాడబతికే వోళ్ళం- బీదసోళ్ళం- మాకూ సీమూ, నెత్తురూ వుండాయి బాబు! మాట మీన నిలబడే అలవాటు వున్నోళ్ళం దొరా! మొగమాటం ఆడమాకండి. నేకులెత్తి మొక్కుతానుమరి.

ఏటే గవురీ! అరిగె బెయ్యాక పోతె నాతో కాపరం సెయ్యనే సెయ్యవా? ఎంచేత? అంచేతేనా? వాసినీ

తల్లి సిగతరగా! ఎంతమాటన్నావే నాయాల్దానా! మా పన్లన్నీ తవరే జేసి పెడతారు బాబు! నిజవేమరి! నా వాళ్ళు నన్నేవంటారో ఎరికేనా మీాకు! ఇళ్ళదే వుంది? ఎదవ్వులూ- అరకాయసారా, అరపేటు కోడి కూరా- ఇళ్ళమొకాన పడేత్తారా? నోరెత్తివాణ్ని కడ్డీ వెళ్ళి తోసేత్తారా!

అలాగయితె సర్లే దొరా, నాది తవరికే యిచ్చెకు టూసు. నానువుచ్చుకునేదేటి బాబూ- యిద్దూరంగా కపోతెను. ఇడగమంటే బోల్డన్నివయాలున్నయ్ మరి కరారేనంటారా! అయితె యికేం- కాయం ఎంజేతనంటె అవతలీధిన అయ్యగోర్ని ఇసిడెటుకు జేత్తె ఆయిదేళ్ళదాకా అగపళ్ళేదంట. అంచేత- అదే పండి- మారండి మా సిన్నత్త కొడుక్కి- ఓ తమ్ముడున్నాడండి - సదూకుని పట్టా పుచ్చుకున్నాడు గూడాను. అడిగో వుద్దోగం సూడాం ఎంతవుద్ది?

అంతైనేటుండి బాబూ? సెబితె శాలావున్నాయ్, మా ఊరసామి గాడు లేడండి! అడిగో పెయ్యేటు మడిసుందండి. దానికి సారాపాట యిప్పించాలి. ఎంత వుద్దీ? అంతైనేటుండి! పూరజక సంఘవోళ్ళు గుడ్డ

లుతకటానికి సిద్ధయిబ్బందడిపోతున్నారు. దిగుడుబాయి కాడ అరేసుకోడానికి పోటుకావాలి. ప్రత్యేకంగా ఒక సెరువుసూడాల. ఎంతవుద్ది? ముందీయిసయాలు తెల్పండి. వుజ్జోగాని కెంతవుద్ది? సారాపాట కెంతవుద్ది? సెరువు రావటాని కెంతవుద్ది? ఆరేసుకు నేసోటు కెంత వుద్ది? ఈటి సంగతి తెల్పండి మరి!

అయ్యబాబోయ్! అయిపోటం ఏటండి! బోల్డన్ని విషయాలున్నయ్ మరి! తవరుఒప్పేసుకుంటేసరే మరి! లేపోతే అంతేమరి! సొంత యిసయాలయితే అంతులేకండా వున్నాయి దొరా!

మరండీ మా ఆడది లేదండీ! ఆదేనండి- గవిరి! దానికో ప్రియుటుగాడున్నాడండి ఆడెప్పుడూ యీరాది గుమ్మంలో నుంచోని దీన్ని చూసి ఇకిలిత్తా వుంటాడు. ఆడి కాళ్ళు ఇరగగొట్టాల ఎంతవుద్ది?

అంతేనా ఏటండీ! మా గవిరిక్కో సిన్నయ్య వున్నాడండి- నా కొడుకు. ఆడుసత్తె ఒక కుంటనేల నా పొలంలో కలిసిపోద్ది ఆణ్ణి యమలోకం అంపాల- ఎంతవుద్ది?

నా యాల్ది దీంతల్లి సిగ్గో య్యా- మాగవిరిని పెద్దింటి సిన్నబ్బాయిగోరు కన్ను గొట్టాడంటదొరా! అరి రొండుకళ్ళూపీకెయ్యాల- ఎంతవుద్ది? ముందీటియవ్వారము తెల్పండిమరి! కాళ్ళిరగ్గొడితే ఎంత? కళ్ళుపీకైతే ఎంత? దాని సిన్నయ్యాను యమలోకం అంపితే ఎంత! ఈ మాటిసంగతి ముందుగా సెప్పండి సురి!

అయ్యబాబోయ్! నేతానని సెబితేనాభంలేదండి బాబో! సాలామంది సెప్పారు- మా కళ్ళుగప్పారు. అంచేత ముందుగా తవరు సెయ్యాల- నా ఓటు వీరా కెయ్యాల అదీ పాయింటు.

ఏటే గవిరీ? సిన్నబ్బాయి గోరు కొట్టింది ఒక్క కన్నేనా? మరయితే ఆ ప్రెయేటుగోడి సంగతేటి? ఓసి నీ తల్లి సిగతరగా! నిన్న రేత్తిరి నువ్వెల్లింది యాడకే మరి? మున్సబుగోరింటికా? అరి మాడో తమ్ముడు రమ్మన్నాడా? ఎందుకూ అని? పెళ్ళయినప్పట్నుంచి రమ్మంటున్నాడా? సావిట్లోకి రమ్మంటే సిగ్గసిపోకావేటే? సెప్పు- అంచేతేనా?

అయ్యబాబోయ్- అదా ముందేశారా నాకొంప ఏటయ్యగోరూ తవరనేది? వూళ్లో ప్రెసిడెంటుగారంటా

ముంచేశావా నా కొంప? మరీమాట ముందుగా నాకు సెబితే- ఆరిగుడ్డలన్నీ అట్టుకెళ్ళి నానూ ఆసెరువులో ముంచోద్దును గందా? నాయాల్ది పొద్దున్నేదివప్పట్నుంచీ పూరువీూన తిరిగీ తిరిగీ. పెరిశిటికూడు తిన మరిగి నా పూనేమర్చిపోయింది దొరా! యాట్టాగండీ దీన్తో కాపరం సెయ్యాటం?

ఏటయ్యాగోరూ? ఇసువంటి పాపుపనికి తవరూ పాలుమాలారా? అంచేతనే అందరికీసెప్పి, ఓట్లునాకే యించారా? ఇదన్నమాట కిటుకు. అసలు కిటుకు యిదా బాబు? కులపోళ్ళంతా కూడబలుక్కుని నిశే శాతని నిన్నటిదాకా మురిసిపోయాను బాబో- అసలీ యాబ్యారమే మరిసిపొయ్యాను.

ఏటే గంగీ! నా సిన్న తమ్ముడే యిసువంటి యాదవపనికి దించాడా? "అవును మావా! నీ సిన్న తమ్ముడే సిగ్గుమాలిన పనికిదించాడు - నిలువునా ముంచాడు" అని యింకా సెబుతున్నావా! చీ! సిగ్గు లేదంటే నీకు?

ఒలేయ్ గంగీ వద్దేవాళ్ళ. పెసరట్టూ వద్దు, పెసి రొట్టూ వద్దు- నాకీ నెంబరేవద్దు- నాకీ సంబరవేఁవద్దు

గవిరీ! నాకు పరువు కావాలి. మానం మరేదా కావాలి- ఛీ! ఛీ! వళ్ళు పూరోళ్ళ సేతుల్లో బెట్టి- పోట్లట్టుకొచ్చి-నా కాళ్ళమీన పడేత్తే ఆటినిపోగెట్టు కుని- గొప్పోణ్ణయిపోయ్యాను గందాని- సంకలు కొట్టుకోటం నా కిట్టంలేదే-

నేయ్! కాలుతున్న యి(స్త్రీ)పెట్టె కిందపడి కాలి పోతున్న సెరిలను చొక్కాలా- కాలిపోతందే నా మొఖుసు. నీళ్ళగడ్డ నిప్పల్లా సిటసిట్లాడిపోతుందే నా గుండె సెబు వళ్ళమ్ముకుంటె వచ్చిన ఓట్లు సూత్తంటే నాకి రేవు బండకేసి వుతకాలనిపిత్తందే గవిరీ!

ఓసి గవిరీ! యీ ఊధవబతుకు నాకు వద్దేవద్దు. ఈ మురికిబట్టిన ముండబతుకు- నాకి రేవుకు మోసు కెల్లి- వుడకబెట్టి- వుతికి సలవజేసుకుంటేనేగాని సల్ల బడదే నా వళ్ళు.

అమ్మో ... అమ్మో ... పెద్దరికం అంటే తెగ మురిసిపోయ్యాను బాబు! నెంబరై పోగానే నానో నాయకుణ్ణయిపోతానని సచ్చేంత ఆశబడ్డాను దొరా! గవిరి నా బతుకునిండా మురికిచల్లింది. బీసింగు పొడ

దులో పడేసి- సెడామడా బాది బాగుచేసుకోపోతే ఆది సిరిగిపోద్ది- బాబో యీా పెద్దరికాలూ, సుట్టరికాలూ నాకొద్దు. ఎల్లండిబాబు! ఎల్లిపొండి.

సెయ్! కిలాడిదానా! ఎల్లవే- నువ్వూ ఎల్లిపోయే- గమ్మున వుంచుకుంటే నన్నో గంగిరెద్దును చేసి- ఆడించావు. ఇంకా నువ్విక్కడే వుంటే నిన్ను సాకిరేవు బండకేసి వుతికేత్తాను - వూరేత్తాను - ఎల్లు - ఎల్లిపో - (అంటూ దండలెంపి చిందరవందరగా పూలన్ని చిమ్మి రుసరుసలాడుతూ వెడతాడు.)

మొద్దబ్బాయ్!

[మొద్దబ్బాయ్ ... ముద్దుగా మాట్లాడలేడు - మోకాళ్ళు దాకా నిక్కరు ... మోచేతులవరకు బనీను — ముందుకు దువ్విన క్రాపు ముక్కుకు సరిగా పెదవిమీద జోరీగలా మీసం - మెడలోకంటె — చంకకు తాడుతో వేలాడే పలక -! చేతిలో బలపం - చవకబారు చెప్పులు - ఈ మొద్దబ్బాయ్‌కి... అలంకరణలు - కళ్ళునులుముకుంటూ... మధ్య మధ్య ఏడుస్తూ - వెనక్కితిరిగి చూసుకుంటూ - వీధిలోకొచ్చాడు - వుల్లముక్కులో పెట్టి - పెద్దగా తుమ్మాడు - చీదేశాడు.]

మొద్దబ్బాయ్: — అసలు నేను పోనేపోను - ఆఁ... వళ్ళంతా చితగ్గొడతే... ఎవరుపోతారేం? అహాఁ నేను పోను

పోనంటే పోను - [పసిపిల్లోడిలా - ఏడుపు...ముకం ... చిందులువేశాడు] పోనమ్మా! మయ్యాని రానీ ... మాపిటేల నిన్ను కొట్టిస్తాను - వడుము విరిగిందాకా కొట్టించక పోతే.. నాపేరు మొద్దబ్బాయే కాదు...ఊఁ— అమ్మో! రెండో గళాసులోకొచ్చి వడ్డానుగందే! ఇంకా చదువెందుకని బాగా చదూకుంటే...పిచ్చెక్కి—పోద్దని...బుచ్చిబాబు చెప్పాడుగా! అందుకని చదువు మానేస్తానే - అమాటే కానమ్మా -

అందరూ పెళ్ళిచేసుకుంతన్నారు- నేనూ చేసుకుంటాను ఏంచేసుకుంటాను? మయ్యా నిన్ను చేసుకోని... ఏంచేసన్నాడేం? అదే చేస్కుంటాను - ఓ... తెలుసుగా — పెళ్ళాం వుంటే...భలేఉంచిదంట...నీళ్ళతోడుద్దంట ... వక్కలేసుద్దంట - తమలపాకు లిచ్చుద్దంట...పాలిచ్చుద్దంట- అందుకని చేస్కుంటానే - పోమ్మా! నాకసలుచదువు రాటమేలేదు - బళ్ళోకెల్లంగానే ... మాస్టారేమో... మొద్దబ్బాయొచ్చాడంటాడు - పిల్లలేమో... మొద్దబ్బాయ్ వచ్చాడు... మొద్దబ్బాయ్ వచ్చాడని...నాచుట్టూ గంతులేస్తారు- నాకేమో .. బోలంత సిగ్గేస్తుంది - అందుకని...మానుకుంటాను -

మయ్యాసెప్పలేదెట్టా? అంతాచెప్పేశాడు కూడా - రెండో గళాసు అయిపోగానే...నిన్ను చేసుకున్నాడంటగా — పెళ్ళయిన మూన్నెళ్ళకే... నేను వుట్టానంట - ముందు ముందుగా...తొందరపడి వుట్టినందుకే గా... మొద్దబ్బాయ్ అని పేరుపెట్టిందేగా? మయ్యే సెప్పేశాడు—

పోమ్మా... నియ్యన్నీ అబద్దాలు - నేనూ యిప్పుడు... రెండో కళాసులో వున్నాను - మూడో కళాసుకో వడాలంటే .. మూడేళ్ళు పట్టుద్దంట - మొన్న కరణంగోరబ్బాయ్ చెప్పాడు కరణంగోరబ్బాయికి నాయినాడేగా ? పెళ్ళికూడా చేసుకు న్నాడు - ఏడునెల్లయింది - పెళ్ళాం నీళ్ళుకూడా పోసుకుం దంట - ఆర్నెల్లు - ఆఁ - నేనుకూడా చేసుకుంటే... ఆర్నెల్లు కడుపుతో వుండేది పెళ్ళాం - అదేనమ్మా నీతో వచ్చినదిక లేసినదగ్గుఱ్ఱుంచి - బళ్ళోనే వుండమంటావ్ - బళ్ళోకెల్తే నేమో... మాస్టారుగోరమ్మాయి వూరుకోదు - పెద్దమ్మాయ్ లేదూ... గీత... భలేబావుంటది — భలే అంటే... భలేనే - ఎంతబావుంటదో మరి - బొమ్మలా గుంటది-

రెండు జళ్ళేసుకుంటది - నేలమీద యాలాడేలంగాలు తొడుక్కుంటది - ఇంత బొట్టు పెట్టుకుంటది- కళ్ళంతా పౌడ రాసుకుంటది- కిళ్ళీయేసుకుంటది జాకెట్టు బిగ్గా కుట్టించు కుంటది - అమ్మో... గుండీలు ఎనక పెట్టించుకుంతదే - ఎంత బావుంతదో - ఆపిల్లైనాదూ ఎనకే పెట్టించుకుంతదే టే... గుండీలు ? చదూకున్న ఆడపిల్లలంతా ... ఎనకే పెట్టించుకుం టారా ? మరి నువ్వూ చదూకున్నావుగా ! ఎనక పెట్టించుకో టం లేదేం ? గుండీలు - అమ్మా అమ్మా ... ఈసారి చొక్కా కుట్టించేటప్పుడు... నాక్కూడా ఎనకే పెట్టించవే గుండీలు - చదూకుంటన్నానుగందమ్మా... నేనుగూడ - ఏం దమ్మా నవ్వుతావ్ ? ఇప్పుడు నేను కూడా పెద్దయ్యానుగా- చూడు... ఎంతయెత్తు - ఎంతలావు - ఎంత బావున్నానో-

అబ్బాయ్ ... మొన్న మాస్టారిగోరమ్మాయిని... మాలనకూడో బెట్టర్ - పెద్దమడిసయ్యిందంటగా? మరి నేనూ.. పెద్దమడిసి నయ్యానుగా... కూచో పెట్టరేందమ్మా నన్ను - నావల్ల కాదే... మూడో గళాసులో వట్టానికి - వెళ్లనే వెళ్లను ఆం—

మయ్యాకి చెబితే... నాకేంభయ్యం లేదు - నేనూ మయ్యాకు చెబుతా - ఏం చెబుతానో... చెబుతా - నీకెందుకు చెబుతాను? మయ్యాకే చెబుతాను - మరే... మరి... "అమ్మా అయ్యా! మాస్టారుగోరు... రోజూ మనింటికొస్తారే" అని — "నేను గడపదాటకముందే అమ్మా గడేసుకుంటదే" అని చెబుతా - లద్దు చెడితే - అమ్మో ఎట్టా? జేబులోవుంది ఒక్కటేగా? బళ్ళో కెల్లగానే... అదిగో... మాస్టారుగోరమ్మాయి - జేబులో చెయ్యి పెట్టి... గట్టిగా పట్టుకుంటది - ఇయ్యనుపో... అంటే... నలిపినలిపి... పేగాంతీసి... లాక్కుంటది-

మయ్యాకు చెప్పనుగాని...రోజూ నయ్యేస్తా మరి? ఇంత మొట్టిస్తావ్...ముద్దకలవదు — పెరుగన్నం లేకుండా... మాస్టారుగోరికి పంపానంటావ్! నెయ్యి అడిగితే... మాస్టారుగోరికేశానంటావ్! పాలూ - పెరుగూ - నెయ్యి... అన్నీ మాస్టారుగోరికే పోస్తున్నావుగందా! అయ్యాన నీకేమ స్తుందే-

ఆయ్యన్నీ...మయ్యే అడగలేదా? మరి నాకెందుకు? అడగనే అడగను — అమ్మతోడు - అడిగితే...నోటిమీద కొట్టు...ఆఁ.

అమ్మాయ్... రోజూ నిన్నడుగుదామనుకుంటానే - మరీ...మరి...నేను బడికెళ్ళగానే...మాస్టారుగోరు మనింటి కొస్తాడెందుకే? ప్రైవేటుగా? అయితే... నువ్వుకూడా చదూకుంటన్నావన్న మాట? బాగా - అమ్మా... మంచి తెలివే - ఎంతమంది మాస్టారులదగ్గఱ చదూకున్నా? చిన్నప్పట్నుంచీ యిదేపనానీకు? అబ్బో...నీదిచాలా పెద్దదే... చదువు - ప్రైవేటు అంటే... గడేసుకోటం అన్నమాట - గడేసుకుంటే... చదువు పూరాగా వచ్చుద్దా? అయితే యింకేం...నేనూ బడికిపోయ్యి...మాస్టారుగోరమ్మాయ్ని యింటోకి పిలిచి - గడేస్తాను - దబ్బునొచ్చుద్దె చదువు - అప్పుడు పెళ్ళిచేసుకోవచ్చు — ఏమ్మా! అంతేనా?

భలేభలే...భలే...మా అమ్మ భలేమంచిది. [పసి పిల్లాడిలా...చేతులతో తాళాలువేస్తూ - గంతులువేశాడు] ఏమ్మా చెబితే? మాస్టారుగోరిదగ్గఱ...నువ్వు...ప్రైవేటు చెప్పించుకోటం...మయ్యకింతమటుకు తెలవదా? తెలిస్తే యేం? కొడతాడా? మయ్య నిన్ను కొట్టటం... యింతవరకు చూళ్ళేదు నేను - కొట్టలేకనేగా...యింటిపట్టున వుండకుండా తిరుగుతుంది? అమ్మాయ్... మరిసిపొయ్యానే ... మొన్న మధ్య పండగనాడు...కొట్టాడుగందే...ఎప్పుడంటే ... సం

రాత్రిపండుగనాడు...నువ్వు తలనిండా పూలు పెట్టుకోలా? అప్పుడు - మద్దరేత్రిరప్పుడు...మంచం కిర్రుమంటే...మెలకు వొచ్చింది - తలుపు సందులోంచి చూశా...మన్మయ్య కొడత న్నాడు - నువ్వేం పెద్దగా ఏడ్వలేదు లే...మూలుగుతున్నావ్ ఏడవకుండా కొడతాడేంటే అయ్య? నువ్వంటే భలేముది-

చెప్పన్లేమరి - చెప్పనంటే చెప్పను - ఇమ్యాలొక్క నాటికే...లేపట్కుంచి...బళ్ళోకెల్లనూ- పెళ్ళి చేసుకుంటాను అం...[అంటూ బద్ధకంగా...రోడ్డుమీద కొంతదూరం నడిచాడు] మన్మథలే తెలివైందే - ప్రెయేటు చెప్పించుకుంటుంది - పదిపైసలా : ఇద్యో ... ఐసుకొనుక్కుంటాను ... చీకతే...భలే బావుంటది - ఎందమ్మా...మాస్టారును రమ్మనేదా? చే...రమ్మంటాను...[మళ్ళీ కాలుగదుగులు వేశాడు. ఆగాడు] అయినీడకొస్తే...అడనేనంజేసేదే? ప్రైవేటు చెడిపోద్దా నేనుంటే? అమ్మా...మరి...చమాసరిగా...రాపోతే మాస్టారుగోరు నిన్నూకొడతాడా? ఈ వుమీందా? పిర్రమీందా? ఏందీ...రెంటిమీద్యా కొడతాడా? బుగ్గలు పిండుతాడేందుకే పిల్లల్ని? ఇట్టనే కొట్టగూడదా? పెదాలు కొరుకుతాడు...మధవనచ్చినాడు— నేనెత్తేనేగా ... గంట కొట్టేది? (అంటూ బరువుగా అక్కడనుండి...కదిలి కొంత దూరం నడిచాడు - విచిత్రముదై నిలబడిపోయాడు.]

నమస్కారం మాస్టారూ! రోజూ...లేవంగానే వస్త

న్నానుగా మాస్టారూ? అమ్మాయ్... మాస్టారు కొడత
న్నారే - (పెద్దగా అరిచి... దిండులు వేశాడు - చేతులు కట్టు
కుని) అమ్మ మిమ్మల్ని రమ్మంది మాస్టారూ! నాకు చెప్ప
లేదుగా? మాస్టారూ! మాస్టారూ...(అంటూ... ఒకటి-
తర్వాత... రెండు... మళ్ళీ నాలుగు వేళ్ళు ఎత్తి చూపాడు)
వద్దంటారేంది మాస్టారూ! బళ్ళోకి రాటానికి రూపాయుండదను
కొండి- మరి... వాటిక్కీవుండదా? ఓ... అప్ప చెబుతాను కూడా-
“రకితిలేని ఆట... రాత్రి నిద్దర చేటు - భకితిలేని పూజ పత్రి
చేటు- నీతిలేని చదువు... జీతాల చేటురా... ఎరిక సుగుణాజాలి
తెలుగు మాలా- మాల కాదురా - బాల... అదే అగమాకరా
ముద్దూ! ఓరి నిన్ను తగలెయ్యా! ఏంటి మాస్టారూ!
మిరారనమన్నట్టే అంతన్నానుగా? నాకొచ్చు మాస్టారూ...
బోల్డన్ని పాటలు... పాడమంటారా? భలేబాగా పాడతానని
మమ్మ రోజూ పాడించుకుంటది- అమ్మే మాస్టారూ నేర్పింది!

“ఆరేసుకోబోయి... పారేసుకున్నాను ... అరే ...
కోకెత్తుకెళ్ళింది కొండగాలి” [పాటవరుసలో అన్నాడు.]
ఇంకోటా! సిలకకొట్టుడు కొడితే... సిన్నదానా! పలకమాకి
పోతావే... పడుసుదానా!” చూడండి మాస్టారూ! ఏళ్ళంతా
నవ్వుతున్నారు? మంచిపాటా! “ఎత్తమంటావా? నువ్వొత్తు
కుంటావా” ఇది కూడా మమ్మే నేర్పింది మాస్టారూ! సుమతీ
శతకంలో పద్దెమూ! శ్రీ రాముడు దయచేసెను... తారోడ్డుమీదన

సకలజనులు కొరాడంగా...పోండి మాస్టారూ ... నవ్వు
తన్నారు - [పెద్దగా అవులిస్తూ చిటికెలు వేశాడు.]

నువ్వు చెప్పింది మాస్టారూ! [పెయేటు చెబుతున్నా
రంతగా మమ్మల్ని? గడేసుకుంటే ... భలేతొందరగా వచ్చే
ద్దంటగా చదువు? ఇదీ అమ్మె చెప్పింది? తొందరగా
యెల్లండి మరి - ఆడుకోమంటారా? ఓల్ రైటు... బేషుగ్గా
ఆడుకుంటాం - తొక్కుడుబిళ్ళాట ఆడుకుంటాం - వుల్లాబ
ఆడుకుంటాం - ఎంతసేపయినా ఆడుకుంటాం మాస్టారూ!
ఇంటికెళ్తే...అమ్మతన్నుద్ది - ఇక్కడే భలేబావుంటది -
[వెళ్తున్న మాస్టారును...నిశితంగా చూస్తూ నిలబడిపోయాడు.
వెనక్కి తిరిగేసరికి - జాకెట్లో పెద్దమ్మాయ్ కనపడింది..
ఆత్రంగా...ఆమెవేపు రెండగులు వేశాడు.]

మాస్టారు పొయ్యారుగా! రామరి...ఆడుకుందాం -
ఇయ్యాలగూడా...నీకోసం లడ్డుతెచ్చాను. చూడు...ఎంతలా
వుందో! [జేబులో చేయి పెట్టి చూశాడు] అమ్మో...చెయ్యి
పెట్టనిస్తానా? నువ్వు చెయ్యిపెడితే. వూపి గాడదు - నలిపే
స్తావుగా? ఛీ! పాడు...లాగంతా చెడిపోద్దమ్మాయ్ - తీసి
పెడతానుండు - జేబులో చేయి పెట్టాడు బలవంతంగా] పెద్ద
పెద్ద జేబులు పెట్టమంటే చిన్న చిన్న జేబులు పెట్టాడు
దీవనోడు కాల్సెవట్టి చావదమ్మాయ్ -

తీసి నీచేతిలో పెడతాను...తర్వాత నోట్లో పెట్టుకో ...
ఏం ?...అదేనమ్మా...నీతో తంట- సరేపట్టు. చెయ్యి పెట్టు
మొత్తం నువ్వే తీసుకో - అసలు నేను రోజూ లడ్డు తెచ్చేది.
నీకు పెట్టటానికేగా ? తీసుకోమరి ... బుజ్జమ్మాయి చాలా
మంచిది - కళ్ళు మూసుకుంటాను...నలపకుండా తీసుకో...
ఏం...(అంటూ కళ్ళు మూసుకుని నిల్చున్నాడు)దొరికిందా?
దొరికింది ? చేతికి చిక్కిందా ? పట్టుకున్నావా ? అబ్బా...
చెయ్యితియ్యి - (చిలికలు తిరిగాడు) ఎందమ్మా నలిపేశావ్!
చూడు...జేబు చినిగిపోయ్యింది - నీ చెయ్యి పెద్దది - నా జేబు
చిన్నది - బలవంతంగా లోపలకు నెకితే...చిరిగిపోయ్యింది.
వమ్మత్తిన్నద్ది - [ములువుతున్నాడు జేబు]

పెద్దమ్మాయ్ ! రోజూ ఎవరకి పెట్టించుకునేదానివిగా
ఎవరకి పెట్టవన్నావా మినవోడు ? అదేనమ్మా గుండెఖ...
ఛీ ! పాడు...ఇదేం బావుందలా ! మోటు...పెద్దమ్మాయ్..
పెద్దమ్మాయ్...జిలబుడతందిగానీ...గీరవ్వా ? [వీపురిప్పాడు]
అబ్బ — నమ్మగావుందమ్మాయ్ ... నువ్వు గీరతంటే -
[మామూలుగా యెదురు బొదుతుగా నిల్చున్నాడు] చదువు
తొందరగా రావాలంటే... ఏంచెయ్యాలి పెద్దమ్మాయ్ ?
నీకూ తెలవదూ ? తెలుసులే...బడాయి — అంతా అబద్ధం-
మమ్మా చెప్పిందిగా ? సరి...సరి...ఇటు రా...మరే... ఛీపో

సిగ్గేస్తుంది ఇంటోకెళ్ళి ... గడేసుకుంటే ... గబగబా వచ్చే సుద్దంటగా...ఆఁ...చెప్పేశాను...చెప్పేశాను ... (అంటూ ఎగిరాడు కాసేపు]

నాకు చెపితే ఏమమ్మా? మాస్టారుకు చెబుతావనా? [ఇకిలించాడు...ఎవరికీ వినిపించకుండా] మాస్టారు కూడా.. గెడేసి...ప్రేమేటు చెబుతున్నాడుగా? ఎవరికేటి పెద్దమ్మాయ్? మమ్మాకే...(అమాంతరగబడి నవ్వింది కాబోలు— దిగాలుపోయి.. దిక్కులు చూస్తున్నాడు] ఏందమ్మా నవ్వుతున్నావే! ఛీ పో.. నీకేదీ చెప్పకూడదు - (వెళ్ళబోయాడు...మళ్ళీ [illegible]న తిరిగాడు] లేకపోతే ఏమిటమ్మా! ఎగతాళి చేస్తున్నావు? మాస్టారు...ప్రేమేటుకు చెప్తున్నాడు కూడా... గడేసుకుని నేనునుకునేది...చదువు గాదూ? అబ్బా...మాలావు తెలిసినట్టు - మాస్టారు...ప్రతిరోజూ ... మాయింటికొస్తాడు... తలుపు మూస్తాడు... నన్ను...లోనికి పిలుస్తాడు...గడేసు కుని ... మొదలుపెడతారు...ప్రైవేటు- అయిపోగానే... తలుపు తెరుస్తారు- ఏంటమ్మా అంతసిగ్గు? అట్టా చూస్తే... వళ్ళుకంపరం పుట్టుద్ది - ఆఁ చిక్కులగిలి పెట్టినట్టుంటది పెద్దమ్మాయ్ - ఎందుకని? ఛీ! పో...పాడుపిల్ల - ఆమాట లంటే నాకు...భలేసిగ్గు —

అబ్బ...ఎన్నిసార్లు చెప్పాలేం? అర్థమే గాదు. ముద్దు మరే... "అమ్మా అమ్మా! తొందరగా పెళ్ళిచేసుకోవా

లంటే...ఏంజెయ్యాల్లే అన్నా - తొందరగా చదూకోరా బుజ్జీ - అంది తొందరగా చదూకోవాలంటే...ఏంజేయ్యాల్ అన్నా - గడేసుకుని చదూకోరా మొదూ అంది - "గడేసుకోని చదూకుంటంటే... ఒక్కోటి ఎక్కిపోతావుండాను... నన్ను చూసైనా నేరుసుకోరా చిన్నానాన్నా" అంది పెద్దమ్మాయ్... అందుకని... మనంకూడా... లోపలకెళ్ళి...గడేసుకుందామా? మాట్నాక తంతారా? మయ్యా మమ్మను తంతం లేదుగానమ్మా? నీదంతా బూటకం ఎంతబాగా చదూకుంటున్నారో లోపల - మాపిటేలదాకా బేటికీరారు - ప్రేమేటు చెప్పటం...నీకు తెలవనే తెలవదు... రేవుట్నుంది వంకాయలు వాస్నాకగోరి...చిన్నమ్మాయి కాడి కెల్తానమ్మా భల్ బాగ చెప్పద్దంట -

ఏంటి పెద్దమ్మాయ్? అది చదూ కాదూ? మరేంటి? సరసమా? ఏదేంటమ్మా - కొత్తమాట - సరసం ... అవి సూవ్వంతంటే...నాకు సలిసలిగా వుందమ్మాయ్- ఓ సుబ్బో, నీకు కానామంపాక్కాలు తెలునే-సలి కాచుకోటమా? మంటేసుకుంటారా? మరి సల్లెట్టా కాచుకుంటారు? గుండెల్లోమంటలు మండుతాయ్ - అంటుకని...ఒకర్ని ఒకరు కప్పుకుంటారా? భలేబావుంది- మరేమరే... పెద్దమ్మాయ్... ఇంకోద్దు తెచ్చి పెడతాగాని... మనమూ కప్పుకుందామా? కప్పుకోటం అంటే. ప్రేమించుకోటమా! [వింతగా...వికారంగా నవ్వాడు...

మెడమీద చేతులు బెట్టుకుని...ఆమెమీద ఎగబడినట్లు ముందుకు పోయాడు - రాళ్ళు మోసేసుకున్నాడు...దాదాపు మెలికలు తిరిగాడు]

పెద్దమ్మాయ్...ప్రేమించుకోటం. అంటే... నాకూ నేర్పవూ? తెలివదుగా! అసలు నేనింతవరకు ... ఎవుర్నీ ప్రేమించలేదుగా ... అమ్మతోడు...నాకు తెలిసివుంటే ... ముందునిన్నే ప్రేమించి పడేసేవాణ్ణి ఔఁ - ఓలమ్మో :. కానాకతుందే ... ఒకర్నొకరు.. యిదిచేసకోటమా! భలే బావుంటది పెద్దమ్మాయ్-నాకన్నా ... నీకు బోల్డన్ని ప్రేవలు తెలుసే - ఎందుకు తెలవదేం? ప్రేవించు కోటం తెలుసా? కవ్వకోటం తెలుసా? సలిగాచుకోటం తెలుసా? ఇదిచేసు కోటం తెలుసా? అన్నీ తెలుసు - ఒక్కటన్నా నాకు తెలవదు పెద్దమ్మాయి... ముద్దబ్బాయిని___

పెద్దమ్మాయి పెద్దమ్మాయి! మొమ్మాయి ఎట్టావుందా? అబ్బ!... ఊబిలే ఏమ్మా? నేనే, చెస్తానూ? కష్టకుం దాంటే ... నవ్వొకవ్వకోలేదుగా? మొన్నయాడ కెల్లిండో చెప్పవూ? అవునవును. వూరికెళ్ళిందిగా... నాకు భలే మతిమరుపు — ఏదీ గ్యాపకం వుండదు — మట్టిబుర్ర- మమ్మ లేచిపోయిందంటగా? మయ్యాలేవు కెల్లాడా?

మరి ... నువ్వు నన్ను లేవుకుపోతే ... ఎంత బావుంటదో -
(నాలుక కొరుక్కుని చెంపలు వేసుకున్నాడు.) అబ్బ !...
తప్పేందమ్మా ? తప్పయితే మయ్యామెమ్మను తీసుకెళతా
రేటి ? అదే పెద్దమ్మాయి - మాస్సారుగోరు మమ్మీ -
మయ్యామెమ్మగూ - నేను ... నీకు .. లతుక్కుపోతే ....
ప్రయేటగా పెద్దమ్మాయి !

లేచిపోటం తప్పేంగాదు - నాకు తెలవదాయేంటి ?
ఓల్ రైటుగా తెలుసు - మా పెద్దమ్మ కొడుకు లేడూ...
ఎంత బావుంటాడో ... మా మేనత్త కూతురు లేదూ ...
మేనక ... దాన్ని ... లేవుకుపొయ్యాడుగా ? వాళ్ళంతా
బాగా చదూకున్న వాళ్ళా ? ఎవరన్నారమ్మా ? ఏం కాదు
... మా వోడికి మూడు - ఆ పిల్లకి రెండే గళానులు -
నాకూ బాగా తెలుసు - మూడో గళానులో పడాలంటే ..
ముదిరిపోతానని... బుజ్జిగాడు చెప్పాడుగా ? నియ్యా రెండూ
నాయి మూడూ.. విడవటం లేదేట్లా ? సరిగ్గా సరిపోతాయి
గూడా — రామ్మా ! కప్పుకుందాం (అంటూ ఆత్రంగా
ఆమెను కప్పుకునే ప్రయత్నం చేశాడు - ఆమె తప్పుకుంది ..
అక్కడే గుంజేదో వుంటే ,.. దాన్ని కళ్ళు మూసుకుని ...
వాటేసుకున్నాడు - కిలకిలా ఆమె నవ్వుతుంటే ... కళ్ళు
తెరిచి ... అప్పటికి గ్రహించాడు పరిస్థితి)

పెద్దమ్మాయి .. గుంజ ఎంత బావుందో — కద్దూ కున్నానుగా ? పోమ్మా ! నువ్వు చిక్కటంలేదు ... నేను యింటికి పోయ్యి ... పార్వతిని పిలిచి ఆడుకుంటాను. రోజూ ఆడుకోటం లేదట్రా ... పార్వతయితే .. రేత్తిరి మా యింటోనే పడుకుంటది - వాళ్ళింట్లో మంచం ఖాళీ లేదని.. మా యింటోనే పడుకుంటుంది - కానాళ్ళ నుంచి పెద్దమ్మాయి — ఒసెయి పార్వతి ! కింద పడుకోమాక ... నడుములునొప్పి పుడతాయి - మొద్దబ్బాయి ఒక్కడే పడుకుంటన్నాడు - వాడి దగ్గరే పడుకో" అని మమ్మ చెప్పింది - అందుకని .. చిన్న మంచమ్మీద - పార్వతీ ... నేనూ - పడుకుంటున్నాం — అబ్బో .. నియ్యంతే వుంటది పెద్దమ్మాయి- నేనేమో.. అటు తిరిగి పడుకుంటాను .. పార్వతేమో ... ఇటు తిరిగి పడుకుంటది - అబ్బ ... కాదమ్మా... నేనమో ... ఇటు — పార్వతేమో అటు (చేతులతో అభినయించాయిడు - కుదరలేదు... చెప్పవలసింది),

కుదరటంలేదు పెద్దమ్మాయి ! ఇటూ - అటూ... కాదు కాదు... అటూ-ఇటూ — అట్టాకాదు పెద్దమ్మాయి నువ్వు యిటు తిరుగు — నేను అటు తిరుగుతా - అప్పుడు

కుదురుద్ది - (అంటూ ఎదురుగా వెళ్ళి ... కడుపు ఆనించాను ఆమెకు) అఁ కుదిరింది - కుదిరింది. పెద్దమ్మాయి ... యిట్టనే — కరుసుకోని పడుకుంటాం - భలే బావుంటుంది — కర్చుకోటం అంటే - యిదేనా? అట్టా సెప్పు — పార్వతికి యెనక పెట్టించుకునే అలవాటు లేదుగామ్మా గుండీలు! అందుకని ... నువ్వంటే ... ఎంతయిదో — మాపిటేల రమ్మంటావా? ఎందుకూ? సెలిగామనుకోవాలనా? ఓ . ఎగిరి గంతేసి వచ్చేస్తాను అఁ - మరి మా స్వారుగోరు — వూరికి పోతారా? ఎప్పుడొస్తారూ? అట్టయితే ... నువ్వొక్కదానివేగా యింటో? భలే భలే నీకు భయ్యం అఁ... మాస్వారు నన్నేవుంచుతాడు - ఏమ్మా నన్నుంచుకుంటే.?

మరే.. పెద్దమ్మాయి! మునువు మాస్వారు తిరుతి ఎల్లినే- అప్పుడు చేసుకోలా! అది చేసుకుందామా? అదుంటే. యిదమ్మా! అంతా తెలవనట్టు! ఇది అదేనా ఇది అదేనా? [ఏమిటో తెలిసినట్టు...వింతగా — విచిత్రంగా నవ్వాడు] మాస్వారుగోరు వూరికి పోతున్నాడుగా! పెద్దాళ్ళమయితే... అదేచేసుకోకూడదా యేంటి నీదంతాయిది - నన్నుచూస్తే సిగ్గేస్తుందా? నాకూ...సిగ్గేసింది -

పార్వతిగూడా... యిట్టనే అందిపెద్దమ్మాయ్...నన్ను చూడంగానే...సిగ్గుముంచుకొస్తుందంట — నీకూ అంతేనా మరి? అయితే యింకేం? ఛ లేచాన్స్ కుదిరింది... ఈదెబ్బతో పెళ్ళికాయిపోతదిగూడ - ఇంటికెళ్ళి...నూనెబాగారాసుకుని.. మాపిటేల వచ్చేస్తాను - అప్పుడు చేసుకుందాం - మరిపో రయ్యేస్తా - ఈ పలక - బలపం...కూలబడేసి... మనుష్యం చేతేదూ...మడతబెట్టి...లుంగీ కట్టుకొనివస్తా .,అబ్బాపోయ్యా సులావు బిర్రుగావుంటేను - వస్తాను - [అంటూ...పలక - బలపం...చేతికితీసుకుని...కొంతదూరంపడిచాడు... అక్కడ ఆగిపోయాడు...బలపం విసిరి...తలుపుకేసి కొట్టాడు...పలక గూడా...విసిరేశాడు] అమ్మాయ్! ఓసమ్మా! తలుపురియ్యి అరకేస్తంది- పలకా! వగిలిపోయింది-(స్థాయిపెంచి అన్నాడు) ఓసినీయమ్మ...మళ్ళీ తలుపేసుకున్నావేండే ... ప్రెయేటు కాలేదా? తలుపురియ్యే...అరకేస్తంది -

అబ్బ...ఇంకెంతసేపమ్మా! పొద్దుట్నుంచి ఏంజేస్తన్నారు? పనికాబోలానికి? పనిలో వుంటే... తలుపురియ్య గూడదాయేంటి? కడుపుమండిపోతుంటేను - నాకూ పని వుందమ్మా! మాస్టారుగోరి యింటికాడ...దబ్బుకు రమ్మని చెప్పింది...పెద్దమ్మాయ్...ప్రెయేటు చెప్పద్దంట - నీకు

మాస్టారుగోరు చెప్పేటంతదాయేంటి? అదే చెప్పొద్దంట - ఇయ్యాల్టే మొదలు - ఇంకా పెట్టలేదే - మాపిల్లల మొదలు పెడతా - బేటికి రాదేంటి యెంతసేపున్నా - (అంటూ తలుపు సందుల్లోంచి తొంగిచూశాడు]

ఆహో... మాస్టారుగోరు యింకా యీడేవున్నారే - పెరియేటు చెప్పించుకునేది... మంచమ్మాయా? మరి ... పెద్దమ్మాయి చెప్పదే? భలేబావుందే - సరిగావుంటే... కష్టకున్నారా? ఓసేయ్ అమ్మా! నీకూడా సరేనా? మాస్టారుగోరి అమ్మాయ్ కూడే సరేనంట-నమ్మరమ్మంది మాటల- నమస్కారం మాస్టారూ! పాపం...సెమటపట్టిందే! మంచం పెరట్లో యేసుకుంటే - చల్లగా వేసుద్ది మాస్టారూ! మమ్మల్కేం తెలవదు -

మాస్టారూ! ఇయ్యాలమీరేను వూరికెల్తన్నారంటగా! పెద్దమ్మాయ్ చెప్పింది - రమ్మంది మాస్టారూ! ప్రైవేటు కూడా చెబుతావంది - మీరు మమ్మల్కి చెప్తుంటలా! అట్టా చెబుతానని... ఒట్టేసుకుంది - మీ అమ్మాయ్...తొందరగా

ఎల్లుండి మాస్టారూ వూరికి - వలకాబలపం వద్దంటగా ... తేయేటుకి - అందుకని పగలగొట్టేశాను -

మరి...మమ్మకి వలకేది ? ఎప్పుడో పగిలిపోయిందా! చిన్న పెద్దమ్మాయి వలకగూడా పగిలిపోయిందిమాస్టారూ! ఏంటిమాస్టారూ! మమ్మను గూడా తీసుకుపోతారా మరి నేనో - పెద్దమ్మాయికాడేనా సరేలే... నాలుగు రోజుల దాకా రామోకండి - వస్తే నామీరాద ఒట్టే - ఏదీ...చేతిలో చెయ్యేయ్యండి- అమ్మోయ్! మాస్టారు భలే మంచివారే! నిన్ను కూడా తీవుకుపోతన్నారు -

అమ్మోయ్! నువ్వొచ్చేసరికి...పెద్దమ్మాయిగా నేనూ ఆడి చేసుకుంటామే- ఇప్పుడు మీరిద్దరూ చేసుకోలా...ఆ- ఏంటి మాస్టారూ ఆ...తెలూపారు...తెలూపారు...మన్నుపుట్ట నువ్వనాతిముండ - చూడండి మాస్టారూ ... నవ్వుకొట్ట బోతంది- అమ్మోయ్...మయ్యరాగానే చెబుతాగా! మరి... లేపోతే...తూకి చెయ్యొత్తితే...చెప్పనాయేంటి ఏం పో... పార్వతి బావుండదు ... పెద్దమ్మాయైతే బావుంటది - అమ్మోయ్! బస్సుదాకా నేనూవస్తానే- సంచి మోసుకొస్తాగా మాస్టారు మోస్తార సంచులు. అర్థమాపాయిత్తే ...

నాలుగుజీడీలు - ఒకలడ్డు - కొనుక్కుంటాను. పెద్దమ్మాయికి లడ్డుపెట్టాలమ్మా! పెట్టకపోతే వూరుకోదు ... కొనుక్కుంటానే - ఓ...మమ్మథ లేది - మమ్మథ లేది - [వసివాడిలా గంతులు వేశాను] ఒరేయ్ బుజ్జీ! మమ్మ లేచిపోతంది. మాస్నారు గోంతే వూరికే... లేచిపోతంది రా - మనకి బడే వుండదు...శెలవుల్ - ఏం మాస్నారూ! శెలవులా'

ఇకనుంచి మనం ఆడుకోవచ్చు... పాడుకోవచ్చు - ఠికాంగా తిరగొచ్చు - మళ్ళీ యిప్పుడు రారు... మాస్నారు గోరు - వచ్చేదాకా... పెద్దమ్మాయికి లడ్డుపెట్టేదీ నేనే - తోడువుండేదినేనే- ఇద్దరం ఒక్క మంచంమీదే పడుకుంటాం గూడ...మాస్నార్ని అడుగు - ఏంమాస్నారూ! మీరా అమ్మాయిగా నేనూ...ఒక్కటు చామ్మాదే గా చదూతునేది!

అమ్మోయ్! మాస్నారు పోతున్నారే- నేనేవన్నాను? ఏరా బుజ్జీ! ఏవంన్నాను చెప్పు - నేనేమీ అన్లేదే అమ్మా.. నీతోడు - ఆయనే ముఖం ముడుచుకుని ఎల్లారు - అబ్బ... అమ్మోయ్...కొట్టమాకే...అమ్మోయ్... కొట్టమాకే ... అమ్మోయ్...నీకాదణ్ణం జెప్తానే - మాస్నారును నేనేమీ అన్లేదమ్మా! కొట్టమాకే...చెంపపగిలిపోయింది - మయ్యాని

రానీ ... పట్టి తొక్కడేసి...కొట్టిస్తాను - నడుములు విరిగిందాకా కొట్టిస్తాను - వృత్తవున్నానికే ... పళ్ళు రాలిందాకా కొట్టావం మ్మా! నెత్తురు...అమ్మాయ్...నెత్తుర్ - ముక్కు పగిలింది - నెత్తురు...నెత్తురు...నెత్తురు...[అని పసిపిల్లాడు... ఎవరో కొడితే...ఏడ్చినట్లు...తెరలు తెరలుగా ఏడ్చాడు... కళ్ళు చేత్తో నులుముకొంటూ...రోడ్డుమీదనడిచి వెళ్ళాడు - విషాదసంగీతం వినిపిస్తుండగా - తెర సున్నితంగా జారిపడింది]

—: సమాప్తం :—